https://prajakalam.com

RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

మంగళవారం | 24-12- 2024 సంపుటి: 15 , సంచిక: 265, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526



# యాసంగి నుంచి రైతు భరోసా

## - యాంత్రీకరణ పథకంతో సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

**- కొత్త రేషన్ కార్డుల పంపిణీ కూడా సంక్రాంతి నుంచే**

**- 30న మంత్రివర్గ సమావేశం.. కీలక నిర్ణయాలకు ఆమోదం!**

హైదరాబాద్, డిసెంబరు 23 (ప్రజాకలం): తొలి ఏడాది పాలనలో రుణమాఫీ పథకం అమలుకు పూర్తి ప్రాధాన్యమిచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రెండో సంవత్సరంలో రైతులకు సంబంధించిన ఇతర వ్యవసాయ సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించింది. సంక్రాంతి పండుగకు రైతు భరోసా, యాంత్రీకరణ పథకాలను రైతుల ముంగిట్లోకి తీసుకొస్తోంది. రేషన్ కార్డులు లేనివారికి కొత్త కార్డులు పంపిణీ చేసే పథకాన్ని కూడా సంక్రాంతి నుంచే అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఈ నెల 30న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ భేటీలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇటీవలి అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో చర్చించిన అంశాలతోపాటు మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, కొన్ని కొత్త సంక్షేమ పథకాలు కూడా సంక్రాంతి నుంచి అమల్లోకి రానున్నాయి. మొదటి సంవత్సరం వ్యవసాయ రంగంలో కీలకమైన రుణమాఫీ పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన విషయం తెలిసిందే. నాలుగు విడతల్లో 25.36 లక్షల మంది రైతులకు రూ.20,617 కోట్ల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. దీంతో పాటు ఏడాదిలో ఒక విడత రైతుబంధు నిధులు కూడా విడుదల చేసింది. కేసీఆర్ ప్రభుత్వం 2023-24 సంవత్సరంలో ఒక పంటకు రైతుబంధు ఇచ్చి, రెండో పంటకు ఎగ్గొట్టిందని, తాము తొలి ఏడాదిలో ఒక పంటకు పాతలెక్క ప్రకారం ఎకరానికి రూ.5 వేల చొప్పున రూ.7,500 కోట్లు రైతుబంధు ఇచ్చామని రేవంత్ సర్కారు వెల్లడించింది. ఇక రైతు భరోసా విధి విధానాలు ఖరారు చేసి రెండో పంటకు ఎకరానికి రూ.7,500 చొప్పున పంపిణీ చేస్తామని ప్రకటించింది.

**ఉపసంఘం నివేదిక రాగానే రైతు భరోసా..**

రైతు భరోసా పథకాన్ని సంక్రాంతికి అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తాజాగా ప్రకటించిన విషయం విదితమే! శాసనసభ, శాసనమండలిలో ఇటీవల రైతు భరోసాపై చర్చ కూడా పెట్టారు. దీనిపై ప్రతిపక్ష పార్టీల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో ఏర్పాటుచేసిన మంత్రివర్గ ఉపసంఘం కొన్ని జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేసింది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని.. ఒకటి, రెండు సార్లు ఉపసంఘం భేటీ నిర్వహించి తుది నివేదిక ఇవ్వనుంది. అనంతరం దానిపై రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించి ఆమోదించనున్నారు. మార్గదర్శకాలు ఖరారు చేసి... ఉత్తర్వులు జారీచేయనున్నారు. జనవరి 10 లోగా ఈ ప్రక్రియను పూర్తిచేయనున్నారు. అయితే యాసంగి సీజన్ ఇప్పుడిప్పుడే ప్రారంభమైంది. రైతులు వరి నార్లు పోశారు. అక్కడక్కడ నాట్లు వేస్తున్నారు. ఆరుతడి పంటలు సాగుచేసే రైతులు ఇప్పటికే విత్తనాలు వేశారు. ఈ నేపథ్యంలో విధి విధానాలు ఖరారుచేసి.. యాసంగి సాగు ఊపందుకోకముందే.. రైతుభరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. గతంలో ఎకరానికి రూ. 5 వేలు చెల్లించగా... ఇప్పుడు 50 శాతం పెంచి, ఎకరానికి రూ. 7,500 చొప్పున పంపిణీ చేయనున్నారు. అంటే రెండు పంటలకు కలిపి ఏడాదికి ఎకరానికి రూ.15 వేలు రైతుభరోసా పథకంలో చెల్లిస్తారు. సంక్రాంతి నుంచి ఈ పథకం అమలులోకి వస్తుండటం గమనార్హం.

**యాసంగి నుంచి వ్యవసాయ యాంత్రీకరణ**

కేసీఆర్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి రాగానే... వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని నిలిపివేసింది. 2018 నుంచి 2023 వరకు రైతులకు ఏ పనిముట్లు కూడా సబ్సిడీపై పంపిణీ చేయలేదు. విత్తన సబ్సిడీలను కూడా ఎత్తివేసింది. కేవలం రైతుబంధు, రైతుబీమా పథకాలకే పరిమితమైంది.

తరువాయి 2వ పేజీలో...

# మరోసారి నోటీసులు

## - ఉదయం 11 గంటలకు రావాలని అల్లు అర్జున్‌కు పోలీసుల నోటీసు

## - నేటి నుంచి రోజువారీ విచారణ?



హైదరాబాద్, డిసెంబరు 23 (ప్రజాకలం): మధ్యంతర బెయిల్‌పై ఉన్న నటుడు అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై మరింత లోతైన దర్యాప్తు చేసేందుకు మంగళవారం ఉదయం 11 గంటలకు హాజరు కావాల్సిందిగా ఆ నోటీసులో పేర్కొన్నారు. తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు 18 మంది మీద కేసులు నమోదు చేశారు. అల్లు అర్జున్‌ను 11వ నిందితుడిగా చేర్చారు. అయన్ను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయస్థానం రిమాండు విధించింది. అల్లు అర్జున్ దీనిపై హైకోర్టును ఆశ్రయించగా రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనంతరం.. ఈ దుర్ఘటనకు ప్రధాన కారణం అల్లు అర్జునేనని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో.. అదే రోజు సాయంత్రం అల్లు అర్జున్ పత్రికా సమావేశం నిర్వహించి, తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని చెప్పిన విషయం విదితమే. అసలు రేవతి మరణం గురించి తనకు మర్నాటిదాకా తెలియదని.. ఆరోజు రాత్రి థియేటర్‌లో పోలీసులు తనవద్దకు రాలేదని బన్నీ చెప్పగా..

తరువాయి 2వ పేజీలో...

# సాగు, సంక్షేమానికి త్వరలో భారీగా నిధులు

## రుణ పంపిణీలో వేగం పెంచాలి

**- వడ్డీ లేకుండా ఏటా 20 వేల కోట్లు**

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే యోచన**

**బ్యాంకర్ల సమావేశంలో భట్టి**



హైదరాబాద్, డిసెంబరు 23 (ప్రజాకలం): వ్యవసాయం, సంక్షేమ రంగాలకు త్వరలో పెద్ద ఎత్తున నిధులను విడుదల చేయనున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. విస్తృతమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాబోయే రోజుల్లో వైబ్రెంట్ తెలంగాణ్‌ను చూస్తారని సోమవారం ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం(ఎసల్‌బీసీ)లో తెలిపారు. రైతులకు రైతు భరోసా ద్వారా, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సంక్షేమ పథకాల రూపంలో ప్రభుత్వం రానున్న రోజుల్లో రూ.వేల కోట్లు విడుదల చేయనుందని తెలిపారు. ప్రభుత్వ సబ్సిడీ, మ్యాచింగ్ గ్రాంట్ పథకాలకు బ్యాంకర్లు పెద్ద మొత్తంలో రుణాలిచ్చేందుకు తెలంగాణ రైజింగ్ కోణంలో ఆలోచించి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. వ్యవసాయ రుణాల పంపిణీలో వేగం పెంచాలని, రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వకపోతే ప్రయోజనం ఉండదన్నారు. ప్రభుత్వం రెండు నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్ల రుణ మాఫీ నిధులను బ్యాంకులకు అందజేసిందని, ఈ దృష్ట్యా పంట రుణాలను కూడా లక్ష్యం మేర పూర్తి చేస్తే బాగుంటుందని అన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలివ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యమని భట్టి తెలిపారు. ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా 1000 మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని తెలిపారు. గ్రీన్ పవర్ ఉత్పత్తికి బ్యాంకర్లు పెట్టుబడులు సమకూర్చాలని అన్నారు.

**రైతు ప్రయోజనాల కోసమే రుణ లక్ష్యాలుండాలి: తుమ్మల**

రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని బ్యాంకర్లు రుణ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఇదే సమావేశంలో ప్రసంగించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. వ్యవసాయ యాంత్రీకరణ ప్రదర్శన ప్రాజెక్టును బ్యాంకర్లు సొంతంగా నిర్వహించే ఏర్పాట్లు చేయాలన్నారు. వ్యవసాయ రంగంలో డ్రోన్‌లను వినియోగించే ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. ప్రభుత్వపరంగా చేపట్టే అన్ని రకాల పథకాలు, కార్యక్రమాలకు బ్యాంకర్లు తోడ్పాటునందించాలన్నారు.

# మేడిగడ్డ బ్యారేజీ కేసు కొట్టేయండి



## భూపాలపల్లి జిల్లా కోర్టుకు అధికార పరిధి లేదు

## హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావు క్వాష్ పిటిషన్

హైదరాబాద్, డిసెంబరు 23: మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై భూపాలపల్లి జిల్లా కోర్టులో ఉన్న కేసును కొట్టేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో సోమవారం క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంగుబాటు అంశంపై వివరణ ఇవ్వాలని కేసీఆర్, హరీశ్‌రావు, అప్పటి నీటి పారుదల శాఖ కార్యదర్శి రజత్ కుమార్, అప్పటి సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఇంజినీరింగ్ ఉన్నతాధికారులు హరిరామ్, శ్రీధర్, మేఘా నిర్మాణ సంస్థ అధినేత మేఘా కృష్ణారెడ్డి, ఎల్ అండ్ టీ సంస్థలకు భూపాలపల్లి జిల్లా కోర్టు నోటీసులు జారీ చేసింది. మేడిగడ్డ కుంగుబాటుకు కేసీఆర్ సహా ఇతరులు కారణమని పేర్కొంటూ నాగవెల్లి రాజలింగమూర్తి అనే వ్యక్తి మొదట మేజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేశారు. తమకు పరిధి లేదని పేర్కొంటూ మేజిస్ట్రేట్ కోర్టు సదరు పిటిషన్‌ను కొట్టేసింది. దాంతో ఆయన జిల్లా కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రివిజన్ పిటిషన్‌లోనే భూపాలపల్లి జిల్లా కోర్టు కేసీఆర్ సహా ఇతరులకు నోటీసులు జారీ చేసింది. రివిజన్ పిటిషన్‌ను స్వీకరించే అధికార పరిధి భూపాలపల్లి జిల్లా కోర్టుకు లేదని, దాన్ని కొట్టేయాలని కోరుతూ కేసీఆర్, హరీశ్‌రావులు హైకోర్టును ఆశ్రయించారు. ఒక్కసారి మేజిస్ట్రేట్ కోర్టు తనకు పరిధిలేదని ప్రైవేటు ఫిర్యాదును

తరువాయి 2వ పేజీలో...

# సర్కారీ ఆసుపత్రుల్లో మరమ్మతులపై దృష్టి

## నిధుల కేటాయింపుపై కసరత్తు - నివేదికివ్వాలన్న మంత్రి దామోదర



హైదరాబాద్, డిసెంబరు 23 : సర్కారీ ఆసుపత్రుల్లో మరమ్మతులపై వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ప్రాంతీయ ఆస్పత్రి వరకు, జిల్లా ఆస్పత్రి నుంచి బోధనాస్పత్రి వరకు రిపేర్లకు అయ్యే ఖర్చుల లెక్కలు తీయాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. సోమవారం రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్యాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రతీ ఆస్పత్రికి ఏడాదికి ఎంత ఖర్చు అవుతుందో అంచనా వేయాలని, అందుకు వైద్యవిద్య సంచాలకులు, తెలంగాణ వైద్యవిధానపరిషత్ కమిషనర్, ప్రజారోగ్య సంచాలకులతో ఒక కమిటీ వేయాలని మంత్రి ఆదేశించారు. కమిటీ క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి తమకు ఒక నివేదికివ్వాలని మంత్రి కోరారు. వారిచ్చే నివేదిక ఆధారంగా ప్రతీ ఆస్పత్రికి నిర్వహణ వ్యయం కింద ఏడాదికి కొంత మొత్తాన్ని కేటాయించేందుకు వీలు కలుగుతుందని మంత్రి అధికారులకు సూచించారు. మరికొద్ది రోజుల్లో సాధారణ బడ్జెట్ ప్రతిపాదనలు పంపాల్సిన నేపథ్యంలో విభాగాధిపతుల వారీగా అంచనాలను ఇవ్వాలని మంత్రి కోరారు. అలాగే ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్స్ మార్గదర్శకాల మేరకు ప్రతి ఆస్పత్రిలో ఎంతమంది డాక్టర్లు, నర్సులు, ఇతర పారామెడికల్ సిబ్బంది ఉండాలో కూడా వివరాలను ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. ఐపీహెచ్ఎస గైడ్‌లైన్స్ ప్రకారం ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఎక్విపమెంట్, సిబ్బంది కొరత అలాగే, వైద్యుల కొరత రాకుండా ఉండేందుకు అవసరమయ్యే వివరాలను అందిస్తే మెడికల్ బోర్డు ద్వారా నియామకాలను చేపడతామని సూచించారు.

## కలం కౌంటర్




# విష్ణుతో నాకు ప్రాణహాని



## నేను లేనప్పుడు మా అమ్మను మాయ చేశారు

## సంతకం తీసుకొని.. పోలీసులకు తప్పుడు లేఖ

## రాచకొండ పోలీసులకు మంచు మనోజ్ ఫిర్యాదు

## పహాడీషరీఫ్ స్టేషన్‌లో ఏడు పేజీల లేఖ అందజేత

హైదరాబాద్, డిసెంబరు 23 (ప్రజాకలం): సినీ నటుడు మంచు మోహన్‌బాబు కుటుంబంలో తలెత్తిన వివాదం మరో మలుపు తిరిగింది. తన అన్న విష్ణు, ఆయన అనుచరుల నుంచి తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందంటూ మోహన్‌బాబు చిన్న కుమారుడు మంచు మనోజ్.. రాచకొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఏడు పేజీల లేఖను పహాడీషరీఫ్ పోలీసులకు అందజేశారు. కుటుంబంలో గొడవలు మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన పరిణామాలన్నింటినీ వివరంగా రాసి, కొన్ని సీసీటీవీ ఫుటేజీలను, ఇతర టెక్నికల్ ఆధారాలను పోలీసులకు సమర్పించడంతోపాటు ఫిర్యాదు లేఖను విడుదల చేశారు. ఈ లేఖలో.. మోహన్‌బాబు యూనివర్సిటీలో అక్రమాలు జరుగుతున్నట్లు, విద్యార్థులకు అందాల్సిన సంక్షేమ నిధులు దుర్వినియోగం అవుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని మనోజ్ తెలిపారు. దాంతో ఈ ఏడాది సెప్టెంబరు 11న యూనివర్సిటీ బాధ్యతలు చూస్తున్న వినయ్ మహేశ్వరిని ఆ అక్రమాలపై నిలదీశానని పేర్కొన్నారు. అయితే ఆయన తనపైనే ఆగ్రహం వ్యక్తం చేశారని, వివిధ ఫోన్ నంబర్‌ల నుంచి ఫోన్ చేసి బెదిరించారని చెప్పారు. "అనంతరం సెప్టెంబరు 13న మా నాన్న మోహన్‌బాబు ఫోన్ నుంచి విష్ణు, వినయ్ తప్పుడు మెసేజ్ పంపారు. ఆస్తికోసం గొడవ పెట్టుకుంటున్నావా? అంటూ నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా మెసేజ్ చేసి, నన్ను దోషిలా నిలబెట్టారు." అని లేఖలో మనోజ్ వివరించారు.

**అమ్మను మాయ చేశారు..**

"నేను ఇంట్లో లేని సమయంలో మా అమ్మ వద్దకు వచ్చిన విష్ణు, అతని మనుషులు నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ.. వారికి అనుకూలంగా లేఖ రాశారు. ఆ తర్వాత అమ్మను మాయచేసి ఆ లేఖ అమ్మ రాసిందని పోలీసులకు పంపించి మీడియాకు తెలిసేలా చేశారు. నన్ను అందరి దృష్టిలో చెడ్డవాణ్ని చేయాలని ప్రయత్నించారు." అని లేఖలో మనోజ్ తెలిపారు. డిసెంబరు 14న తమ తల్లి పుట్టినరోజును ఆసరాగా చేసుకొని

తరువాయి 2వ పేజీలో...

# యాసంగి నుంచి రైతు భరోసా

మొదటి పేజీ తరువాయి...

అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ యాసంగి సీజన్ నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని అమలుచేయాలని నిర్ణయించింది. కేంద్రప్రభుత్వ మద్దతుతో యాంత్రీకరణ పథకాన్ని అమలుచేయనుంది. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన(ఆర్‌కేవీవై) పథకంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఆర్థిక సాయం చేస్తోంది. 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు చెల్లిస్తే సరిపోతుంది. ఈమేరకు 2024– 25 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం రూ.26 కోట్లు కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు తన వాటాగా జమ చేసింది. మొత్తం రూ. 46 కోట్లతో యాంత్రీకరణ పథకం యాసంగి నుంచి పట్టాలెక్కనుంది. వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ల ద్వారా కాకుండా.. నేరుగా వ్యవసాయశాఖ ద్వారా యాంత్రీకరణ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రొటోవేటర్లు, పవర్ టిల్లర్లు, తైవాన్ స్ప్రేయర్లు, పసుపు ఉడకబెట్టే బాయిలర్లు, మొక్కజొన్నలు ఒలిచే మెషిన్లు, హార్వెస్టర్లు, పత్తి తీసే యంత్రాలు, గడ్డి కత్తిరించే యంత్రాలు, మామిడి కాయలు కోసే యంత్రాలు, గడ్డికట్టలు కట్టే బేలర్లు, ఎంబీ నాగళ్లు.. తదితర పనిముట్లను రైతులకు సబ్సిడీపై పంపిణీ చేయనున్నారు. వారం, పది రోజుల్లో మార్గదర్శకాలు రూపొందించి సంక్రాంతికి పథకాన్ని ప్రారంభించనున్నారు.

**కొత్త రేషన్‌కార్డులూ సంక్రాంతికే...**

కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను కూడా సంక్రాంతి నుంచే ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇటీవల ఉభయసభల్లో ప్రకటించారు. కొత్త రేషన్‌కార్డులకు సుమారు 10 లక్షల దరఖాస్తులు రాగా, ఇప్పటికే ఉన్నకార్డు ల్లో అదనంగా సభ్యుల చేర్పులకు 26 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటిపై కసరత్తుచేసి సంక్రాంతి నుంచి కొత్త కార్డులు పంపిణీ చేయనున్నారు. గతంలో ఉన్న మార్గదర్శకాల్లో మార్పులు, చేర్పులు చేసి, క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకొని డిజిటల్ కార్డులను పంపిణీకి చర్యలు చేపట్టనున్నారు.

**30న క్యాబినెట్ భేటీ**

రాష్ట్ర మంత్రివర్గం ఈ నెల 30న సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో ఈ భేటీ నిర్వహించనున్నారు. ఇటీవల తన పుట్టినరోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్టకు వెళ్లి.. లక్ష్మీనరసింహస్వామిని దర్శనం చేసుకున్నారు. యాదగిరిగుట్టకు బోర్డును ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. 20 మందితో బోర్డు ఏర్పాటుచేయాలని ఇప్పటికే ప్రాథమిక నిర్ణయం తీసుకోగా.. మంత్రివర్గ సమావేశంలో చర్చించి బోర్డు ఏర్పాటుకు ఆమోదముద్ర వేయనున్నారు. అదే క్రమంలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, వ్యవసాయ యాంత్రీకరణ.. తదితర సంక్షేమ పథకాలపై కేబినేట్ భేటీలో చర్చించనున్నారు.

# విష్ణుతో నాకు ప్రాణహాని

మొదటి పేజీ తరువాయి...

తన కుటుంబసభ్యులకు హాని చేసే ప్రయత్నం జరిగిందని మనోజ్ ఆరోపించారు. అమ్మ పుట్టినరోజుకు కేక్ ఇచ్చే నెపంతో విష్ణుతోపాటు అతడి అనుచరులు రాజ్ కందూరు, కిరణ్, విజయ్ రెడ్డితోపాటు కొంతమంది బౌన్సర్‌లు ఇంటికి వచ్చారని, ఈ సమయంలో వారు తన జనరేటర్‌లో పంచదార కలిపిన డీజిల్ పోశారని తెలిపారు. దాంతో కరెంట్ సరఫరాలో తీవ్ర అంతరాయంతోపాటు జనరేటర్ నుంచి నిప్పు రవ్వలు ఎగిరిపడ్డాయని చెప్పారు. నిప్పురవ్వల కారణంగా అగ్ని ప్రమాదం జరిగి ఉంటే.. ఇంట్లో ఉన్న తన 9 నెలల పాప, వృద్ధురాలైన తల్లి, అంకుల్, ఆంటీల ప్రాణాలకు ముప్పు వాటిల్లేదని మనోజ్ తెలిపారు. నిత్యం ఏదో ఒక ఇబ్బంది సృష్టిస్తున్నారని, కరెంట్ కట్ చేస్తూ, నీటి సరఫరా నిలిపివేస్తూ తన కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

డిసెంబరు 9న డీజీపీని కలిసి ఇంటికి వచ్చిన తర్వాత ఇంట్లోకి రానివ్వకుంటే గేటు ధ్వంసం చేసి లోపలికి వెళ్లానన్నారు. ఆ సమయంలో విష్ణు కత్తులు, గన్నులు తేండిరా అంటూ భయభ్రాంతులకు గురిచేశారని, అందుకు సంబంధించిన వీడియో ఎవిడెన్స్ ఉందని తెలిపారు.

# మేడిగడ్డ బ్యారేజీ కేసు
# కొట్టేయండి



మొదటి పేజీ తరువాయి...

కొట్టేసిన తర్వాత రివిజన్ పిటిషన్ విచారణకు స్వీకరించి ప్రైవేటు ఫిర్యాదును తిరిగి తెరిచే అధికారం జిల్లా కోర్టుకు లేదని అన్నారు. కోర్టుకు అధికారమే లేనిచోట తమకు నోటీసులు జారీ చేయడం అనే సమస్యే తలెత్తదని చెప్పారు. సీఆర్పీసీకి విరుద్ధంగా రివిజన్ పిటిషన్‌ను జిల్లా కోర్టు స్వీకరించిన విధానం తప్పుడు సంకేతాలను పంపుతుందని తెలిపారు. ఒకవేళ జిల్లా కోర్టు విచారణ పూర్తి చేసి ఈ అంశాన్ని మళ్లీ మేజిస్ట్రేట్ కోర్టుకు పంపినా తన ఉత్తర్వులను తానే మళ్లీ పునఃపరిశీలించే అధికారం మేజిస్ట్రేట్ కోర్టుకు ఉండదని చెప్పారు. భూపాలపల్లి జిల్లా కోర్టులో ఉన్న కేసుతో పాటు జూలై 10న ఇచ్చిన ఆదేశాలను కొట్టేయాలని కోరారు. కేసీఆర్, హరీశ్‌ల పిటిషన్ త్వరలో హైకోర్టు సింగిల్ జడ్జి ఎదుట విచారణకు రానుంది.

**మరో కేసులో పట్నం నరేందర్‌రెడ్డికి ముందస్తు బెయిల్**

లగచర్ల ఘటన నేపథ్యంలో దాఖలైన మరో కేసులో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. భూసేకరణ విచారణకు వెళ్తున్న స్థానిక కాంగ్రెస్ నాయకుడిని అడ్డుకోవడమే కాకుండా ఆయన కారును ధ్వంసం చేశారని పేర్కొంటూ బొమ్రాసపేట పోలీసులు ఎఫ్ఐఆర్ నెంబర్ 145 నమోదు చేశారు. ఈ కేసులో ప్రస్తుతానికి నరేందర్‌రెడ్డి నిందితుడిగా లేకపోయినప్పటికీ తర్వాత నిందితుడిగా చేర్చి పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో నరేందర్‌రెడ్డి హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం పలు షరతులతో నరేందర్‌రెడ్డికి ముందస్తు బెయిలును మంజూరు చేసింది. దర్యాప్తునకు సహకరించాలని, ప్రతి సోమవారం పోలీస్ స్టేషన్‌లో సంతకం పెట్టాలని, రూ.25 వేల పూచీకత్తు, రెండు ష్యూరిటీలు సమర్పించాలని కోరుతూ తుది ఉత్తర్వులు జారీ చేసింది.

# మరోసారి నోటీసులు

మొదటి పేజీ తరువాయి...

థియేటర్ నుంచి ఆరోజు రాత్రి ఆయన్ను తాము దగ్గరుండి బయటకు తీసుకువస్తున్న దృశ్యాలను పోలీసులు మీడియాకు విడుదల చేశారు. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో.. అల్లు అర్జున్‌ను పోలీసులు విచారణకు పిలవడం గమనార్హం. జరిగిన దుర్ఘటన గురించి మర్నాడు ఉదయం వరకూ తనకు తెలియదని అల్లు అర్జున్ చెప్పిన నేపథ్యంలో.. ఆయన్ను ఎంతసేపు విచారిస్తారు? ఏయేప్రశ్నలు అడిగే అవకాశం ఉందనే అంశం ఆసక్తికరంగా మారింది. కాగా.. ఈ కేసు విషయమై పోలీసులు అల్లు అర్జున్‌ను మంగళవారం ఒక్కరోజే కాక.. రోజూ విచారణకు పిలిచే అవకాశం ఉందని విశ్వసనీయవర్గాల సమాచారం.

**సినీ వర్గాల సమావేశం..**

సంధ్య థియేటర్ దుర్ఘటన నేపథ్యంలో బెనిఫిట్ షోలకు, టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇవ్వబోమని సీఎం రేవంత్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో దీనిపై ఫిలిం చాంబర్ సోమవారం కీలక సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు హాజరై చర్చించారు. ఇకపై బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వబోమని.. టికెట్ రేట్లు పెంచబోమని అంటే ఎలా అని నిర్మాతలు ఆందోళన వ్యక్తం చేశారు. "సినిమాకు అనుకున్న బడ్జెట్‌కు మించి ఖర్చు అయినప్పుడు మాత్రమే టికెట్ రేట్లు పెంచాలని అడుగుతాం తప్ప.. ప్రతి సినిమాకూ అడగం" అని నిర్మాత నాగవంశీ అన్నారు. దీనిపై సీఎంను కలిసే ఆలోచన ఏమైనా ఉందా అని విలేకరులు ప్రశ్నించగా.. ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారని, ఆయన ఇక్కడికి వచ్చాక ముందు ఆయనతో సమావేశమై తదుపరి కార్యాచరణ నిర్ణయిస్తామని నాగవంశీవెల్లడించారు. సినిమా ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్‌కు తరలిపోదని ఆయన పేర్కొన్నారు. కాగా.. టికెట్ రేట్ల పెంపుపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ చైర్మన్ విజేందర్ రెడ్డి ప్రకటించారు. "సినిమా టికెట్ ధరలను పెంచడం వల్ల ప్రేక్షకులు కన్ఫ్యూజ్ అవుతున్నారు. పెరిగిన టికెట్ రేట్లతో మధ్య తరగతి ప్రేక్షకులు, విద్యార్థులు సినిమాలకు రాలేకపోతున్నారు. ఇది కలెక్షన్లపైనా ప్రభావం చూపుతోంది. టిక్కెట్ ధరలపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం" అని ఆయన చెప్పారు. "తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లే ఏపీ ప్రభుత్వమూ బెనిఫిట్ షోస్, టికెట్ ధరలు పెరగకుండా చర్యలు తీసుకుంటే బాగుంటుంది" అని ఆంధ్రప్రదేశ్ ఎగ్జిబిటర్స్ సెక్టార్ చైర్మన్ ఎస్.రామ్ ప్రసాద్ అన్నారు. "తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మంచి పరిణామం. సినిమాను ఎక్కువ థియేటర్స్‌లో విడుదల చేయడం ఎలా అనే దానిపై నిర్మాతలు దృష్టి పెట్టాలి" అని ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ సెక్రటరీ బాలగోవింద్ రాజ్ సూచించారు. టీఎఫ్‌పీసీ చైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ కూడా.. టికెట్ ధరలపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయం వల్ల చిన్న సినిమాలకు మంచి జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. "పెద్ద సినిమాలకు టిక్కెట్ రేట్లు పెంచడం వల్ల చిన్న చిత్రాలపై భారం పడుతోంది. ఏడాదికి రిలీజయ్యే చిత్రాల్లో చిన్న చిత్రాలే 90 శాతం ఉన్నాయి. కేవలం 10 శాతం మాత్రమే పెద్ద చిత్రాలు ఉంటున్నాయి. చిన్న చిత్రాలకు డిజిటల్ రైట్స్ విషయంలో యూఎఫ్‌వో క్యూబ్ ధరలు అధికంగా ఉన్నాయి. మిగతా రాష్ట్రాలో రూ.1500 ఉంటే మన దగ్గర పది వేలు వారానికి వసూలు చేస్తున్నారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**నిర్మాతల సాయం..**సంధ్య థియేటర్ ఘటనలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను 'పుష్ప–2' నిర్మాతలు నవీన్ యెర్నేని, రవిశంకర్.. తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డితో కలసి పరామర్శించారు. అతడి తండ్రికి రూ.50 లక్షల చెక్కు అందజేశారు. బాలుడికి అందిస్తున్న చికిత్స గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. "ఇక ఈ విషయాన్ని రాజకీయం చెయ్యొద్దు. సినీ హీరోల ఇళ్లపై దాడులు చెయ్యొద్దు. శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నా" అన్నారు. సినీ పరిశ్రమ విషయంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని, పరిశ్రమ ఎక్కడికీ వెళ్లడం లేదని.. వదంతులను ఎవరూ నమ్మొద్దని ఆయన స్పష్టం చేశారు. అల్లు అర్జున్ ఇంటిపై ఓయూ జేఏసీ నేతల దాడిని ఆయన ఖండించారు. దాడులు చేస్తే చట్టం ఊరుకోదని మంత్రి హెచ్చరించారు. కాగా.. తొక్కిసలాటలో గాయపడ్డ శ్రీతేజ్ ఆరోగ్యం నిలకడగా ఉందని.. అతడు క్రమంగా కోలుకుంటున్నాడని, జ్వరం తగ్గుముఖం పడుతోందని కిమ్స్ ఆస్పత్రి వైద్యులు హెల్త్ బులెటిన్ ద్వారా తెలిపారు. కాగా.. జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి కోమటి రెడ్డి స్పందించిన తీరు అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఆర్య, వైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించిన ఆయన.. రేవతి కుటుంబాన్ని, శ్రీతేజ్‌ను ఆదుకోవడానికి ఆర్య, వైశ్య మహాసభ ముందుంటుందని తెలిపారు. కాగా.. శ్రీతేజ్‌కు చికిత్స తామే చేయిస్తున్నామంటూ అల్లు అర్జున్ అబద్ధాలు మాట్లాడుతున్నారని, ఆ ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తోందని తెలంగాణ ఆర్య, వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి రూ.25 లక్షలు ఇచ్చామని చెబుతున్న అల్లు అర్జున్ ఇప్పటికి ఇచ్చింది రూ.10 లక్షలేనన్నారు.

**ఓయూ జేఏసీ నేతలకు బెయిల్**

అల్లు అర్జున్ ఇంటి ఎదుట నిరసనకు దిగి, దాడికి పాల్పడిన ఆరుగురు ఓయూ జేఏసీ నేతలకు బెయిల్ మంజూరైంది. వారిని అరెస్టు చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు.. వనస్థలిపురంలో ఉన్న న్యాయమూర్తి ఇంటికి తీసుకెళ్లి హాజరుపరచగా.. కేసు పూర్వాపరాలు విచారించిన న్యాయమూర్తి వారికి బెయిల్ మంజూరు చేశారు. ఒక్కొక్కరూ రూ.10 వేలు చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించారు. అడ్డగూడూరుకు చెందిన బైరు నగేష్, దౌలతాబాద్‌కు చెందిన రెడ్డి శ్రీనివాస్, కొడంగల్‌కు చెందిన మోహన్, చౌటుప్పల్‌కు చెందిన బి.నాగరాజు, చర్లపల్లికి చెందిన ప్రేమ్‌కుమార్, షాద్‌నగర్‌కు చెందిన ప్రకాష్ జూబ్లీహిల్స్‌లోని అల్లు అర్జున్ ఇంటివద్ద ఆదివారం ఆందోళనకు దిగి పూలకుండీలు ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు అక్కడకు చేరుకొని ప్రతినిధులను అదుపులోకి తీసుకొని ఠాణాకు తరలించారు. అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు.

# పీవీ నరసింహారావు అందరివాడు : మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ : భారత రత్న స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20 వ వర్ధంతి సందర్భంగా పీవీ ఘాట్ వద్ద నివాళులు అర్పించిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు అనంతరం పీవీ నరసింహారావు కుటుంబ సభ్యులతో కలిసి భారతరత్న క్యాలండర్ ను ఆవిష్కరించారు. పీవీ నరసింహారావు ఘాట్ ప్రాంగణంలో ఐ క్యాంప్ ను ప్రారంభించి కళ్లద్దాలు అందజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ముద్దు బిడ్డ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేను ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్ కి సంబంధించిన బిడ్డ. వారు అంత అత్యున్నత స్థానానికి ఎదగడానికి మన అందరికీ గర్వ కారణం వారి వర్ధంతి సందర్భంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. వారి జ్ఞాపకాన్ని, వారు ఇచ్చిన మార్గదర్శకత్వం ఈనాటి యువత అవలంభించినట్లైతే అందరూ సన్మార్గంలో నడుస్తారు. బహుభాషా కోవిదుడు గా, అపార జ్ఞానంతో అపార చాణక్యుడిగా రాజకీయంగా పదవులే తన వద్దకు వచ్చే విధంగా మౌనంగా ఉంటూనే ప్రపంచంలోనే ఆయన అంత గొప్పవారు లేరు.



# స్మగ్లర్ హీరోకు అవార్డులా?

## నేర ప్రవృత్తి పెంచేలా సినిమాలు ఉండొద్దు

### అలాంటి చిత్రాలకు అవార్డులిస్తే ఎలా..? - జై భీమ్ సినిమాకు ఇవ్వలేదెందుకు..?

### సంధ్య థియేటర్ ఘటనలో బీజేపీ, బీఆర్ఎస్ రాజకీయం : మంత్రి సీతక్క

ములుగు, డిసెంబర్ 23: అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప సినిమా వివాదంపై తెలంగాణ మంత్రి సీతక్క సోమవారం ములుగులో సంచలన వ్యాఖ్యలు చేశారు. జై బీమ్ లాంటి సందేశాత్మక సినిమాలకు అవార్డులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి చిత్రాలకు ప్రోత్సాహకాలు సైతం లేవన్నారు. కానీ ఒక స్మగ్లర్.. పోలీస్ దుస్తులు విప్పి నిలబెట్టి.. పోలీస్‌స్టేషన్ కొన్న సినిమాలకు మాత్రం కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. స్మగ్లర్ హీరో అంటే అదేం సినిమా? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. స్మగ్లర్ హీరో.. స్మగ్లింగ్ కట్టడి చేసే పోలీస్.. విలన్ ఎలా అవుతాడని మంత్రి సీతక్క సందేహం వ్యక్తం చేశారు. అయితే సందేశాత్మక సినిమాలు తీస్తే ప్రజలు స్వాగతిస్తారని ఆమె స్పష్టం చేశారు. రెండు హత్యలు చేసిన నేరస్థుడు మహారాష్ట్రలో పుష్ప 2 సినిమా చూస్తూ దొరికిపోయాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అయినా మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మతాలు, కులాలు ముఖ్యం కాదని.. మనిషికి ఉండవలసింది మానవత్వమని సీతక్క స్పష్టం చేశారు. మానవత్వం ఉన్న సినిమాలకు ప్రోత్సాహం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆమె సూచించారు. చంకలో బిడ్డ పెట్టుకుని ఒక పేద మహిళపై హక్కులు కోసం పోరాడిన జై బీమ్ సినిమాకు అవార్డు సైతం రాలేదన్నారు. అయితే సినిమాలను మాత్రం తాము గౌరవిస్తామని చెప్పారు. మరోవైపు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం గాంధీ భవన్‌లో మాట్లాడుతూ.. హీరో అల్లు అర్జున్‌తోపాటు టాలీవుడ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోపం లేదన్నారు. అయినా అల్లు అర్జున్, సినిమా ఇండస్ట్రీతో తమకు వైరం ఏముంటుందని ఆయన ప్రశ్నించారు. బాధ్యత లేకుండా వ్యవహరించడం వల్లే ఇలా జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. సినిమా హాల్‌కు హీరో, హీరోయిన్ రావడానికి పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదన్నారు. సామాన్యులకు ఇబ్బంది ఎదురవుతోందనే స్పెషల్ షోలు ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. హ్యూమిలేట్ చేస్తున్నారంటూ అల్లు అర్జున్ చెప్పడం తప్పు అని పేర్కొన్నారు. ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్ చదివి ప్రభుత్వాన్ని డ్యామేజ్ చేసే ప్రయత్నం అల్లు అర్జున్ చేశారని వివరించారు. అయినా ఒక మహిళ ప్రాణాలు పోతే ప్రతిపక్షాలకి బాధ్యత ఉండదా? అని ప్రశ్నించారు. అల్లు అర్జున్ నివాసంపై ఎవరో దాడి చేశారని.. కానీ ఆ పని కాంగ్రెస్ పార్టీ నేతలు చేశారనే ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దాడి చేసిన వ్యక్తులు బీఆర్ఎస్ కండువాతో కేటీఆర్ తో ఫోటోలు దిగారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. టాలీవుడ్‌లో అన్ని సమస్యలు దిల్ రాజుకు తెలుసునన్నారు.

అందుకే ఆయనకు కార్పొరేషన్ చైర్మన్ పదవి కేటాయించామని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. ఫిల్మ్‌నగర్‌ని నెలకొల్పింది కాంగ్రెస్ పార్టీనేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి ఒక్క రూపాయి అయినా చనిపోయిన కుటుంబానికి ఇప్పించారా? అంటూ తెలుగు రాష్ట్రాలకు చెందిన బీజేపీ ఎంపీలు బండి సంజయ్, పురందేశ్వరిలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. తొక్కిసలాట ఘటనలో మహిళా చనిపోతే నాయకురాలైన పురంధేశ్వరి కనీసం బాధితురాలి కోసం స్పందించ లేదన్నారు. తాము ఎవరిపై కక్ష సాధింపు చర్యలకు దిగమని ఎంపీ స్పష్టం చేశారు. అయితే ఇమేజ్ పెంచుకోవడానికే కొందరు అల్లు అర్జున్ అంశంపై మాట్లాడుతున్నారంటూ ఆయన కుండబద్దలు కొట్టారు. బీజేపీ హయాంలో అనేక చోట్ల తొక్కిసలాటలు జరిగాయని ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు.



# రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రమవుతోంది

### ఇచ్చిన హామీ మేరకు మోదీ ప్రభుత్వం 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తోంది

### నేటితో 9.25 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశాం : కేంద్ర మంత్రి బండి సంజయ్

### ఈ ఒక్కరోజే దేశవ్యాప్తంగా 71 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేస్తున్నాం

హైదరాబాద్ : హైదరాబాద్ హకీంపేట ఎన్ఐఎస్ఏ అకాడమి 'రోజ్ గార్ మేళా'లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. పలువురికి ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రమవుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఉద్యోగాల కోసం వేలాది మంది నిరుద్యోగ యువత ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి కోచింగ్ తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను హైదరాబాద్ లోని అశోక్ నగరలో తినతినడికి తిండిలేక పస్తులుంటూ ఒక్కపూట భోజనమే తింటూ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న వాళ్లను ఎంతో మందిని చూశానన్నారు. ఈ తరుణంలో మోదీ ప్రభుత్వం కేంద్ర శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తుండటం హర్షణీయమన్నారు. 10 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని గతంలో ప్రధానమంత్రి మోదీ మాట ఇచ్చారని, దానికి కట్టుబడి నేటి వరకు 'రోజ్ గార్ మేళా' పేరుతో 9.25 లక్షల మందిని నియామక పత్రాలను అందజేశామన్నారు. ఈ ఒక్కరోజే దేశవ్యాప్తంగా 71 వేల మందికి నియామక పత్రాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈరోజు హైదరాబాద్ లోని హకీంపేట నేషనల్ ఇండస్ట్రీయల్ అకాడమీలోని అంతరిక్ష కేంద్రం ఆడిటోరియంలో నిర్వహించిన 'రోజ్ గార్ " మేళా కార్యక్రమానికి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఎన్ఐఎస్ఏ డైరెక్టర్ సునీల్ ఇమ్మాన్యుయెల్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస బాబుతోపాటు పలువురు పోలీస్ ఉన్నతాధికారులు, ఉద్యోగ పత్రాలు అందుకోబోతున్న 300 మందికి పైగా అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. గతంలో మోదీ 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటిస్తే.... ప్రతిపక్షాలు హేళన చేశాయి. కానీ ఆర్బీఐ నివేదిక ప్రకారం భారత్ ఆర్థిక వ్యవస్థ 4 కోట్ల 66 లక్షల ఉద్యోగాలను సృష్టించినట్లు ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. మట ఇస్తే నెరవేర్చే ప్రభుత్వం నరేంద్రమోదీదే. గతంలో క్రమం తప్పకుండా వివిధ శాఖల్లోని ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేసిన దాఖల్లేవు. ఆ ఘనత మోదీకే దక్కుతోంది.




## గళం మీద కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, పోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆







## నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరణ..



మల్లాపూర్ డిసెంబర్ 23 ( ప్రజా కలం ప్రతినిధి) మల్లాపూర్ మండల నూతన ఎంపిడిఓ గా పాకాల శశి కుమార్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎంపిడిఓ కు మండల గ్రామ పంచాయితీ ల కార్యదర్శులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పాకాల శశి కుమార్ రెడ్డి మాట్లాడుతూ మండల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని అన్నారు.నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## మల్లన్న జాతర ఉత్సవంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు..



మల్లాపూర్ డిసెంబర్ 23 ( ప్రజ కలం ప్రతినిధి) మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో శ్రీ మల్లికార్జున (మల్లన్న )స్వామి జాతర ఉత్సవాలుఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వేద పండితులు జువ్వాడి కృష్ణారావుకు వేద ఆశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు. గ్రామ ప్రజలు జువ్వాడి కృష్ణారావును శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, అంతడుపుల నర్సయ్య, చల్ల లింగన్న, నందు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లె శేఖర్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పత్రికా ఎడిటర్ల జిల్లా కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్ష,కార్యదర్శులుగా చేగొండ రవికుమార్ యాదవ్, కొల్లూరు శ్రీనివాస్



పెద్దపల్లి,డిసెంబర్ 23:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) జిల్లా పత్రికా ఎడిటర్స్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక బాలసాని వెంకటేష్,మల్లెబోయిన శ్రీనివాస్ నిర్వహించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా ఎడిటర్ల సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.జిల్లాలో పత్రిక సంపాదకులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు.సమస్యల సాధన కోసం ఐక్యంగా ఉండాలని తీర్మానించారు.అనంతరం పెద్దపల్లి జిల్లా ఎడిటర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవకం ఎన్నుకున్నారు.పెద్దపల్లి జిల్లా ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా చేగొండ రవి కుమార్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా కొల్లూరు శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా ఎన్ డి.తివారి,కోశాధికారిగా బొల్లం వేణు,ప్రచార కార్యదర్శిగా పల్లె శాంతిరాజ్,కార్యవర్గ సభ్యులుగా మల్లెబోయిన శ్రీనివాస్,బాలసాని వెంకటేశం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు చేగొండ రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సంఘ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.

## మైనర్ బాలుడు పై అత్యాచారం చేసిన సంఘటనలో నిందితుడికి 20 సంవత్సరాలు జైలు శిక్ష,2000 రూపాయల జరిమానా

జగిత్యాల క్రైమ్, డిసెంబర్ 23 (ప్రజాకలం ప్రతినిధి) : జగిత్యాల జిల్లా మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మైనర్ బాలుడిపై అత్యాచారం కేసులో నిందితుడు అయన గోగుల సాయికుమార్‌కు జగిత్యాల ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. అంతేకాకుండా రూ.2000/- జరిమానా కూడా విధించింది. నిందితుడు గోగుల సాయికుమార్, సిరిపూర్ గ్రామానికి చెందిన మైనర్ బాలుడిని మామిడికాయలు తెచ్చుకుందామని చెప్పి గ్రామ శివారులోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. ఈ ఘటనపై అప్పటి మల్లాపూర్ ఎస్సై డి. ప్రథ్వీధర్ కేసు నమోదు చేశారు. అప్పటి మెట్ పల్లి సీ.ఐ ఎం. రవికుమార్ నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు విచారణలో సాక్షులను, శాస్త్రీయ ఆధారాలను సేకరించి కోర్టులో ప్రవేశపెట్టారు. జగిత్యాల ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు జడ్జి నీలిమ ఈ కేసు విచారణ చేపట్టి, నిందితుడిని దోషిగా తేల్చి శిక్ష విధించారు. ఈ కేసును సమర్థంగా నిర్వహించిన అప్పటి ఎస్సై పృథ్వీధర్, మెట్ పల్లి సీఐ ఎం. రవికుమార్‌ను, కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టి విచారణను నడిపించిన కోర్టు కానిస్టేబుల్ రంజిత్ జిల్లా అశోక్ కుమార్ ఐపీఎస్ అభినందించారు.

# భూ భారతితో ప్రజలకు మేలు

### - కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు

మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 23 (ప్రజా కలం)ప్రభుత్వం కొత్తగా అమల్లోకి తీసుకు వస్తున్న భూ భారతి తో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడినర్సింగ రావు తెలిపారు. సోమవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ధరణి వల్ల భూ సమస్యలు పరిష్కారం కాక లక్షలాది ప్రజలు ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఆ పథకంతో బీ ఆర్ ఎస్ నాయకులకు లబ్ధి కలిగిందే తప్ప ప్రజలకు కాదన్నారు. ఎంతో విలువైన భూములను ధరణి తో కాజేశారన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధరణిని లోపాలను సమూలంగా మార్చి భూ భారతీ ని అమల్లోకి తెస్తుందన్నారు. శనివారం అసెంబ్లీ దీనికి ఆమోద ముద్ర వేయడం సంతోషకరమని, 2014 కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు రైతులకు ఎన్నో విధాలుగా ప్రయోజనం కలిగించాయన్నారు. ఆ తరువాత పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రైతులు ఇబ్బందులు పడే విధంగా పాలన సాగించిందన్నారు. ధరణి లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. దీనికి కోరుట్ల నియోజకవర్గ ప్రజలు ఆయనకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.



# మా ఇంటికి పోనిస్తలేరు

### - ఇంటికి వెళ్లే దారికి అడ్డంగా బండ రాళ్లు వేశారని వృద్ధుల ఆవేదన
### - పది నెలలుగా అధికారుల చుట్టూ ప్రదక్షిణలు అయినా పట్టించుకోని అధికారులు
### - పలుమార్లు ప్రజావాణి లో ఫిర్యాదు

జగిత్యాల, డిసెంబర్ 23( ప్రజా కలం జిల్లా ప్రతినిధి) :వెల్గటూరు మండలంలోని జగదేవపేట గ్రామానికి చెందిన వృద్ధులు వారి పట్టా భూమిలో ఇల్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. కాగా వారి కొడుకు, కోడలు, మనుమలు, మనుమరాళ్లు అదే గ్రామంలో వేరే చోట ఇల్లు కట్టుకొని ఉంటున్నారు. కాగా వృద్ధులు ఉండే ఇంటికి వెళ్లే ప్రభుత్వ దారిని అదే గ్రామానికి చెందిన ఒక కుటుంబం కబ్జా చేసి వృద్ధులకు రాకపోకలు లేకుండా బేసిమెంట్ బండ రాళ్లు దారికి అడ్డంగా వేశారు. ఈ విషయం గురించి వారి కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ కార్యదర్శి,వెల్గటూర్ ఎమ్మార్వో, ఎంపిడివో, ఎంపివో లకు ఫిర్యాదు చేయగా వారు చర్యలు తీసుకుపోగా మా పరిధి కాదు అని తప్పించుకున్నారు.వృద్ధులు చేసేది లేక జిల్లా కలెక్టర్ కు ప్రజవాణిలో జూన్ నెలలో లో ఫిర్యాదు చేయగా జులై నెలలో గ్రామ కార్యదర్శి ఇరువర్గాల వారికి నోటీసులు ఇచ్చారు. కానీ దర్యాప్తు కోసం ఏ అధికారి మా గ్రామానికి వచ్చింది లేదు, ఇప్పటి వరకు మా సమస్య తీర్చింది లేదు. అందుకే మళ్ళీ మా అత్తామామలతో కలిసి ఫిర్యాదు చేయడానికి వచ్చామని ఇకనైనా మా సమస్య తీర్చి మా అత్తా మామల ఇంటికి వెళ్ళే దారి ఇప్పించగలరని కలెక్టర్ ను నూకల దీవెన వేడుకున్నారు.



# సీఎంకు అల్లు అర్జున్ క్షమాపణలు చెప్పాలి..



మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 23 (ప్రజా కలం) సీఎంకు అల్లు అర్జున్ క్షమాపణలు చెప్పాలని మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తెలిపారు. టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసంలో విలేకరుల సమావేశంలో కూన గోవర్ధన్ మాట్లాడుతూ సినీనటుడు అల్లు అర్జున్ వెంటనే సీఎం రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పాలని అని డిమాండ్ చేశారు. తన ఇమేజ్ ను దెబ్బ తిశారంటూ సీఎం వ్యాఖ్యల పై అల్లు అర్జున్ ఏదరు దాడి చేయడం తగదని వ్యాఖ్యనించారు.అస్పత్రి లో చికిత్స పొదుతున్న బాలుడు శ్రీ తేజ్ ను పరామర్శించెందుకు తన లీగల్ టీం ఒప్పుకోలేదని అల్లు అర్జున్ పేర్కొనడం హాస్యపదమన్నారు.రేవతి కుటుంబంపై కనీస సానుభూతి కూడా అయన చూపించలేదను ఆవేదన వ్యక్తం చేసారు. వెంటనే ఆ కుటుంబనికి తక్షణమే కోటి రూపాయలు చెల్లిచాలని అని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్,నియోజకవర్గ ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,మాజీ ఎంపీటీసీ బోరిగాం మహేశ్,కాంగ్రెస్ నాయకులు మామిడి రాజశేఖర్ రెడ్డి, ఇప్పపల్లి గణేశ్, బైండ్ల శ్రీకాంత్,తోగిటి నాగరాజు,ఎట్టెం మల్లేశ్,సమీర్ సర్కార్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# అర్హులను గుర్తించేందుకు మున్సిపల్ అధికారుల సర్వే

### స్థలం ఉన్న వారికి ఇల్లు - మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ రాణావేని సుజాత సత్యనారాయణ

మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 22 (ప్రజా కలం) ప్రజాపాలల్లో ఇందిరమ్మ ఇల్లు నమోదు చేసుకున్న వారు ఇంటికి మున్సిపల్ అధికారులు యింటికి వచ్చి సర్వే చేస్తారని ప్రభుత్వన అదేశాల మేరకు స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని మెట్ పల్లి మున్సిపల్ మున్సిపల్ చైర్మన్ రాణావేని సుజాత సత్యనారాయణ అన్నారు. మెట్ పల్లి కార్యాలయంలో మునిసిపల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది.ఈ సాదరణ సమావేశంలో 15 అంశాలు ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఐదో వార్డు కౌన్సిలర్లు లంక గంగాధర్ మాట్లాడుతూ ఆరాపేటలో అంబేద్కర్ విగ్రహానికి పెయింటింగ్ వేయాలని కోరారు.18 వ వార్డు కౌన్సిలర్ చర్లపల్లి మీనా మాట్లాడుతూ మాట్లాడుతూ మార్కెట్ రోడ్ నుండి సిసి రోడ్డు చెడిపోవడం వలన వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని నూతన రోడ్లు వేయాలని అలాగే త్వరగా మిషన్ భగీరథ మరమ్మత్తులు చేపట్టాలని అన్నారు.ఐదో వార్డు కౌన్సిలర్ బంగారు కాళ్ళ కిషోర్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ గుడి దగ్గర బోరు రిపేరు చేయాలని అన్నారు.నాలుగో వార్డ్ కౌన్సిలర్ అంగడి పురుషోత్తం మాట్లాడుతూ వార్డులలో లైట్లు అలాగే మిషన్ భగీరథ నూతన కనెక్షన్లు ఇవ్వాలని అన్నారు. 23వ కౌన్సిలర్ ఒజ్జల బుచ్చిరెడ్డి అన్ని వార్డులో లైట్లు వెలిగేలా చూడాలని అన్నారు.ఈ సాదరణ సమావేశంలో పట్టణములోని అంబెద్కర్ స్టేడియం వద్ద గల ప్రధాన మురికి కాలున అనుసంధానించు మురికి కాల్వ నిర్మించుటకు 10 లక్షల రూపాయలు 15వ ఆర్థిక సంఘం నిధుల నిండి కేటాయించారు. పట్టణంలోని వివిధ వార్డులలోని ప్రభుత్వ కార్యాలయాల నందు ఇంకుడు గుంతలు నిర్మించుటకు 5 లక్షల రూపాయలు 15వ ఆర్థిక సంఘం నిధుల నిండి కేటాయించారు. ఆలాగే 4వ వార్డులలోని ముద్దం ప్రసాద్ ఇంటి నుండి భారతి సర్కిల్ రోడ్ వరకు మురికి కాల్వ నిర్మించుటకు 1.80 లక్షల రూపాయలు 15వ ఆర్థిక సంఘం నిధుల నిండి కేటాయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, మున్సిపల్ కమిషనర్ టి మోహన్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## టీఎస్ యుటిఎఫ్ మెట్ పల్లి మండల అధ్యక్ష, ప్రధాకార్యదర్శిగా చిన్న అంజయ్య, తాడురి యాదగిరి



మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 23 (ప్రజా కలం)తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మెట్ పల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సోమిడి చిన్న అంజయ్య, తడురి యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షుడు: లోకినీ కిష్టయ్య,ఉపాధ్యక్షురాలు: జియ భారతి, కోశాధికారి: రాజశేఖర్ ఎల్ కార్యదర్శులు: గురుడు అశోక్, బాస మంజుల,ఎస్ అజయ్,బీ ప్రమీల, బీ రాజేశ్ ఆడిట్ కమిటీ కన్వీనర్ బత్తిని శివ గౌడ్,కమిటి కన్వీనర్ : జి శ్రీనివాస్, కన్వీనర్ : చింతకుంట రాకేష్.ఈ ఎన్నికకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆయిటి సుశీల ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

## జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతులను సన్మానించిన లయన్స్ క్లబ్

### - ధర్మారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి ఆధ్వర్యంలో

ఎండపల్లి, ధర్మారం డిసెంబర్ 23 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం ఎర్రగుంటపల్లి గ్రామం లోని జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని ధర్మారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి ఆధ్వర్యంలో ఎర్రగుంటపల్లి లోని పొలాల వద్ద ఉన్న రైతులను ఘనంగా సన్మానించి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా లయన్స్



క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతులే నిజమైన హీరోలు అని తెలియజేస్తూ వారికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో రీజియన్ సెక్రటరీ లయన్ పి.మునిందర్ రెడ్డి సెక్రటరీ ముజాయిద్ ట్రెజరర్ కట్ట రమేష్ విపి 3 నాడెం శ్రీనివాస్ లయన్ సభ్యులు మల్లేశం రైతులు జీళ్ల కనకయ్య మేడవేని చిన్నయ్య గాజుల చంద్రయ్య ఒడ్నాల రాజయ్య రాంరెడ్డి సతీష్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## లేని చర్చికి ప్రజా ప్రతినిధుల నుండి ప్రోసిడింగ్ కాపీలు తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### అడిషనల్ కలెక్టర్కు కు ఫిర్యాదు చేసిన, హిందూ సంఘాలు నాయకులు



జగిత్యాల డిసెంబర్ 23 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

జగిత్యాల జిల్లా రాయపట్నం గ్రామంలో అవునూరి యేసయ్య లక్షట్ పేట్ గ్రామస్తుడు అన్యమత ప్రచారం చేస్తూ బలవంతపు మతమార్పిడులకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ గ్రామంలో లేనటువంటి చర్చి కొరకై ప్రజాప్రతినిధులను తప్పు ద్రోవ పట్టిస్తూ చర్చి నిర్మాణం కై ప్రొసైడింగ్ కాపీలను మంజూరు చేపించుకుంటు ప్రజలను మరియు ప్రజా ప్రతినిధులను మోసం చేస్తున్న డాని అవునూరి యేసయ్య పై చట్టరీత్యా చర్యలు తీసుకోగలరని కోరుతూ సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు జగిత్యాల అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డికి హిందూ సంఘాల నాయకులు పిర్యాదు చేసారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, హిందు వాహిని నాయకులు వేముల సంతోష్, జిట్ట వేణి అరుణ్ కుమార్, శ్రీకాంత్,గొల్ల శ్రీకాంత్,ముక్కెర అంజి,ముక్కెర నరేష్,పిట్టల భీమ్,గోపతి ఏంజిత్,కంద్రపు రమేష్,జోగానిపల్లి వెంకటేష్, అక్కల వేణు,గోపాటి చంద్రయ్య కంద్రపు లక్ష్మణ్,గోపతి సుధాకర్ కాస్రపు వెంకటేష్తదితరులు పాల్గొన్నారు.



ప్రజాకలం

మంగళవారం, డిసెంబర్ 24, 2024


# మళ్లీ కవ్విస్తున్న చైనా

భారత్ చైనాల మధ్య పరిస్థితులు మెరుగవుతున్నాయని అనుకుంటున్న తరుణంలో చైనా తన వంకర బుద్ధిని మరోసారి బయట పెట్టుకుంటుంది. భారత్‌తో ఉన్న సరిహద్దుల వెంబడి చైనా ప్రాభల్యం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. భూటాన్‌లోని డోక్లామ్ సమీపంలో భారత్–చైనా ప్రతిష్టంభన ఏర్పడిన దాదాపు 8 సంవత్సరాల తర్వాత, వ్యూహాత్మక ప్రదేశానికి సమీపంలో చైనా గ్రామాలను నిర్మిస్తోంది. ఇప్పటికే, సుమారు 22 గ్రామాలను నిర్మించినట్లు ఉపగ్రహ డేటాలో గుర్తించారు. ఈ 22 గ్రామాల్లో 8 గ్రామాలు భూటాన్‌లోని డోక్లామ్ పీఠభూమికి దగ్గరగా ఉన్నాయి. ఈ గ్రామాలు భారత సరిహద్దుకు సమీపంలో? చైనా క్లెయిమ్ చేస్తున్న వ్యూహాత్మక లోయల్లో, కొండల్లో ఉన్నట్లు తెలుస్తోంది. "చికెన్ నెక్" అనే పేరుతో పిలిచే సిలిగురి కారిడార్‌కు ఇది దగ్గరగా ఉంది. ఈ ప్రాంతం? భారతదేశంలోని ఇతర ప్రాంతాల నుండి ఈశాన్య భారతదేశానికి వెళ్లే ఎంట్రీ ద్వారంగా పిలుస్తారు. అందుబాటులో ఉన్న ఉపగ్రహ చిత్రాల ప్రకారం, 2020 నుండి ఈ వ్యూహాత్మక ప్రాంతంలో చైనా గ్రామాలు కనిపిస్తున్నాయి. అలాగే, ఈ గ్రామాలకు సమీపంలో చైనా సైనిక స్థావరాలు, అవుట్‌పోస్టులు కూడా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. భూటాన్ భూభాగంలో చైనా నిర్మించిన అతిపెద్ద గ్రామాల్లో జివు అనే గ్రామం ఒకటి. నివేదికల ప్రకారం, ఈ గ్రామం సాంప్రదాయ భూటాన్ పశ్చిమ సెక్టార్‌లోని పచ్చిక బయళ్లలో త్శేతాంగ్ఖా అని పిలిచే ప్రాంతంలో అభివృద్ధి చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఈ విషయంపై ఇప్పటివరకు ఎటువంటి కచ్చితమైన సమాచారం అందుబాటులోకి రాలేదు. అయితే, 2017లో భారత్–చైనా సరిహద్దు సమస్యలో భాగంగా ఈ భూభాగంలో ప్రతిష్టంభన ఏర్పడింది. భారత్–చైనా–భూటాన్ దేశాల మధ్య ఉన్న డోంగ్లాంగ్ ట్రైజంక్షన్ ఇది. డోక్లామ్‌పై భూటాన్–చైనాల మధ్య కూడా వివాదం ఉంది. కానీ, ఇది భారత్‌కు అత్యంత కీలకమైన సరిహద్దు ప్రాంతం. ఈ సరిహద్దుకు సమీపంలోని డోంగ్లియాంగ్ కాయోచాంగ్ అనే ప్రదేశం పక్కన ఉన్న డోక్లామ్‌లో చైనా నిర్మాణాలున్నాయనే కారణంతో భారత సాయుధ దళాలు, పీపుల్స్ లిబరేషన్ మిలిటరీ ఆఫ్ చైనా మధ్య ప్రతిష్టంభన నెలకొంది. డోక్లామ్‌లో చైనా సైన్యం వివాదాస్పద ప్రదేశంలో రోడ్డు నిర్మాణం చేపట్టి? భారత్ వైపుగా దాన్ని నిలిపేసింది. దీనిని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. నిర్మాణం ఆపాలని డిమాండ్ చేసింది. ఈ పరిణామం తర్వాత, 2017 జూన్ 16 నుంచి భారత్–చైనా సైనికుల మధ్య 73 రోజుల పాటు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. 2017 ఆగస్టు 28న విదేశీ వ్యవహారాల శాఖల ముఖాముఖి చర్చల తర్వాత ఈ ప్రాంతం నుండి వైదొలగుతున్నట్లు చైనా ప్రకటించింది. ఇక, భారత్–చైనా మధ్య ప్రతిష్టంభన ముగిసే సమయానికి రెండు దేశాల సైనిక బలగాలు ఈ ప్రాంతం నుండి వెనక్కి తగ్గడానికి ఒప్పుకున్నాయి. కానీ, ఇటీవలి సంవత్సరాల్లో సేకరించిన ఉపగ్రహ చిత్రాలు చైనా అసలు స్వరూపాన్ని మరోసారి బయటపెట్టాయి. డోక్లామ్ చుట్టూ చైనా నిర్మాణాలను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ మాత్రం ఇప్పటి వరకూ స్పందించ లేదు. నిజానికి, చికెన్ నెక్ అని పిలుస్తున్న ఈ ప్రాంతం భారతదేశానికి చాలా ముఖ్యమైన ప్రాంతం. ప్రత్యేకించి ఈ వ్యూహాత్మక ప్రాంతంలో చైనా నిర్మాణాలు? చికెన్ నెక్ అయిన సిలిగురి కారిడార్‌ను కలిపే ప్రమాదం పెరుగుతుంది. ఇది భారతదేశంలోని ఇరుకైన కారిడార్‌లలో ఒకటి. పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురి చుట్టూ ఉన్న చికెన్ నెక్ భూభాగాన్ని భౌగోళిక–రాజకీయ, భౌగోళిక–ఆర్థిక కారిడార్‌గా పేర్కొంటారు. ఇది ఈశాన్య భారతదేశంలోని ఏడు రాష్ట్రాలను భారతదేశంలోని మిగిలిన ప్రాంతాలకు కలిపే కీలక ప్రవేశ ద్వారం. ఇక్కడ చైనా ప్రాభల్యం పెరిగితే అది ఈశాన్య భారత్‌లో ఉద్రిక్తతలకు కారణం అవుతుంది. ఇప్పటికే, మణిపూర్ అల్లర్లలో చైనా హస్తం ఉందనే సందేహాల మధ్య ఇక్కడ చైనా ఉనికి మరింత ప్రమాదాన్ని సృష్టించే అవకాశం ఉంది. ఇటీవలి సంవత్సరాలలో, భూటాన్ అధికారులు కూడా భూటాన్ భూభాగంలో చైనీస్ నివాసాల ఉనికిని ఖండించారు. 2016 నుండి, భూటాన్ కూడా చైనాలో భాగమేనని చైనా మొండిగా వాదిస్తోంది. ఈ భూభాగంలో మొదటిసారిగా ఒక గ్రామాన్ని నిర్మించినప్పుడు కూడా భూటాన్ వ్యతిరేకించింది. కానీ, చైనా కార్యకలాపాలను మాత్రం నిలువరించలేకపోయింది. తర్వాత, పరిణామంలో? చైనా అధికారులు 22 గ్రామాల్లో 2 వేల 284 రెసిడెన్షియల్ యూనిట్లను పూర్తి చేశారు. అలాగే, దాదాపు 7 వేల మందిని ఆ గ్రామాల్లోకి పంపించి, పూర్తి స్థాయి గ్రామాలుగా తీర్చిదిద్దారు. దీనిపైన, స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ పరిశోధకులు? "ఫోర్స్‌ఫుల్ డిప్లమసీ: చైనా బోర్డర్ విలేజెస్ ఇన్ భూటాన్" అనే ప్రత్యేక రిపోర్టును తయారు చేశారు. చైనా బోర్డర్ విలేజెస్ ఇన్ భూటాన్"లో పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే.. గతంలో భూటాన్‌లో ఉన్న భూభాగంలో? చైనా దాదాపు 825 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మాణాలు చేసినట్లు తెలుస్తోంది. ఈ భూభాగం భూటాన్ మొత్తం భూభాగంలో 2% కంటే కొంచెం ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ గ్రామాల్లో? చైనాకు చెందిన అధికారులు, నిర్మాణ కార్మికులు, బోర్డర్ పోలీసులు, సైనిక సిబ్బంది నివాసాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక, ఈ గ్రామాలన్నీ చైనాలోని పట్టణాలకు వెళ్లే రోడ్లతో అనుసంధానించినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇక, 2023 ప్రారంభం నుండి ఈ ప్రాంతంలో మరో ఏడు కొత్త స్థావరాలు నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ అనుబంధ ప్రాంతాల్లో మరింత వేగంగా ప్రస్తుతం నిర్మాణాలు జరుగుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. అలాగే, ఇందులో మూడు గ్రామాలను పట్టణాలుగా అప్‌గ్రేడ్ చేయబోతున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ చర్యలతో ముందుగా? భూటాన్ పశ్చిమ సెక్టార్‌లోని డోక్లామ్ పీఠభూమి, పరిసర ప్రాంతాలను స్వాధీనం చేసుకోవడం, చైనా లక్ష్యంగా తెలుస్తోంది. వీటిని ఆక్రమించుకున్న తర్వాత భారత్‌లోని పలు ఈశాన్య ప్రాంతాలపై పట్టు సాధించే ప్రయత్నాలు చేసే అవకాశం ఉంది. డోక్లామ్ సమీపంలో చైనా చర్యలు ఒక్క భారతదేశానికే కాదు.. భూటాన్ సార్వభౌత్వానికి కూడా సవాలుగా ఉంది. ఇప్పటికే భూటాన్‌లోని చాలా వరకూ భూభాగాన్ని చైనా ఆక్రమించేసింది. ఇప్పుడు, చైనా గ్రామాల నిర్మాణం పేరుతో అటు భూటాన్ భూభాగాన్ని స్వాధీనంలోకి తెచ్చుకుంటూనే? మరోవైపు, భారత్‌ను బెదిరించడానికి ప్రయత్నిస్తోంది. ఇటీవల, చైనా–భారత్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగవుతున్నాయనే తరుణంలో ఇలాంటి రెచ్చగొట్టే చేష్టలు మరింత ఆందోళనను కలిగిస్తున్నాయి. ఈ ఏడాది అక్టోబర్ 21న, ఒంటలో ఘర్షణ పాయింట్లుగా ఉన్న డెమ్‌చోక్, డెప్సాంగ్ వద్ద ఫ్రంట్‌లైన్ దళాలను విడదీయడానికి రెండు దేశాలూ ఒక అవగాహనకు వచ్చాయి. రెండు రోజుల తర్వాత, భారత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ రష్యాలో బ్రిక్స్ సమ్మిట్ సందర్భంగా కలుసుకున్నారు. దీనితో, సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి? ద్వైపాక్షిక సంబంధాలను నార్మలైజ్ చేయడానికి రెండు దేశాల యంత్రాంగాలు అంగీకరించారు. తాజాగా, డిసెంబర్ 18న భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌ని కలిశారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ కూడా చేశారు. సరిగ్గా, ఇలాంటి తరుణంలోనే చైనా మళ్లీ తన వంకర బుద్ధిని చూపిస్తోంది. ఈ పరిస్థితుల్లో మరోసారి చైనా, భారత్ మధ్య సంబంధాలు ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది.

## ఎల్బీ స్టేడియం వద్ద టవర్ ఎక్కిన మాజీ హోంగార్డు


**- ఉమ్మడి రాష్ట్రంలో విధులు నిర్వహించిన వీరాంజనేయులు**

హైదరాబాద్ : ఉమ్మడి రాష్ట్రంలో హోంగార్డుగా పనిచేసిన వీరాంనేయులు శనివారం ఎల్బీ స్టేడియ్ దగ్గర సెల్ టవర్ ఎక్కి నిరసనకు దిగారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయంగా 250మంది హోమ్ గార్డులను తొలగించిడం వల్ల టవరెక్కాడు. దాదాపు పది సంవత్సరాలు విధులు నిర్వహించాం. గతంలో అన్ని డిపార్ట్మెంట్ లలో విధులు నిర్వహించాం. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నామని అప్పటి ప్రభుత్వం మాపై కక్షగట్టి విధుల నుండి తొలగించారు. మా అందరికీ గుర్తింపుగా సర్టిఫికెట్స్,బ్యాంక్ అకౌంట్స్,హెల్త్ కార్డ్స్ ఉన్నాయని అన్నాడు. అధికారంలోకి రాగానే తమల్ని విధుల్లోకి తీసుకుంటామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంవత్సరం గడుస్తున్నా మమ్మల్ని పట్టించుకోవడం లేదు.

## కాంగ్రెస్ పాలనలో రైతులకు అధిక ప్రాముఖ్యత

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప-సురేందర్**

**-ఘనంగా జాతీయ రైతు దినోత్సవం**



పెద్దపల్లి,డిసెంబర్ 23:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పాలనలో విద్యా వైద్యంతో పాటు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప–సురేందర్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు ఆదేశాల మేరకు పెద్దపల్లి మార్కెట్ యార్డ్ లో సోమవారం మార్కెట్ కమీటీ పాలకవర్గ సభ్యులు రైతుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. అనంతరం పలువురు రైతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప మాట్లాడుతూ జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒకే దఫా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి చూపించామన్నారు. సన్నధాన్యం పండించిన రైతులకు మద్దతు ధరకు అదనంగా క్వింటాల్ కు 500 రూపాయలతో కలిపి రైతు ఖాతాలో జమ చేయడం జరిగింది అన్నారు. జనవరిలో రైతు భరోసా చెల్లిస్తామని తెలిపారు. రైతులకు భూమి పట్టాలలో జరిగిన సమస్యలపై ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాము అన్నారు. స్థానిక శాసన సభ్యులు విజయ రమణారావు రూ. 1000 కోట్ల నిధులు తీసుకొచ్చి పెద్దపల్లిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. అందులో ప్రధానమైన అంశాలు పెద్దపల్లి కి బైపాస్ రోడ్,ఆర్టీసీ బస్ డిపో,మహిళా పోలీస్ స్టేషన్,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్,ఎలిగేడు వ్యవసాయ మార్కెట్ మంజూరు,వలు అభివృద్ధి కార్యక్రమాలకు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ రాళ్ళ గుట్టలకు కూడా 21 కోట్ల రూపాయలను రైతుబంధు పేరా ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఘనత గత ప్రభుత్వానిదని, ప్రస్తుతం అలా లేకుండా వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యేక నిబంధనలు రూపొందించడం జరిగిందని,సాగు చేసే ప్రతి రైతుకు లబ్ధిచేకూర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి,పాలకవర్గ సభ్యులు,కొమ్ము కర్ణాకర్,సోమ చంద్రయ్య,మ్యడగోని శ్రీనివాస్,కొలిపాక కనకయ్య,వేగోలపు పెద్ద రాజేశం,పిట్టల కనకయ్య,యండీ గౌస్ మియా,గోపతి సదానందం,కొల్లూరి రామచంద్రం,తిప్పరపు ప్రభాకర్,మొగుసాల సరోత్తం రెడ్డి,ఎడ్ల మహేందర్,అల్లా సుమన్ రెడ్డి,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి,ప్రత్యేక శ్రేణి కార్యదర్శి దేవరాజ్ పృధ్వీరాజ్,కార్యదర్శి సతీష్ కుమార్,ఏడిఏ శ్రీనాథ్,సిబ్బంది,కమిషన్ ఏజెంట్లు,అడ్తి దారులు,ట్రేడర్స్ పాల్గొన్నారు.

## దేహదానంకు సింగరేణి జీఎం అంగీకారం..

**- సింగరేణి డే సందర్భంగా ప్రకటించిన జీఎం లలిత్ కుమార్**

**- సదాశయ ఫౌండేషన్ కు అంగీకార పత్రం అందజేత**

**- జీఎం స్ఫూర్తిదాయకమైన నిర్ణయంపై పలువురి ప్రశంసలు**



గోదావరిఖని, డిసెంబర్ 23: (ప్రజా కలం ప్రతినిధి) అన్ని దానాలోకెళ్ళ అవయవ దానం గొప్పదని రామగుండం సింగరేణి సంస్థ ఆర్జీ–1 జీఎం డి. లలిత్ కుమార్ అన్నారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామగుండం అర్జీ–1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ సోమవారం స్ఫూర్తిదాయకమైన నిర్ణయం తీసుకున్నారు. గోదావరిఖని జవహర్ నగర్ లోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సింగరేణి ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సదాశయ ఫౌండేషన్ స్టాల్ ను జీఎం సందర్శించారు. నేత్ర, అవయవ, శరీర దానంపై సదాశయ ఫౌండేషన్ ప్రతినిదులు చేస్తున్న కృషిని జీఎం అభినందించారు. సింగరేణిలో కూడా నేత్ర, అవయవ, శరీర దానాలపై మరింత అవగాహన కల్పించడానికి తనవంతు సహకారాన్ని అందిస్తామని అన్నారు. ఈ సంర్భంగా అప్పటికప్పుడే స్పందించిన జీఎం తన మరణానంతరం కూడా నేత్ర, అవయవ, శరీరాన్ని దానం చేస్తానని సంతకం చేసిన అంగీకారం పత్రాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టీ. శ్రవణ్ కుమార్ కు అందజేశారు. మరణించిన తర్వాత అవయవాలు, దేహం మట్టిలో, నిప్పులో కలిసిపోకుండా ఇతరులకు పునర్జన్మ కల్పించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జీఎం పిలుపునిచ్చారు. జీఎం తీసుకున్న స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిజీఎం కిరణ్ బాబు, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, ప్రతినిదులు రవీందర్, సుందర్, అన్నపూర్ణ, బోల్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీత చల్లా రవీందర్ రెడ్డిని సన్మానించిన సింగరేణి అధికారులు..



గోదావరి ఖని, డిసెంబర్ 23: (ప్రజా కలం ప్రతినిధి) ఇటీవల ధన్ బాద్ లో రెస్క్యూ సిల్వర్ జూబ్లి అవార్డు పొందిన చల్లా రవీందర్ రెడ్డిని సింగరేణి అధికారులు ఘనంగ సన్మానించారు. ఓసిపి 3 ప్రాజెక్ట్ రామగుండం రీజియన్ లోని ఓసిపి 3 గనిపైన రిలే ' ఏ ' మైనింగ్ స్టాప్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సింగరేణి రెస్క్యూ సర్వీసులో 25 సంవత్సరాలు పూర్తిచేసుకుని ధన్ భాద్ లో జరిగిన కార్యక్రమంలో రెస్క్యూ సిల్వర్ జూబ్లీ అవార్డు అందుకున్న సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ మధుసూదన్ రావు చల్లా రవీందర్ రెడ్డి ని శాలువాతో సోమవారం ఘనంగా సన్మానించినారు.

ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ మాట్లాడుతూ.. రెస్క్యూ సర్వీసులో 25 సంవత్సరాలు పూర్తిచేసుకుని డి జి ఎం ఎస్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం మన మైన్ కు గర్వకారణం అని అన్నారు. చల్ల రవీందర్ రెడ్డి సామాజిక సేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ మంచి గుర్తింపు పొందారని ఆయన సేవలు మన గనిలో కూడా ఉపయోగించాలని అన్నారు. ఈకార్యక్రమంలో గని మేనేజర్ భరత్ కుమార్, సేఫ్టీ ఆఫీసర్ పాపయ్య, అధికారులు రమేష్, ప్రసాద్, కృష్ణమూర్తి, వడ్నాల శ్రీనివాస్, యశ్వంత్ తో పాటు మైనింగ్ స్టాప్ నాయకులు మాదాసు రామ్మూర్తి , కొవ్వూరి వెంకటేష్, కలగూర శ్రీనివాస్, రామ్ టెంకి శంకర్, రాజేష్, బండ కృష్ణ, వినయ్, జావిద్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ**



మంగపేట డిసెంబర్ 23 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాపితో అన్నం పెట్టే అన్నదాతలకు 21 వేల కోట్ల రుణమాఫీ 500 బోనస్ దేశ చరిత్రలోనే సంచలనాత్మక విజయం సంక్రాంతి తర్వాత రైతు భరోసాతో రెట్టింపు సంబురం ఇది ముమ్మాటికీ రైతు పక్షపాత ప్రజా ప్రభుత్వం వ్యవసాయంలోనే సాయం ఉందని అలాంటి వ్యవసాయం చేసే ప్రతి రైతుకు జాతీయ రైతు దినోత్సవ శుభాకంక్షలు అని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ అన్నారు ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభు చేస్తున్న సేవలను గతంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలం నుండి రైతుల సంక్షేమానికి కృషి చేసిందని దాంట్లో భాగంగానే దేశంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి విధంగా రైతులకు రుణమాఫీ చేసి వారి రుణాన్ని తీర్చుకుందని, అలాగే సన్న రకాలు వేసిన ప్రతి రైతుకు మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలబడ్డామని, అంతేకాకుండా వచ్చే సంక్రాంతి నుండి గతంలో ఇబ్బడి ముబ్బడిగా ఇచ్చినటువంటి రైతుబంధు నిధులను పక్కదారి పట్టకుండా రైతు భరోసా పేరుతో పక్కగా ఇస్తున్నామని అన్నారు. రైతులకు నాణ్యమైన కరెంట్ ఇచ్చి వారికి బాసటగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందనిహాఅన్నారు.

## విద్యుదాఘాతంలో పూరి గుడిసె దగ్ధం



పెద్దపల్లి,డిసంబర్ 23:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) విద్యుదాఘాతంతో పూరి గుడిసె దగ్ధమైన ఘటన మండలం లోని బొంపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రాకారం బొంపల్లి గ్రామానికి చెందిన ఓల్లపు రాజమ్మ కూలి పనులు చేసుకుని బతుకుతుంది. సోమవారం ఉదయం రోజు లాగే కూలి పనికి వెళ్లింది. 9 గంటల ప్రాంతంలో పూరి గుడిసె నుంచి మొదట పొగలు రాగా,ఆ తరువాత ఒక్కసారిగా పెద్ద మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో పూరి గుడిసే పూర్తిగా దగ్ధమైంది. గుడిసెలో ఉన్న బట్టలు,మహిళా గ్రూపుల ద్వారా తీసుకున్న రూ. 1లక్ష 65 వేల నగదు,తులం బంగారం,పది తులాల వెండి,టీవి,బీరువా తోపాటు నిత్యవసర వస్తువులు బూడదయ్యాయి. కట్టుబట్టలతో బాధిత కుటుంబం బజారు పడిందంటూ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిమాపక శాఖకు సమాచార మందిచకా అగ్నిమాపక శాఖ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. ప్రతిరోజు కూలి పని చేసుకుంటేనే బతికే ఓల్లపు రాజమ్మ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలంటూ గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

## పోగొట్టుకున్న సెల్ మొబైల్ ఫోన్ ను అప్పగించిన పోలీసులు

**- వెల్గటూర్ ఎస్ఐ ఆర్ ఉమాసాగర్ ఆదేశాల మేరకు**



ఎండపల్లి, డిసెంబర్ 23 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెలగటూర్ మండలం కోటిలింగాల గ్రామంలో శ్రీ కోటేశ్వర స్వామి దర్శనం కొరకు కోటిలింగాలకు వచ్చిన వ్యక్తి కరీంనగర్ చింతకుంట గ్రామానికి చెందిన రాచకొండ రాజమల్లు కుటుంబ సమేతంగా శ్రీ కోటేశ్వర స్వామి దర్శనం కొరకు కోటిలింగాల ఆలయానికి రాగా అతని వాలెట్ మరియు ఫోను పోయింది వెంటనే అట్టి వ్యక్తి వెల్గటూర్ పోలీసు వారిని సంప్రదించగా బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ మహేందర్ మరియు హెూంగార్డ్ రాజేష్ వాలెట్ మరియు సెల్ మొబైల్ ఫోన్ ను వెతికి ఎస్సై ఆర్ ఉమాసాగర్ ఆదేశాల మేరకు చింతకుంట గ్రామానికి చెందిన రాచకొండ రాజమల్లు కు సెల్ మొబైల్ ఫోన్ వాలెట్ ను అప్పజెప్పడం జరిగిందని వెల్గటూరు పోలీసులు తెలిపారు.

## సీఎం కప్ క్రీడల్లో సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థులు

సుల్తానాబాద్,డిసెంబర్ 23:(ప్రజాకలం ప్రతినిధి)గ్రామ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ టేబుల్ టెన్నిస్,ఖో ఖో,కబడ్డీ,వాలీబాల్,బాక్సింగ్,అథ్లెటిక్స్,క్రీడా పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక,ఆరోగ్యానికి దోహదపడతాయని,క్రీడల వలన ఏకాగ్రత పెరుగుతుందని,విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించి పాఠశాలకు,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,ఇక్బాల్,శివ, సతీష్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతులను ఘనంగా సన్మానించిన లైన్స్ క్లబ్ రామగుండం "మగువ"



గోదావరిఖని, డిసెంబర్ 23: (ప్రజా కలం ప్రతినిధి) జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకుని సోమవారం పాలకుర్తి మండలం ఈసాతక్కపల్లి గ్రామం లో లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువ ప్రెసిడెంట్ లయన్ గాలి సునీత ఆధ్వర్యం లో ని పాలకుర్తి రైతులను సన్మానించారు, వారికి నుదుట తిలకం దిద్ది శాలువా, పూలతో సత్కరించి చిరు కానుకలను అందించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్ సోమారపు లావణ్య హాజరై వారిని ఉద్దేశిస్తూ మాటాడుతూ.. భారత దేశానికి రైతే రాజు అని, ఎండనక వాననకా తాను నమ్ముకున్న భూమి లో పంటపండిస్తూ, దేశానికి ప్రజలకు ఆహార%శీ% ధాన్యాలు పండిస్తూ దేశ పురగతిలో తోత్పడుతూ వుంటారని, రైతుల దగ్గర పండిన పంట, కూరగాయలు, పండ్లు బేరం ఆడకుండా వారికి లాభదాయకంగా ప్రతి ఒక్కరూ కొనాలని రైతులను వారి కష్టాని గుర్తించాలని, మనం అందరం రుణపడి ఉ ంటామని ఇలా వారిని సత్కరించోవడం చాలా అదృష్టం గా భావిస్తన్నమని తెలియచేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో లో లయన్ ప్రెసిడెంట్ గాలి సునీత, లయన్ సద్గుణ, లయన్ స్వరూప, రైతులు బాల్సాని మల్లేష్, గణేష్ సాయి, పన్నాల లక్ష్మణ్, రామస్వామి, బండి శ్రీనివాస్, తీగల కోమురయ్య, కడారి గట్టయ్య, పన్నాల సత్తయ్య, పన్నాల్ కిష్టయ్య, బంపల్లి సత్తయ్య సతీష్, రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖని జవహర్ లాల్ స్టేడియంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవాలు



గోదావరిఖని, డిసెంబర్ 23: (ప్రజా కలం ప్రతినిధి)సింగరేణి ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆర్జీ వన్ యాజమాన్యం ఏర్పాటు చేసిన సింగరేణి ఆవిర్భావ వేడుకలను ముఖ్య అతిథి రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ లు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గుర్తింపు సంఘం ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, ఏసిపి రమేశ్, అధికారుల సంఘం నాయకులు మల్లేశ్, స్థానిక కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్రీ ప్రకాశ్, సేవా సమితి అధ్యక్షురాలు అనితా లలిత్ కుమార్, అధికారులు కిరణ్ బాబు, సారంగపాణి, హన్మంతరావులు హాజరయ్యారు. వేడుకల ప్రారంభానికి ముందు, జ్యోతి ప్రజ్వలన చేసి, సింగరేణి ఆవిర్భావ దినోత్సవ కేక్ ను కట్ చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ప్రసంగించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## వ్యక్తి ఆత్మహత్య



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 23 (ప్రజా కలం ప్రతినిధి ) మండలంలోని రాజేశ్వరావుపేట గ్రామానికి చెందిన జంగిటి చిన్న నరసయ్య ఏ ఇచ్చన్న %ం/శీ% గుడ్డన్న,45 సం.లు, కులం-ముదిరాజ్ మరియు అదే గ్రామానికి చెందిన జంగిటి నవీన్ %ం/శీ% నర్సయ్య,32 సం.లు అనునతన్ని తీసుకొని షికారు వెట కోసమని మొన్నటి రోజున తేది:21.12.2024 రోజున రాత్రి అందాద 07:00 గ%శీ%. ల సమయంలో రాజేశ్వరవుపేట గ్రామ శివారులోనికి వెళ్ళగా షికారు వేట కోసమని జంగిటీ చిన్న నర్సయ్య ఫెన్సింగ్ తీగకు కరెంట్ షాక్ పెట్టగా అది తాకి నిన్నటి రోజున జంగిటీ నవీన్ %ం/శీ% నర్సయ్య మరణించగా దానికి భయపడి జంగిటీ చిన్న నర్సయ్య అను వ్యక్తి ఇంటికి రాకుండా భయంతో రాజేశ్వరావుపేట గ్రామ శివారులో తన పొలం దగ్గర గల సంగా గంగారాం పొలం లోని మామిడి చెట్టుకి ఉరివేసుకొని మరణించినాడు అని అతని భార్య అయిన జంగిటీ పుష్ప ఫిర్యాదు ఇవ్వగా ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి సంఘటన స్థలాన్నీ పరిశీలించారు. అని తెలిపారు

## సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రారంభించిన అర్జీ -1 జిఎం. లలిత్ కుమార్..

గోదావరిఖని, డిసెంబర్ 23: (ప్రజా కలం ప్రతినిధి) ఆర్జీవన్ ఏరియా సింగరేణి 136వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిఎం లలిత్ కుమార్ ప్రారంభించారు.



సోమవారం ఆర్ జీవన్ జీఎం కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంకి చేరుకుని పథకావిష్కరణ చేసిన అనంతరం స్టాల్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కార్మికులతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. సింగరేణిలో కొత్త శకం ప్రారంభమవుతుంది అని సింగరేణిలో మహిళ కార్మికులతో పాటు అన్ని విభాగాలలో సూపర్వైజర్లు అధికారులు ఇంజనీర్లు రానున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి నాయకులు మడ్డి ఎల్లయ్య, ఆరేల్లి పోశం కవ్వంపల్లి స్వామి, డీజీఎం పర్సనల్ ఆఫీసర్ కిరణ్ బాబు, ఓసిపి 5 పిఓ చంద్రశేఖర్ సింగరేణి సిఎంఓఎ ఐ వైస్ ప్రెసిడెంట్ పొనుగోటి శ్రీనివాస్ తోపాటు అధికారులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకశిల కాన్సెప్ట్ స్కూల్‌లో క్రిస్మస వేడుకలు..

హనుమకొండ డిసెంబర్ 23 ప్రజా కలం ప్రతినిధి


హన్మకొండ రెడ్డి కాలనీ లోని ఏకశిల కాన్సెప్ట్ పాఠశాలలో సోమవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ప్రాథమిక స్థాయి విద్యార్థులు, ఉపాధ్యాయులు సంయుక్తంగా క్రీస్తు పుట్టిన ప్రదేశంగా గడ్డితో పాకను నిర్మించి పాకలో ఏసుక్రీస్తు ప్రతిమను పెట్టి చుట్టూరా ఆకులు,కొమ్మలు, బెలూన్లతో రంగురంగుల పూలతో అందంగా అలంకరించి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు నేటితరానికి నిత్య అనుసరణీయమని అన్నారు. క్రిస్మస్ క్రైస్తవుల పండుగ అయినప్పటికి అన్నీ



మతాల వారు సమానంగా గౌరవించాలని సోదర భావంతో కలిసి మెలిసి వుండాలన్నారు. ఇలాంటి విశిష్టతను విద్యార్థులకు తెలియచేయడానికి పాఠశాలలో అన్ని మతాల పండుగలను నిర్వహించుకునేలా వారిని ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వప్న రెడ్డి,ఉపాధ్యాయులు శోభ,పావని, సుమాంజలి,హరిత,విద్యార్థులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్లు దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులు అరెస్టు.. రిమాండ్ కు తరలింపు..



పాలేరు డిసెంబర్ 23 (ప్రజా కలం న్యూస్ )

కూసుమంచి మండల కేంద్రంలోని సోమవారం వరుస ట్రాక్టర్ల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు , నిందితుల నుండి ట్రక్కులను కొనుగోలు చేస్తున్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించారు.. సీఐ సంజీవ్ కుమార్ విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కూసుమంచి మండల శివారులో ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా రెండు ట్రాక్టర్లు వేసుకొని వస్తున్న ముగ్గురు వ్యక్తులను ఆపి తనిఖీ చేస్తుండగా సరైన పత్రాలు లేకపోగా పొంతనలేని సమాధానాలు చెప్పడంతో అనుమానం వచ్చి విచారించగా , విచారణలో ట్రాక్టర్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ముగ్గురు నిందితులు ఒప్పుకున్నారు.. వీరు కూసుమంచి , నేలకొండపల్లి ,ఖమ్మం రూరల్ ,సూర్యాపేట జిల్లా గరిడే పల్లి మండలాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారనీ తెలిపారు. వీరి నుండి రెండు ట్రాక్టర్ ఇంజన్లు ,7 ట్రాక్టర్ ట్రక్కులు స్వాధీనం చేసుకున్నారు. దొంగతనం చేసిన తరువాత ట్రాక్టర్ ట్రక్కులను మండలంలోని చేగోమ్మ గ్రామానికి చెందిన బొల్లం సైదులు ,నెలపట్ల గ్రామానికి చెందిన నూకల చిన్న సైదులు కు అమ్ముతున్నట్లు తెలిపారు..

ప్రతి ట్రక్కుకు 60 వేల రూపాయల అమ్మినట్లు తెలిపారని సీఐ సంజీవ్ కుమార్ తెలిపారు. నిందితులు నూకా వీరబాబు ,దాసరి నాగరాజు ,దేవర శ్రీధర్ , నూకల చిన్న సైదులు ,బోల్లం సైదులు లపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. నిందితులను పట్టుకోవడంతో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ నాగరాజు , హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు ,కానిస్టేబుల్ శ్రీశైలం ,రాంబాబు ,రమేష్ లను సీఐ సంజీవ్ కుమార్ అభినందించారు.

## గణిత ఉపాధ్యాయులు దేశ సంపదకు మూలం

### ఘనంగా బచ్ పన్ స్కూల్లో జాతీయ గణిత దినోత్సవం

### గణితమంటే సమస్యకాదు..సాధననే విషయాన్ని విద్యార్థులు గ్రహించాలి

### బచ్ పన్ స్కూల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్వేతప్రశాంతి

వికారాబాద్ డిసెంబర్ 23(ప్రజాకలం ప్రతినిధి:)

ఉపాధ్యాయుల బోధనతోనే ప్రపంచంలోనే మేధావి వర్గం పాలిస్తుందని,గణిత శాస్త్ర ఉపాధ్యాయులే దేశ సంపదకు మూలమని ప్రిన్సిపల్ శ్వేతప్రశాంతి అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బచ్ పన్ పాఠశాలలో ఘనంగా జాతీయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జామెంట్రీ పార్క్, ఫ్రాక్షన్స్, మ్యాజిక్ బోర్డ్,మెమొరీ గేమ్స్, మ్యాప్ స్టాల్, ఎల్ సి ఎం, 9 టేబుల్ విత్ ఫింగర్స్, ప్రైమ్ నంబర్ గేమ్ వంటి విభిన్న కాన్సెప్ట్ లతో విద్యార్థులు నిర్వహించిన గణిత ప్రదర్శన ఆకట్టుకుందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ సేవలు ఎంతో అమోఘమైనవని అన్నారు. నేడు మనం అందరం గణిత శాస్త్ర పితామహుడు పిలుచుకునే శ్రీనివాస రామానుజన్ తన చిన్నతనం నుండి గణితశాస్త్రం పట్ల ఎక్కువ మక్కువ ఏర్పర్చుకొని అతడు గణిత శాస్త్రంలో



సాధించిన అద్భుతమైన విషయాలను గురించి పాఠశాల విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఇదే తరహాలో విద్యార్థులు కూడా తమ సబ్జెక్టులపై దృష్టి సారించి మంచి స్థాయికి ఎదిగేందుకు ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలని కోరారు. గణితం అంటే సమస్యకాదు..సాధన అనే విషయాన్ని విద్యార్థులు గ్రహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## బచ్చోడు గ్రామంలో ప్రతి బుధవారం వారంతపు సంత (అంగడి )నిర్వహించాలి



పాలేరు డిసెంబర్ 23( ప్రజా కాలం న్యూస్)

తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సోమవారం ప్రజా పరిషత్ కార్యాలయం ప్రజావాణి కార్యక్రమంలో బచ్చోడు గ్రామం చుట్టూ పది గ్రామాలకు సెంటర్ గా ఉన్నందున గ్రామ అభివృద్ధి కోసం వారంతపు సంత అంగడి నిర్వహించాలని మండల రెవెన్యూ అధికారి పివి రామకృష్ణ గారికి, మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారికి సిలార్ సాహెబ్ కి, బచ్చోడు గ్రామపంచాయతీ కార్యదర్శి నిఖిల్,కి వినతిపత్రం ఇవ్వటం జరిగినది. మండల అధికారులు వెంటనే స్పందించి బచ్చోడు గ్రామంలో ప్రతి బుధవారం సంత నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. సంతకు వచ్చే వ్యాపారులు కు అన్ని విధాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. నూతన సంవత్సరం 2025 జనవరి 1 తారీఖున బుధవారం నాడు బచ్చోడు గ్రామంలో సంతను ప్రారంభిస్తామని అన్నారు. ఈ సంతలో కూరగాయలు, పశువులు, మేకలు, గొర్రెలు, చేపలు, బట్టల దుకాణాలు ఇతర వ్యాపారాలు జరుగుతాయని ప్రజలందరూ బచ్చోడు గ్రామంలో జరిగే సంతకు ప్రజలు విరివిగా రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు. సిపిఎం నాయకులు తాటికొండ అనంత చారి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జక్కుల యాదగిరి, సిపిఎంఎల్ మాస్ లైన్ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, రజిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

పాలేరు డిసెంబర్ 23( ప్రజా కలం న్యూస్)

ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని సోమవారం అరెకోడు గ్రమస్తురాలు కీర్తిశేషులు శ్రీమతి అబ్బోజు.జయమ్మ, దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.వారితో పాటు ఖమ్మం రూరల్ మండల నాయకులు మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రసాద్,బాబు,ఉపేందర్,రమేష్,శేష్ రెడ్డి,కిక్కు.రాజు,ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు



నాగమణి,గోవిందమ్మ, పార్టీ కార్యకర్తల, అభిమానులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### సరికొండ వీరంరాజు గారి జ్ఞాపకార్థం

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణి..

తల్లాడ డిసెంబర్ 23 (ప్రజా కలం న్యూస్ ):

తల్లాడ మట్టమ్మ హెూటల్ నిర్వాహకులు స్వర్గీయ సరికొండ వీరంరాజు జ్ఞాపకార్థం వారి మనవడు సరికొండ అప్పలరాజు, లక్ష్మీ పద్మావతి దంపతుల కుమారుడు లోకేష్ రాజు సోమవారం తల్లాడలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా తల్లాడలోని క్రీస్తు సంఘం చర్చిలో నిరుపేదలకు వీటిని







అందించారు. ఈ సందర్భంగా లోకేష్ రాజు మాట్లాడుతూ తన తాత జ్ఞాపకార్థం పేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం పేదలను గుర్తించి ఇవ్వటం జరుగుతుందని, అలాగే ఈ ఏడాది కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వృద్ధులకు, వితంతువులకు, అనాధలకు సుమారు 50 మందికి పైగా దుప్పట్లో అందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఇశ్రాయేలు, సంఘస్తులు పాల్గొన్నారు.

## పీవీ నరసింహారావు సేవలు మరువలేనివి



మధిర డిసెంబర్ 23( ప్రజా కలం న్యూస్) మధిర నియోజకవర్గం్ంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా పివీ వర్ధంతి వేడుకలు మాజీ ప్రధాని పివి నరసింహారావు వర్ధంతి వేడుకలు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పట్టణ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా చావా వేణు పాల్గొని పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దారా బాలరాజు పాటి బండ్ల సత్యంబాబు బొమ్మ కంటి హరిబాబు మువ్వా వెంకయ్య బాబు సూర్య దేవర కోటేశ్వరరావు ఎర్రగుంట లక్ష్మీ రమేష్, షేక్ జహంగీర్ బిట్రా ఉద్దండయ్య బొబ్బిళ్ళపాటి బాబురావు తలుపుల వెంకటేశ్వర్లు మాగం ప్రసాద్ రమణా నాయక్ మోదుగు బాబు బండారు నరసింహారావు షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

### పసురా గ్రూప్ ఆఫ్ చైర్మన్ పబ్బతి రవి ఆర్థిక సహకారం పారిశుధ్య కార్మికులకు

## క్రిస్మస్ కానుకగా దుస్తులు పంపిణీ



మధిర డిసెంబర్ 23( ప్రజాకలం న్యూస్) మధిర సురా గ్రూప్ యజమాన్యం సేవలు అభినందనీయంమున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత సీనియర్ కాంగ్రెస్ నాయకులు మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావుపసురా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ పబ్బతి రవికుమార్ సహకారంతో మధిర మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న 100 మంది పారిశుద్ధ్య కార్మికులకు సిబ్బందికి క్రిస్మస్ సందర్భంగా దుస్తులు అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పబ్బతి రవికుమార్ మిత్రుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు చైర్ పర్సన్ మొండితోక లత హాజరై దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లతా జయాకర్ మాట్లాడుతూ పసుర గ్రూప్ ఆఫ్ యాజమాన్యం మధిరలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, కరోనా సమయంలో ఎంతో మందికి సాయం చేశారని వారి సేవలను కొనియాడారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా కార్మికులకు ఉచితంగా దుస్తుల పంపిణీ చేసిన పసురా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత వెంకట్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మీ రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు

## నివాళులర్పించిన నారపోగు వెంకట్..

### తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు హాజరు..

తల్లాడ డిసెంబర్ 23 (ప్రజాకలం న్యూస్ ): భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావుకు రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారపోగు వెంకట్ నివాళులు అర్పించారు. సోమవారం హైదరాబాదులోని పివి ఘాటు వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయనతోపాటు తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, శీలం కోటారెడ్డి, ఎర్రి నరసింహారావు, బానోతు నరసింహారావు నివాళులు అర్పించారు. అనంతరం వెంకట్ మాట్లాడుతూ పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా దేశానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని, ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకెళ్లాలని కోరారు.



## అన్నం పెట్టే రైతులకు అండగా ఉండాలి

### మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి



వికారాబాద్ డిసెంబర్ 23(ప్రజాకలం ప్రతినిధి :) మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కిసాన్ సెల్ అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి"జాతీయ రైతు దినోత్సవం" నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదివేళ్ళు మట్టిలోకి వెళితే మన అయిదు వేళ్ళు నోటిలోకి వెళ్తాయి.అలాంటి దేశానికి అన్నం పెట్టే రైతులను ఘనంగా సన్మానించి రైతులందరికీ శుభాకాంక్షలు తెలియజేయజేశారు.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు మధుసుదన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకటట్ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ,శివ ప్రసాద్, జనరల్ సెక్రటరీ ఎగ్బాల్ ఇక్బాల్,మాజీ సర్పంచ్ వడ్డె రాములు,కిసాన్ సెల్ అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్,సీనియర్ నాయకులు తలారి రాజు, అశోక్, యాదయ్య,శామయ్య, ప్రభాకర్, సంగమేష్, సురేష్ గౌడ్,రాములు, గోపాల్, శివరాజ్,బుచ్చయ్య,ఎన్ ఎస్ యూ ఐ ప్రెసిడెంట్ టిప్పు సుల్తాన్, భుజంగం, రాజశేఖర్,మాణిక్యం,బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు

### రేపు.. ఖమ్మంలో నిర్వహించే కాంగ్రెస్ ర్యాలీకి

## పార్టీ నాయకులకు, శ్రేణులకు ఆహ్వానం

### - ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పిలుపు



ఖమ్మం డిసెంబర్ 23( ప్రజా కలం న్యూస్ ) ఖమ్మం నగరంలోని సోమవారంభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై ఇటీవల పార్లమెంట్ లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా.. కాంగ్రెస్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, శ్రేణులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ జిల్లా కార్యాలయం ( సంజీవరెడ్డి భవన్) నుంచి జెడ్పీ సెంటర్ వరకు జరిగే నిరసన ర్యాలీకి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాల్సిందిగా కోరారు. అనంతరం నూతన కలెక్టరేట్ లో వినతిపత్రం సమర్పించే.. కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిదిగా కోరారు. ఈ మేరకు ఎంపీ రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం ఓ ప్రకటన వెలువడింది.

## నారెగూడ లో ఘనంగా మైసమ్మ, ఊరడమ్మా భోనాలు





వికారాబాద్ డిసెంబర్ 23(ప్రజాకలం ప్రతినిధి ): గ్రామ దేవతల అమ్మవారి జాతరలతో గ్రామం భక్తిశ్రద్ధలతో మారుమ్రోగింది. మండల పరిధిలోని నారెగూడ గ్రామంలో ఇటీవల నిర్మించిన మైసమ్మ,ఈదమ్మ దేవాలయాల ప్రారంభోత్సవంలో గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. జాతర కార్యక్రమంలో భాగంగా సోమవారం బోనాల ఊరేగింపు ఊరడమ్మ, మైసమ్మలకు బోనాల జాతర నిర్వహించారు.మహిళలు బోనాలతో ఊరేగింపుగా బయల్దేరారు.ముందు కళాకారిణి జోగిని శామాల బోనం ఎత్తుకోగా వెనక గ్రామ ఆడపడుచులు బోనాలతో డప్పు వాయిద్యాల మధ్య ఆలయానికి వచ్చారు.బోనం ఎత్తుకొని జోగిని శామాల చేసిన నృత్యం అందరిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పర్మయ్య,తిరుపతి రెడ్డి,గ్రామ పెద్దలు రఘునందరెడ్డి,నాగిరెడ్డి, మైపాల్ రెడ్డి, అనంతయ్య,హన్మయ్య, శివరాజ్, శేఖర్ రెడ్డి, గోపాల్, బాలరాజ్, దేవకుమార్, రాజు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపికి కార్యకర్తలే బలం: ఎస్.మల్లారెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

బిజెపికి కార్యకర్తలే బలమని మేడ్చల్ జిల్లా బిజెపి కన్వీనర్ ఎస్.మల్లారెడ్డి పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కి సంబంధించి సోమవారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అధ్యక్షతన, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత ఆధ్వర్యంలో క్రియాశీల మరియు బూత్ కమిటీల ఏర్పాటుకై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కన్వీనర్ అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ... ప్రతి కార్యకర్త క్రియాశీల సభ్యత్వం చేసుకుని బూత్ కమిటీలు త్వరగా పూర్తి చేయాలని, రాబోయే రోజులలో బ్రహ్మాండమైన భవిష్యత్తు కార్యకర్తలేదే అని హితవు పలికారు. కావున రెండు రోజులలో డివిజన్లోని బూత్ కమిటీలు పూర్తి చేయమని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా బిజెపికి ఆదరణ పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు పత్తి రఘుపతి, ఓపిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మురళి, నాయకులు జగదీష్, గోపాలకృష్ణ, ఆనంద్, లక్ష్మణ్ గౌడ్, ప్రభాకర్, రాజు, నవీన్, వీరాచారి, శ్రీను, రాజు, రమాదేవి, శారద మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఖండిస్తూ వెంటనే రాజీనామా చేయాలి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలపై ఖండిస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ... అంబేద్కర్‌ను కించపరిచేలా దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన అమిత్ షా చేసిన వ్యాఖ్యలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించబోదన్నారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మతోన్మాద మంత్రికి బుద్ధి ప్రసాదించాలని వారు ఎద్దేవా చేశారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డా ఎం అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి, కోలన్ రాజశేఖర్ రెడ్డి, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాలక్రిష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, గణేష్, పండరిరావు, ఎండి లాయక్, సంతోష్ ముదిరాజ్, ఇరుగు రాధాక్రిష్ణ, జెస్సీపాల్, ప్రేమ్ సాగర్, శ్రీశైలం యాదవ్, పుల్లెం రాజు, సంపంగి వెంకటేష్, షఫీ, భాస్కర్ రెడ్డి, రాజు చారి, పద్మ రావు, శ్రీనివాస్ గుప్తా, సురేందర్ రెడ్డి, అజయ్, గఫ్ఫార్, రవీందర్ నాయక్, అజిమ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత: విశాల్



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని యువ నేస్తం ఫౌండేషన్స్ అధ్యక్షులు కెపి.విశాల్ గౌడ్ పేర్కొన్నారు. సోమ వారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ రామాంజ నేయ యువజన సంఘం, శ్రీ అన్నపూర్ణ అన్నదాన నిధి వార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వేణుగోపాల స్వామి పుష్కరిణి (కోనేరు) పునరుద్ధరణ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి.విశాల్ గౌడ్ నిర్వహించారు. ఈసందర్భంగా విశాల్ మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం చాలా పురాతన మైందన్నారు.

సుమారు 150 సంవత్సరాల క్రితం ఠాకూర్ రాజేందర్ సింగ్ పూర్వీకులచే నిర్మించబడిందన్నారు. జీవనది ఫౌండేషన్ వారు ఈకార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు, గతంలో ఎలాగైతే వారు హైదరాబాదును, ఇతర జిల్లాలను, తెలంగాణ రాష్ట్రం, ఆంధ్ర రాష్ట్రం, అన్ని ప్రాంతాలలో ఉన్న జీవ నదులను, ఆలయాలకు సంబంధించిన పుష్కరిణిలు (కోనేరులు) కానివ్వండి, ఇలాంటి వాటన్నిటికీ వారు ముందుకొచ్చి సహకారం అందిస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశారు.

ఈరోజు మొదలుపెట్టిన పుష్కరిణి ( కోనేరు) పునరుద్ధరణ కార్యక్రమాన్ని, వచ్చే వైకుంఠ ఏకాదశికి ఆవిష్కరించు కుందామన్నారు. ఈకార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి ప్రధాన అర్చకులు శ్రీ తిరుమల మధుసూదనాచార్యులు, శ్రీ ఆచార్య తిరుమల కృష్ణ చైతన్య, శ్రీ తిరుమల రామానుజాచార్యులు, జీవనది ఫౌండేషన్స్ వ్యవస్థాపకురాలు లక్ష్మీ దుర్గ, జాతీయ అధ్యక్షురాలు మంజులా రాణి, కుత్బుల్లాపూర్ గ్రామస్తులు బూడిద రఘు రాములగౌడ్, నార్ల కంటి శ్యామ్ కుర్మా, జిట్టా రామేశ్వర్ రెడ్డి, ఎల్లమొల్ల సుధాకర్ గౌడ్, ఠాకూర్ వీరేందర్ సింగ్, ఠాకూర్ విజయేందర్ సింగ్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్, కుంట వేణు, గుడ్డి శ్రీనివాస్, ఊరడి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అభయహస్తం.. నిరుపేదలకు అపన్నహస్తం

### -ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### -బండకుంట తండాను సందర్శించిన వైనం

(నందిగామ డిసెంబర్ 23 ప్రజా కలం ప్రతినిధి )

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయాస్తం పథకంలో భాగంగా సోమవారం నందిగామ మండలం బండగుంట తండాలోఎమ్మెల్యే వీర్లపల్లి



శంకర్ సోమవారం మధ్యాహ్నం తండాలోని నాను ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వమని, గిరిజన సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఇల్లు లేని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను విడతల వారీగా అమలు చేయడమే సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ తేజసింగ్, పంచాయతి కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ,చంద్రపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, నాయకులు జే సుదర్శన్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ చాకలి నరసింహులు,తడకల జంగయ్య , బాలరాజు, కే శ్రీను నాయక్, పీరియా,లింగం, బద్రు, బాలు, గోదా,రత్నమ్మ,జంకు,తులసి, లక్ష్మి తదితరులు ఉన్నారు.

## అమిత్ షాను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలి

వలిగొండ డిసెంబర్ 23 ప్రజాకలం:

రాజ్యసభలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని,దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పైళ్ళ గణపతి రెడ్డిలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలో



ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద అంబేద్కర్ చిత్రపటాలను ప్రదర్శిస్తూ అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పై ప్రమాణం చేసి రాజ్యాంగ ప్రకారం ఎన్నికల్లో గెలిచి అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అహంకారానికి నిదర్శనమన్నారు.ఇలాంటి వ్యక్తి మంత్రి పదవిలో అనర్హుడని వెంటనే భర్త చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి వెనుకాల ఉన్న ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని అనేక సార్లు అవమానపరిచారని,ఇలాగే పునరావృత్తమైతే కేంద్ర ప్రభుత్వం గద్దదిగక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మొగిలిపాక గోపాల్,మెరుగు వెంకటేశం, వాకిటి వెంకటరెడ్డి,దొడ్డి బిక్షపతి,కొండె కిష్టయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు స్వామి, వేముల లక్ష్మయ్య,మహేశ్వర నరేందర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేత

### ముఖ్య అతిథిగా పాల్గొన్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్

అడ్డగూడూర్ డిసెంబర్ 23 (ప్రజా కలం ప్రతినిధి)

అడ్డగూడూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసులో కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్. అడ్డగూడూర్ ఆజీంపేట గట్టుసింగారం వెల్దేవి చౌలరామారం చిర్రగూడూర్ డి రేపాక ధర్మారం గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధి దారులకు 20,02,320 రూపాయల చెక్కులను అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే ఆయన



కానుండి ఇప్పటివరకు ఏడు కోట్ల 14 లక్షల 33 వేల కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసినట్లుగా ప్రస్తావించారు అదేవిధంగా సింగిల్ విండో నూతన భవనానికి త్వరలో శంకుస్థాపన చేస్తున్నట్లు తెలియజేశారు. మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు పక్కాభవనాల నిర్మించబోతున్నట్లు తెలిపారు ఇందిరమ్మ ఇండ్లు ,ఇండ్లు లేని వారిని మాత్రం ఎంపిక చేయడం జరుగుతుందని దీనిలో ఎలాంటి రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు. అదేవిధంగా చౌల రామారం నుండి జానకిపురం వరకు రోడ్డు గురించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు త్వరలో ఆ రోడ్డు పూర్తవుతుందని హామీ ఇచ్చారు. డి రేపాక గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుతో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పోలెబోయిన లింగయ్య యాదవ్, పి ఎస్ సి ఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, డిసిసి కార్యదర్శి మాజీ సర్పంచ్ నిమ్మనగోటి జోజి, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, ఎమ్మార్వో శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, ఎంపీఓ ప్రేమలత ,సింగిల్ విండో వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, మోత్కూర్ మార్కెట్ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్ ,చిత్తలూరు సోమయ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలెంల సైదులు, సురేష్, మందుల సోమన్న, నరేష్, మహేందర్, జనార్ధన్, జీవన్, అనంతుల దేవంజి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటి ఇంటికి నల్ల నీరు అందించిన మాజీ సీఎం కేసీఆర్

## ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజల్ని తప్పు తోవ పట్టిస్తున్న రేవంత్ సర్కార్





- రిజర్వాయర్లను పరిశీలించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి

మహేశ్వరం, డిసెంబర్ 23, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలో బడంగ్పేట్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిమితిలో నిర్మితమైన మూడు రిజర్వాయర్లను మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచినీటి కష్టాలు తొలగించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఇళ్లకు మంచినీరు ఇచ్చేంతవరకు ఓటు అడగనని ఆనాడు మాట్లాడిన కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకుని ప్రతి ఇంటికి నల్ల నీరు అందించడం జరిగిందని సబితా ఇంద్రారెడ్డి గుర్తు చేశారు. ఈరోజు రాష్ట్రంలో ఏం జరుగుతుంది అది ప్రజలే నిర్ణయించాలని ఎలాంటి అవగాహన లేకుండా ఏ రంగం పైన సరైన అవగాహన లేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని హస్తవ్యస్తంగా చేస్తున్నారని సబితా ఇంద్రారెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాలనీవాసులు మరియు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్త్ సిటీలో భూ నిర్వాసితులకు పట్టాలు ఇస్తాం

## గ్రీన్ పార్మాసిటీలో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

## తుక్కుగూడ కార్యాలయంలో మీరాన్ పేట రైతులతో భేటీ అయినా

## మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, డిసెంబర్ 23, (ప్రజా కలం)





ఫార్మాసిటీలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.

సోమవారం నాడు కుందుకూరు మండలం మీరాన్ పేట గ్రామానికి చెందిన దాదాపు 100 మంది రైతులు కే ఎల్ ఆర్ ను కలిశారు. 112 సర్వేనంబర్ లో 844 ఎకరాల భూమిని టి జి ఐ ఐ సి తీసుకుని 86 ఎకరాలకు ఇంకా పరిహారం ఇవ్వలేదని బాధితులు వాపోయారు. దీనిపై కిచ్చెన్న మాట్లాడుతూ అసైన్డ్ భూములు కోల్పోయిన బడుగు, బలహీన వర్గాలకు ప్లాట్ల సర్టిఫికేట్లు, నష్టపరిహారం ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా కర్షకులందరికీ పరిహారం, ప్లాట్లు వీలైనంత త్వరగా ఇప్పిస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొక్క జంగారెడ్డి, కృష్ణానాయక్, ఏనుగు జంగారెడ్డి, అందుగుల సత్యనారాయణ, కంబాలపల్లి మథన్ పాల్ రెడ్డి, దేరంగుల నర్సింహా, బోద బాల్ రాజ్, పీ.శంకర్, జంగయ్య, డి.విష్ణు సహా పలువురు కాంగ్రెస్, రైతు నాయకులు పాల్గొన్నారు.

# సమాజానికి పాస్టర్లు దిక్సూచి కావాలి





- కులం, మతం కాదు- మనుషులంతా ఒక్కటే
- ఫ్రీ క్రిస్మస్ వేడుకలతో కిటకిటలాడిన తక్కుగూడ కార్యాలయం
- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, డిసెంబర్ 23,(ప్రజా కలం)



మంచి ఆలోచన, ధృకృథం (పాజిటివ్) అందరిలో అలవాడినప్పుడే అనుకున్న లక్ష్యం, గమ్యం చేరే అవకాశం ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. సమాజాన్ని మంచి మార్గంలో నడిపించేందుకు పాస్టర్లు కృషి చేస్తున్నారని కేఎల్ఆర్ కొనియాడారు. కులం, మతం వ్యక్తిగతం అందరం మనుషులం కలిసి మెలిసి జీవించాలని పిలుపునిచ్చారు.

క్రిస్టియన్ సంబరాల్లాగే ముస్లిం, హిందూ పండుగలను తుక్కుగూడ ఇంటి ఆవరణ (కాంగ్రెస్ కార్యాలయం)లో జరుపుతానని హామీ ఇచ్చారు. మహేశ్వరం నియోజకవర్గానికి సేవ చేసేందుకు వచ్చాను. కాబట్టే ఓడినా ఐదేళ్లపాటు అందరికీ అందుబాటులో ఉండి సమస్యలు తీర్చుతానని కిచ్చెన్నగారు తెలిపారు.

రెసిడెన్సియల్ హాస్టల్స్ లో ఇప్పటికే లక్షమంది పిల్లలకు లీడ్ ఇండియా ప్రోగ్రాం ద్వారా ట్రైనింగ్ ఇచ్చామని గుర్తు చేశారు లక్ష్మారెడ్డి గొప్ప కలలు కనాలి వాటిని సాకారం చేసుకునే దిశగా ఆలోచన చేస్తే గొప్ప వ్యక్తులుగా తయారు అవుతారని చిన్నారులకు సూచించారు. క్రిస్మస్ వేడుకల అనంతరం అందరితో కలిసి విందు ఆరగించారు. చిన్నారులతో సరదాగా కాసేపు మాట్లాడిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి క్రిస్మస్ వేడుకలకు వచ్చిన అతిథులతో ఫోటోలు దిగారు. అంతకు ముందు యువతీయువకులు ఆట– పాటలతో వేదికపై అలరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకులు ఒత్తుల రఘుపతి, ఇజ్రాయిల్, సాయిల్, సమత, అరుణజ్యోతి సహా పాస్టర్లు, సేవకులు, కాంగ్రెస్ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# తుమ్మలూరు ఆర్ అండ్ బి రోడ్డు పనులను పరిశీలించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





మహేశ్వరం, డిసెంబర్ 23, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం, మహేశ్వరం మండలం తుమ్మలూరు గేటు నుండి మహేశ్వరం వరకు ఆర్ అండ్ బి రోడ్డు పనులను గత ప్రభుత్వం ద్వారా సుమారు 14 కోట్ల రూపాయలు మంజూరు చేయించి ఎన్నికల కంటే ముందే రోడ్డు విస్తరణ పనులను ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనివార్యకారనాల వల్ల విస్తరణ పనులు పూర్తిగా అటకెక్కడంతో తుమ్మతురు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నరని తెలిసి సబితా ఇంద్రారెడ్డి గరే చొరవతీసుకొని అధికారులను కాంట్రాక్టర్లను వత్తిడి చేయడంతో 8 నెలలక్రితం కొంత మేర దాదాపు 30% పనులు చెయ్యడం జరిగింది. సంవత్సరాలు గడుస్తున్నా మిగితా 70% పనులు ఇప్పటికి మొదలు పెట్టక పోవడంతో ఈరోజు రోడ్డు పనులను ఎంతవరకు జరిగింది పరిశీలించి ఆర్ అండ్ బి, రోడ్డు కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమీక్షలో త్వరగా పనులు పూర్తిచేయాలని గట్టిగా చెప్పారు, అలాగే రోడ్డు ఎత్తు పెరగడంతో మోహబ్బాత్ నగర్ కు వెళ్లే రోడ్డు ప్రమాదకరంగా మారిందని అక్కడ 60 ఫీట్ల దూరంనుండి ర్యాంపు తీసుకోవాలని సూచించారు. మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి సానుకూలంగా స్పందించిన ఆర్ అండ్ బి కాంట్రాక్టర్లు వారంలో పనులు మొదలు పెడతామని త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తామన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీవీ ఘాట్ లో వారికి నివాళులు అర్పించిన

## బడంగ్పేట్ నగర బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మంగు రాఘవరావు





మహేశ్వరం, డిసెంబర్ 23,(ప్రజా కలం)

బహుభాషా కోవిదులు అపరచానుక్యులు ఆర్థిక సంస్కరణల రూపకర్త బ్రాహ్మణ ముద్దుబిడ్డ మాజీ ప్రధానమంత్రి దివంగత పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీవీ ఘాట్ లో బడంగ్పేట్ నగర బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మంగు రాఘవరావు, ఉపాధ్యక్షులు మంత్రాల శ్రీరామమూర్తి, కార్యవర్గ సభ్యులు సిరిపురం నరేందర్, జనగాం ఉమా శంకర్ రావు పివి కి నివాళులు అర్పించారు. రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి, బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పివి మనవళ్లు పి వి సుభాష్ వారితోపాటు బ్రాహ్మణ పెద్దలు బండారు రాంప్రసాద్ రావు, జే వి ఎల్ నరసింహారావు, వేముల లక్ష్మణరావు గారు భరత్, జయశ్రీ, యజ్ఞం పవన్ కుమార్ శర్మ, శ్రీమతి శైలజ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజేశ్వర శర్మ తదితర బ్రాహ్మణ పెద్దలు పాల్గొన్నారు.

# అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలి





- హాస్పిటల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి
- ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ పి వై ఎల్
- బాలాపూర్ ఏరియా నాయకులు సర్వే

మహేశ్వరం, డిసెంబర్ 23, (ప్రజా కలం)

ప్రభుత్వ హాస్పిటల్, లెనిన్ నగర్, యూపీఎస్సీ ఏరియా దవఖాన లో సమస్యలు తెలుసుకోవడానికి ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ పి వై ఎల్ బాలాపూర్ ఏరియా నాయకులు సర్వే నిర్వహించారు.

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లెనిన్ నగర్ (మీర్పేట్)బాలాపూర్ ఓ పి సమయం ఉదయం 09:00గం.ల నుండి మధ్యాహ్నం 12:00గం.ల వరకు ఉంటుంది. హాస్పిటల్ సిబ్బంది సాయంత్రం 4 గంటల వరకు. డాక్టర్స్ సరూర్నగర్ ఏరియా హాస్పిటల్ నుండి డిప్టేషన్ లో పనిచేస్తున్నారు. హాస్పిటల్లో ఖాళీ పోస్టులు, హెచ్ఈఓ, సి హెచ్ ఓ, మెడికల్ ఆఫీసర్, నర్సులు, లాబ్ టెక్నీషియన్స్, అటెండర్, సెక్యూరిటీ, స్వీపర్, ఇతర కాంట్రాక్ట్ %d% ఔట్ సోర్సింగ్ పద్ధతే డిప్టేషన్లో సర్వీస్ చేస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ మెయింటినెన్స్ ఎవరూ లేకుండానే డిప్రెషన్ పోస్ట్ ల ద్వారా హాస్పిటల్ ను నడిపిస్తున్నారు. అన్ని రకాల మందులు కూడా అందుబాటులో ఉండాలి, ఫస్ట్ ఎయిడ్ ట్రీట్మెంట్ కూడా చేస్తున్నారు. ఇందులో భాగంగా పీవైఎల్ సర్వే లో తేల్చటం జరిగింది. ఈ విషయం పైన ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు.

# విద్యా వ్యవస్థను గాలికి వదిలేసిన రేవంత్ సర్కార్

- ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, డిసెంబర్ 23,(ప్రజా కలం)



మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండలం తుమ్మలూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి చిన్నారులతో మాటామంతి నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించారని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థను గాలికి వదిలేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ విద్యా వ్యవస్థ నాశనం కావడానికి ప్రభుత్వం మరో కారణమని తక్షణమే విద్యార్థుల సమస్యల పరిష్కరించి విద్యా వ్యవస్థను గాడిన పెట్టే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు మహిళా నాయకురాలు అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్ పేటలో ప్రభుత్వ స్థలాల కబ్జా చేసిన స్థలాలను పరిశీలించిన : హైడ్రా

- బడంగ్ పేటలో కబ్జా జరిగిన స్థలాలు హైడ్రా అధికారులకు వివరించిన
- బడంగ్ పేట బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి
- హైడ్రా అధికారులకు అందుబాటులో లేని టిపిఓ అధికారులు

మహేశ్వరం, డిసెంబర్ 23, (ప్రజా కలం)





మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్ర మున్సిపల్ బడంగ్ పేట కార్పొరేషన్ లో ప్రభుత్వ స్థలాలు పార్కులు కబ్జా జరుగుతున్నాయని అనేకసార్లు ప్రతిపక్ష పార్టీలో బిజెపి నాయకులు స్థానిక మున్సిపల్ కమిషనర్ మేయర్ కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు దీంతో హైడ్రాకు పలుమార్లు ఫిర్యాదు చేయడంతో సోమవారం నాడు బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ లో కబ్జా జరుగుతున్న పార్కులో స్థలాలపై విచారణ జరపడానికి హైడ్రాధికారులు వచ్చి పరిశీలించారు. ఇక్కడ విచిత్రం ఏమిటంటే హైడ్రా వచ్చినప్పుడు మున్సిపల్ కార్యాలయంలో హైడ్రా అధికారులకు టిపిఓ మున్సిపల్ అధికారులు అందుబాటులో లేకుండా పోవడం విచిత్రం హైడ్రాధికారులకు బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటారెడ్డి ఎక్కడెక్కడ బడంగ్పేట్ లో కబ్జా జరిగినాయి వాటి వివరాలు స్వయంగా హైడ్రా ధికారులకు వెంకటారెడ్డి చూపించి ఇలా కబ్జా జరిగిందో హైడ్రాధికారులకు వివరించారు. బడంగ్ పేట కార్పొరేషన్ లో గత కొంతకాలంగా లేఅవుట్, కాలనీ లో ఓపెన్ స్థానాలు ఆక్రమణకు గురవుతున్నాయని అన్ని వివరాలతో కొన్ని సాక్షాదారులతో మున్సిపల్ కమిషనర్ మేయర్ కు ఫిర్యాదు చేశామని అనేక సందర్భాల్లో పత్రికా ముఖంగా వివరాలు వెల్లడించడం జరిగిందని అయినా మేయర్ కమిషనర్ కాని ప్రాథమిక విచారణ జరపకుండా మౌనం వహిస్తూ మేయర్ కబ్జాదారులకు ప్రోత్సహిస్తూ విధంగా వ్యవహరించారు. గత కౌన్సిల్ సమావేశంలో ఈ విషయాన్ని ఏకంగా ప్రతిపక్ష పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ లేవనేత్తారు. అయినా సదరు కమిషనర్, మేయర్ ఇప్పటివరకు పట్టించుకోలేదు కమిషనర్, టిపిఓ అధికారులు కు పై అధికారులు చేసిన ఆర్డర్లను సైతం లెక్క చేయలేదు విసిగిన ఫిర్యాదులను దారులు ఈనెల 16 తారీకున హైడ్రా కమిషనర్ కి ఫిర్యాదు చేయడంతో స్పందించిన హైడ్రా అధికారులు బడంగ్ పేటకు వచ్చి పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలను పార్కులను కాపాడాలని పెద్ద ఎత్తున స్థానికులు హైడ్రా కు విజ్ఞప్తి చేశారు.

# బెజవాడలో చావు కష్టాలు

విజయవాడ : విజయవాడలో ఎవరైనా మరణిస్తే వారి బంధువులకు కూడా చచ్చేంత కష్టాలు తప్పడం లేదు. మరణించిన వారి కర్మకాండలు పూర్తి చేసిన తర్వాత ఆలయాల్లో నిద్రించడం కూడా కష్టమైపోతోంది. దేవాదాయ శాఖ తీరుతో కర్మకాండలు పూర్తి చేసిన తర్వాత ఆలయాల్లో నిద్రించే ఆనవాయితీని పాటించడం కూడా సవాలుగా మారుతోంది.ఒకరి ఇంట్లో చావు.. మరొకరికి పండగ అంటే నమ్మగలమా.. కానీ.. నమ్మి తీరాలి తప్పదు. సాధారణంగా హిందూ సాంప్రదాయాలను అనుసరించి జీవించేవారి ఇళ్ళలో ఎవరైనా మరణిస్తే హిందూ పురాణాలను అనుసరించి నిర్వహిస్తున్న శ్రాద్ధకర్మల్లో దేవాయాల ప్రాంగణంలో నిద్రించడం కూడా ఒక భాగం. అలా నిద్రిస్తే మరణించిన వారి ఆత్మలు స్వర్గానికి చేరుకుంటాయని విశ్వసిస్తారు. ప్రస్తుతం విజయవాడ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మరణిస్తే వారివారి బంధువులు ప్రకాశం బ్యారేజీ అవల వైపున ఉన్న ఒక దేవాలయ ప్రాంగణంలో నిద్రించేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతారు. ఈ ఆసక్తి అ ఆలయ ప్రాంగణంలోని సత్రాల నిర్వాహకులకు కాసులు కురిపిస్తుంది. కొంతమంది ఒంటరిగా వెళ్లలేక నిద్రించేందుకు ఇద్దరిముగ్గురుని కలుపుకుని వెళుతుంటారు. అక్కడ స్టార్ హోటళ్ళలో సైతం లేని రుసుములతో ..నిర్వాహకులు హిందూ మత విశ్వాసాలను ఆచరిస్తున్న వారి నుంచి వేల రూపాయలు దండుకుంటున్నారు.విజయవాడలో ఎవరైనా మరణిస్తే కర్మకాండలు పూర్తి చేసిన తర్వాత రక్తసంబంధీకులు ఆలయాల్లో నిద్రించడం పెద్ద సమస్యగా మారింది. విజయవాడ నగరంలో ఎవరైనా మరణిస్తే పెద్ద కర్మ పూర్తైన తర్వాత వారి బంధువులు కృష్ణానదిని దాటి గుంటూరు జిల్లాలో కృష్ణానది ఒడ్డున సీతానగరంలో ఉండే శివాలయంలో నిద్రించడం ఆనవాయితీగా వస్తోంది. 11వ రోజు కర్మకాండలు పూర్తైన తర్వాత ఏరు దాటి ఆలయంలో నిద్రచేసే ఆచారం విజయవాడ వాసులకు ఎప్పటి నుంచో ఆచారంగా వస్తోంది.ఇంద్రకీలాద్రికి అభిముఖంగా కృష్ణానదికి గుంటూరు జిల్లా తాడేపల్లి వైపు ఉన్న కొండపై ఉన్న అభయాంజనేయస్వామి, రాజరాజేశ్వరి ఆలయం, శివాలయాల్లో నిద్రచేసి ఉదయాన్నే నదీ స్నానం చేసి ఇళ్లకు తిరిగి వస్తారు. కొన్నేళ్ల క్రితం వరకు ఈ ఆచారం పాటించడంలో నగర వాసులకు ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కాదు. ఆలయ ప్రాంగణంతో పాటు చుట్టు పక్కల నిద్ర చేసి ఉదయాన్నే నదిలో స్నానాలు చేసి దైవ దర్శనాలు చేసుకుని ఇళ్లకు తిరిగి వెళ్లేవారు.రాష్ట్ర విభజన తర్వాత తాడేపల్లిలో ఉన్నఅభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో దేవాదాయశాఖ స్టేట్ ఇనిస్టిట్యూట్ ఫర్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని నిర్మించింది. అక్కడ ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం, శివాలయాల్లో నిద్రలు చేసే ఆచారాలను పూర్తిగా విస్మరించారు. దీంతో భక్తుల కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు.సీతానగరంలో ఉన్న ఆలయ ప్రాంగణంలో ప్రజలు నిద్ర చేయడానికి అరకొరగా ఏర్పాట్లు ఉండటంతో విజయవాడతో పాటు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం వందలాది మంది ఈ ఆలయాల్లో రాత్రి పూట బస చేయడానికి వస్తుంటారు. సరైన సదుపాయాలు లేకపోవడంతో భక్తులకు ఇక్కట్లు తప్పడం లేదు. దీనికి తోడు ఆలయ సిబ్బంది, దళారులు అందిన కాడికి వచ్చిన వారిని దోచుకుంటున్నారు.సీతానగరంలో రాత్రి నిద్రకు వెళ్లే వారిని ప్రైవేట్ వ్యాపారులు దోచుకుంటున్నారు. కుటుంబాలతో వచ్చే వారికి గదులు అద్దెకు ఇచ్చి వేలకు వేలు వసూలు చేస్తున్నారు. మహిళలు, వృద్ధులతో వచ్చే వారు ప్రైవేట్ గదులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఆలయ ప్రాంగణంలో ప్రజల కోసం దేవాదాయ శాఖ ఎలాంటి ఏర్పాట్లు చేయక పోవడంతో అడిగినంత చెల్లించాల్సి వస్తుందనే ఆరోపణలు ఉన్నాయి.హిందూ మత విశ్వాసాలతో ముడిపడి ఉన్న సమస్య విషయంలో ఫిర్యాదులు వస్తున్నా దేవాదాయ శాఖ మాత్రం స్పందించడం లేదు. ఆలయంలో నిద్రించడానికి వచ్చే వారికి కనీస సదుపాయాలు కూడా కల్పించడంలో విఫలమవుతోంది.సీతానగరం ప్రాంతంలో కృష్ణా నది ఒడ్డున ఉన్న ఘాట్లలో కూడా గతంలో భక్తులు నిద్రలు చేసేవారు.కొన్నేళ్లుగా రాత్రి సమయంలో అసాంఘిక శక్తులు తిష్ట వేయడంతో భక్తులు ఆలయాల్లోనే నిద్రిస్తున్నారు. ఆలయాల్లో నిద్ర చేయడానికి తగిన సదుపాయాలు లేకపోవడం, దళారుల నిలువు దోపిడీ సంగతి తెలిసినా దేవాదాయ శాఖ దిద్దుబాటు చర్యలు చేపట్టక పోవడం విమర్శలకు దారి తీస్తోంది.

# బియ్యం ఎగుమతులపై కేంద్రం ఆదేశాలు

కాకినాడ: కాకినాడ పోర్టు నుంచి బియ్యం ఎగుమతి ఆపొద్దని.. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆ సంస్థ లేఖ రాసింది. అందులో భాగంగానే "సీజ్ ది షిప్"తో ప్రాచుర్యం పొందిన స్టెల్లా షిప్‌ను పంపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.కాకినాడ పోర్టు నుంచి ఆఫ్రికా దేశాలకు ఎగుమతయ్యే బియ్యం, నూకల విషయంలో అధికారులు తనిఖీల పేరుతో ఇక్కట్లు కలిగించొద్దని.. కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ కో ఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ (ఎన్‌సీఈఎల్) ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ఒకవేళ బియ్యం ఎగుమతులను అడ్డుకుంటే, అది కేంద్ర ప్రభుత్వానికి, విదేశీ ప్రభుత్వాలకు మధ్య జరిగిన ఒప్పందాలను ఉల్లంఘించడం అవుతుందని స్పష్టం చేసింది.ఆఫ్రికా దేశాల్లో ఆకలి నివారణ, అక్కడి ప్రజలకు ఆహార భద్రత కల్పించేందుకు ఇండియా–ఆఫ్రికా మధ్య కుదిరిన గవర్నమెంట్ టూ గవర్నమెంట్ (జీటూజీ) ఒప్పందంలో భాగంగానే ఎగుమతి చేస్తున్నామని, తనిఖీల పేరుతో ఆటంకం పరచవద్దని సూచించింది. జీటూజీ ఒప్పందంలో భాగంగా కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి ఆఫ్రికా దేశాలకు బియ్యం, నూక ఎగుమతి అవుతోంది. ఇందులో రేషన్ బియ్యం ఉందనే అనుమానంతో ఎగుమతిని అడ్డుకుంటున్నారు. అది సరికాదని ఎన్‌సీఈఎల్ తన లేఖలో వివరించింది.ఎగుమతులకు ఆటంకం కలిగిస్తే అది ఇండియాతో కుదిరిన జీటూజీ ఒప్పందం ఉల్లంఘన అవుతోందని, అంతర్జాతీయంగా సమస్యలు వచ్చిపడతాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. బియ్యం ఎగుమతులను అడ్డుకోవడం పట్ల కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ విషయమై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తరచూ ఎన్‌సీఈఎల్‌కు మెయిల్స్, ఫోన్లు చేస్తూ.. ఎగుమతులను నిలిపివేయడంపై ప్రశ్నిస్తోందని ఎన్‌సీఈఎల్ లేఖలో వివరించింది.రాష్ట్రంలోని రైతులు వద్ద నుంచి ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసి, వాటిని రైస్ మిల్లులకు పంపిస్తుందని, అందులో ఆడించిన రైస్‌ను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కి రాష్ట్ర ప్రభుత్వం పంపుతుంది. అయితే ఎఫ్‌సిఐకి పంపే బియ్యంలో కొంత వరకు తిరస్కరణకు గురవుతోంది. ఆ బియ్యాన్ని మిల్లులు నూకగా ఆడించి వాటిని బహిరంగ మార్కెట్లలో విక్రయిస్తారు. ఆ బియ్యం నూకలనే కేంద్ర ప్రభుత్వం తరపున ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేస్తున్నామని లేఖలో పేర్కొంది.నూకల్లో రేషన్ బియ్యం ఆనవాళ్లు 0.01 శాతం నుంచి 0.1 శాతం వరకు ఉంటాయని, అది సహజమేనని ఎన్‌సీఈఎల్ పేర్కొంది. కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు రేషన్ బియ్యం ఎగుమతి అవుతున్నాయన్న కారణంతో.. పోర్టు వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఈ చెక్‌పోస్టు ద్వారా కేంద్రం తరపున తాము ఎగుమతి చేస్తోన్న నూక బియ్యంలో.. రేషన్ బియ్యం ఆనవాళ్ల పేరుతో నమూనాలు సేకరించి బియ్యాన్ని సీజ్ చేస్తున్నారని ఎన్‌సీఈఎల్ అభ్యంతరం వ్యక్తం చేసింది.ఈ నేపథ్యంలో స్టెల్లా షిప్‌ను కూడా పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

వారం రోజుల్లో ఆ షిప్ కాకినాడ యంకరేజ్ పోర్టు నుంచి బయలు దేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాకినాడ పోర్టులో బియ్యం షిప్‌లో లోడ్ చేసేందుకు అనుమతించాలని హైకోర్టు ఆదేశించదింది. బియ్యం ఎగుమతి చేసేందుకు అన్ని అనుమతులు ఉండటంతో.. ఈ నిర్ణయం తీసుకుంది.ఈఏడాది సెప్టెంబర్‌లో బియ్యం ఎగుమతులపై నిషేధాన్నికేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. బియ్యం ఎగుమతులను అనుమతించింది. తక్షణమే అమల్లోకి వచ్చేలా టన్నుకు కనీస ఎగుమతి ధర.. లేదా ఎంఈపీగా 490 డాలర్లని విధించింది. ఎంఈపీ అనేది ఒక ఉత్పత్తిని విదేశీ కొనుగోలుదారులకు విక్రయించడానికి ఉద్దేశించిన నిర్ణీత కనీస ధర. అంటే, ఈ ధర కన్నా తక్కువ ధరకు ఎగుమతి చేయడానికి వీలు లేదు. అతి తక్కువ ధరలకే భారీగా ఎగుమతులు చేయడాన్ని నిరోధించడానికి ఎంఈపీలను నిర్ణయిస్తారు

# పేర్ని నాని కేసులో కదలిక



విజయవాడ: మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబానికి చెందిన గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయం ఘటనలో.. పోలీసు, పౌరసరఫరాలశాఖల్లో కొంత కదలిక వచ్చింది. గోదాము నిర్వాహకులైన మాజీమంత్రి పేర్ని నాని కుటుంబానికి చెందిన వ్యక్తులు విదేశాలకు పారిపోకుండా.. పోలీసులు లుక్ అవుట్ నోటీసు జారీ చేశారు. అసలు వాస్తవంగా గోడౌన్‌లో మాయమైన బియ్యమెంతో తేల్చే ప్రక్రియను పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రారంభించారు. కేసులో నిందితులు బెయిల్‌కు దరఖాస్తు చేసుకోగా ఆ పిటిషన్ విచారణకు వచ్చి 19వ తేదీకి వాయిదా పడింది. వైసీపీకు చెందిన మాజీమంత్రి కుటుంబ సభ్యులపై కేసు విషయంలో ఇంత జరుగుతున్నా.. కూటమి నేతల మౌనం విస్తుగొలిపేలా ఉంది. ఈ విషయంలో కొందరు మంత్రులు, ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజాప్రతినిధులకు నిజంగా సత్కారం చేయాల్సిందేననే విమర్శలు అధికార పార్టీల కార్యకర్తల్లో కొనసాగుతున్నాయి. మాయమైన బియ్యానికి సంబంధించి జరిమానాతో కలిపి డబ్బు కట్టమని అధికారులు నోటీసు ఇవ్వడంతో.. పేర్ని నాని కుటుంబసభ్యులు తొలి విడతగా ఈ నెల 13న రూ.కోటి మొత్తానికి మూడు డీడీలు సమర్పించారు. సోమవారం మరో రూ.70 లక్షలకు డీడీలు ఇచ్చారు. మొత్తంగా రెండు విడతల్లో రూ.1.70 కోట్ల డీడీలు అధికారులకు అందించారు. అంటే జరిమానాతో కలిపి సొమ్ము చెల్లించామని చెప్పి కేసు నుంచి తేలిగ్గా బయటపడే అవకాశాన్ని అధికారులే కల్పించారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బెయిల్ తెచ్చుకుని బయటపడేందుకు శక్తిమేర సహకారం అందిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారుల ఉదాసీన వైఖరే దీనంతటికీ కారణమంటున్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన వ్యక్తి కుటుంబానికి సంబంధించిన గోడౌన్ వ్యవహారం కావడం, కృష్ణా జిల్లాలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కూడా ఆయనకే అనుకూలమనే సంకేతాలు ఉండడంతో.. జిల్లాస్థాయి అధికారులు తమకెందుకొచ్చిన గొడవని ఎవరికి వారే కేసు తీవ్రత తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.టీడీపీ,జనసేన నేతలపై తీవ్ర విమర్శలతో విరుచుకుపడే పేర్ని నాని కుటుంబానికి సంబంధించిన గోడౌన్‌లో 3,708 బస్తాల రేషన్ బియ్యం మాయమైనా.. పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ఆ ఛాయలకే పోలేదు. పర్యటనలకు వెళ్తే చాలు, సూపర్‌బజార్లు, రైస్ మిల్లులు, పోర్టుల్లో గోదాములను తనిఖీలకు ఉపక్రమించే ఆయన.. ఈ గోడౌన్ జోలికి వెళ్లకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తమవుతుంది. ప్రెస్‌మీట్లు పెట్టి వైసీపీ నేతలపై విమర్శలు చేసే హోంమంత్రి అనిత.. పేదల బియ్యాన్ని మాయం చేసినందుకు అదే వైసీపీకి చెందిన పేర్ని నాని కుటుంబ సభ్యులపై కేసు నమోదైనా, ఇప్పటికీ అరెస్టు చేయకపోయినా .. నోరు మెదపక పోవడానికి కారణమేంటని కూటమి కార్యకర్తలు ప్రశ్నలు సంధిస్తున్నారు.తమ గోదాములో బియ్యం మాయమయ్యాయని పేర్ని నాని కుటుంబ సభ్యులు లేఖ ఇచ్చి 20 రోజులు అవుతున్నా.. వాస్తవంగా మాయమైన బియ్యం పరిమాణం ఎంతనేది ఇప్పటికి స్పష్టమైన లెక్కలు లేవు. తాజాగా సోమవారం అధికారులు గోదాము వద్దకు చేరుకోగా.. సంస్థ సిబ్బంది అందుబాటులో లేరు. దీంతో న్యాయవాది సమక్షంలో పంచనామా చేసి.. తాళాలు పగలగొట్టి లోనికి వెళ్లారు. బియ్యం నిల్వల వివరాలు సేకరిస్తున్నారు. అక్కడున్న వేబ్రిడ్జి పనిచేయడం లేదంటూ.. బియ్యాన్ని మరోచోట తూకం పెట్టించి తరలించే ప్రక్రియ ప్రారంభించారు.మాయమైన బియ్యం లెక్కలు.. అంచనాకంటే ఎక్కువే ఉన్నట్లు తెలుస్తోంది. తూకంలో తేడా కారణంగా తొలుత 3,200 బస్తాల బియ్యం తగ్గాయని తొలుత పేర్ని కుటుంబ సభ్యులు అధికారులకు లేఖ రాశారు. అధికారులు అక్కడకు వెళ్లి ఖాతా పుస్తకాలు పరిశీలించగా.. 3,708 బస్తాలు తగ్గాయని ప్రాథమికంగా అంచనా వేశారు. బియ్యాన్ని తరలించే సందర్భంగా పరిశీలించగా.. ఇప్పటికే చెప్పిన పరిమాణం కంటే మరింత భారీగా మాయమైనట్లు బయటపడుతోంది. అసలు గోదాము నుంచి రేషన్ బియ్యం ఎప్పుడు మాయమయ్యాయనే వివరాలు ఇప్పటికీ తేల్చలేదు.చౌక బియ్యం మాయమైన వ్యవహారంలో ఈ నెల 10న గోదాము యజమాని పేర్ని జయసుధ, మేనేజర్ మానస్ తేజపై పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. దీనిపై 13న జయసుధ కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. గురువారానికి వాయిదా వేశారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున ప్రత్యేక పీపీని నియమించాల్సి ఉందని న్యాయవాదులు వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నియమించిన ఏపీపీనే ఇప్పటికీ కొనసాగించడం గమనార్హం. ఈ కేసులో ప్రధాన నిందితురాలు జయసుధ విదేశాలకు వెళ్లకుండా లుక్ ఔట్ నోటీసులు జారీ చేసినట్లు ఎస్పీ గంగాధరరావు పేర్కొన్నారు.బియ్యం మాయమైన ఘటనలో కేసు నమోదైన నాటి నుంచి పేర్ని నాని అజ్ఞాతంలోకి వెళ్లారు. జిల్లా వైసీపీ అధ్యక్షునిగా ఉన్న నాని, నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న ఆయన తనయుడు కిట్టు పార్టీ కలెక్టరేట్ వద్ద చేపట్టిన పోరుబాట కార్యక్రమంలోనూ కనిపించలేదు. మాయమైన బియ్యానికి జరిమానాగా రూ. 1.70 కోట్లు చెల్లించిన నేపథ్యంలో.. తాజాగా నాని సోమవారం మధ్యాహ్నం తన నివాసంలో ప్రత్యక్షమవ్వడం చర్చనీయాంశంగా మారింది. పెనాల్టీ కొట్టేయడంతో ఇక కేసు నుంచి బయట పడవచ్చన్న ధీమాతోనే ఆయన బయటకు వచ్చారన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.

# ఏలూరులో జాకెట్ల దొంగ

ఏలూరు : సాధారణంగా దొంగలంటే నగలు, డబ్బు దోచుకెళ్లడం చూశాం. లేదా ఖరీదైన వస్తువులను చోరీ చేయడం చూశాం. కానీ ఈ దొంగ మాత్రం మహిళల జాకెట్లు చూస్తే వదిలిపెట్టడు. గత 6 నెలలుగా చోరీ చేస్తూ హల్చల్ చేస్తుండగా.. తాజాగా అనుమానంతో అతన్ని తనిఖీ చేయగా పట్టుబడ్డాడు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో ఈ వింత దొంగను గ్రామస్థులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ప.గో జిల్లా నరసాపురం మండలం దర్బరేవు గ్రామంలో గత కొంతకాలంగా వింత దొంగతనాలు జరుగుతున్నాయి. 6 నెలలుగా బాత్రూమ్స్‌ల్లో, ఇంటి బయట ఆరేసిన జాకెట్లు తెల్లవారేసరికి మాయమవుతున్నాయి. దాదాపు అన్ని ఇళ్లల్లోనూ ఇలాగే జరుగుతుండడంతో కోతులు కానీ, ఏవైనా జంతువులు కానీ ఎత్తుకెళ్తున్నాయేమోనని గ్రామస్థులు భావించారు.అయితే, ప్రతీ రోజూ ఇదే సీన్ రిపీట్ కావడంతో దాదాపు 300కు పైగా జాకెట్లు మాయమయ్యాయి. ఈ క్రమంలో మిస్టరీని ఛేదించాలని భావించిన గ్రామస్థులు నిఘా పెట్టారు. బుధవారం రాత్రి ఓ వ్యక్తి చేతిలో జాకెట్, సంచితో అనుమానాస్పదంగా కనిపించాడు. అతన్ని పట్టుకుని నిలదీశారు. సంచిని చెక్ చేయగా దాని నిండా జాకెట్లు కనిపించడంతో ఒక్కసారిగా గ్రామస్థులు షాకయ్యారు. అతనే జాకెట్ల దొంగ అని నిర్ధారించుకుని చీవాట్లు పెట్టి పోలీసులకు అప్పగించారు.సదరు నిందితున్ని పోలీసులు విచారించగా.. తనది వేములదీవి గ్రామమని.. ఇప్పటివరకూ వందల సంఖ్యలో జాకెట్లు చోరీ చేసినట్లు అంగీకరించాడు. ఈ జాకెట్లను ఏం చేస్తున్నావని ప్రశ్నించగా.. దగ్గరలోని కాల్వలో పడేశానని చెప్పాడు. ఎందుకు ఇలా చేస్తున్నావని పోలీసులు అడగ్గా.. అది తన బలహీనత అని కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఈ క్రమంలో సదరు వ్యక్తి మానసిక రోగి అని భావించిన పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించేశారు. మళ్లీ ఇలా చెయ్యొద్దని హెచ్చరించారు.

# ఉచిత విద్యుత్ పై గందరగోళం

ఒంగోలు : ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సర్దుబాటు ఛార్జీలపై రగడ కొనసాగుతుండగానే మరోవైపు గ్రామాలు, పట్టణాల్లో పంపిణీ సంస్థల హడావుడితో వినియోగదారుల్లో ఆందోళన నెలకొంది. ఇంటింటి తనిఖీల పేరుతో విజిలెన్స్ సిబ్బంది గృహ వినియోగదారుల్లో సబ్సిడీ కనెక్షన్ల తనిఖీ చేపట్టారు. ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా లేని వాటిని తొలగిస్తామని చెబుతున్నారు. ఇళ్లలో ఒకటి కంటే ఎక్కువ ఏసీలను వినియోగించే వారితో పాటు గతంలో ఉచిత విద్యుత్ పథకం అమలు కోసం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా లేని వాటిని తొలగిస్తామని గ్రామాల్లో చెబుతున్నారు. దీనిపై అధికారికంగా విద్యుత్ పంపిణీ సంస్థల నుంచి ఎలాంటి ఉత్తర్వులు జారీ కాలదేని అధికారులు చెబుతున్నారు. ఉచిత కనెక్షన్ల ఏరివేతతో పాటు అదనపు లోడ్ వినియోగిస్తున్న వారి నుంచి లోడ్ ఛార్జీలను వసూలు చేసేందుకు ఇంధన శాఖ రెడీ అవుతోంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గృహ వినయోగదారులను తనిఖీ చేసి ప్రస్తుతం ఉన్న క్యాటగిరీల నుంచి మరో క్యాటగిరీకి కనెక్షన్లను మారుస్తున్నట్టు చెబుతున్నారు. ఈ మేరకు జనవరి మొదటి వారంలో జారీ చేసే బిల్లుల్లో అదనపు లోడ్ ఛార్జీలను చెల్లించాల్సి ఉంటుందని వినియోగదారులకు మౌఖికంగా చెబుతున్నారు. గృహ అవసరాల కనెక్షన్లలో ఒక్కో కిలో వాట్‌కు దాదాపు రూ.3500 వరకు వినియోగదారుడు చెల్లించాల్సి ఉంటుందని సూచిస్తున్నారు. ప్రస్తుత వినియోగాన్ని బట్టి దానిని పెంచుతున్నారు. దీంతో ఒక్కొక్కరిపిపై ఏడెనిమిది వేల వరకు భారం పడనుంది.మరోవైపు లోడ్ సర్దుబాటు, సబ్సిడీ కనెక్షన్ల తొలగింపుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. దీంతో విద్యుత్ ఛార్జీలు, సబ్సిడీల వ్యవహారంలో క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పరిణామాలు గందరగోళానికి కారణం అవుతున్నాయి.ఏపీలో అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ప్రస్తుతంతో ఏపీలో 15,17,298 ఎస్సీ కుటుంబాలు, 4,75,557 ఎస్టీ కుటుంబాలు ఉచిత విద్యుత్ పథకం లో లబ్ధిదారులుగా ఉన్నార?. మొత్తం 19,92,855 ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత విద్యుత్ ను అందించేందుకు నెలకు సుమారు రూ.477.30 కోట్లు వినియోగిస్తున్న?రు. ఉచిత విద్యుత్ లబ్ధిదారుల్లో ఎవరికైనా అనుమానాలు ఉంటే.. 1912కు కాల్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చుని మంత్రి చెప్పారు.విద్యుత్ ఛార్జీలు, సబ్సిడీల కొనసాగించే విషయంలో ప్రభుత్వ వైఖరికి భిన్నంగా సిబ్బంది వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఉచిత విద్యుత్ పథకాలను రద్దు చేస్తామని ఇళ్లకు వెళ్లి హెచ్చరించడం, అదనపు లోడ్ వసూళ్ల వెనుక కొందరు ఉద్యోగులు, అధికారులు ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి.

# భీమిలీలో నేతల సిగపట్లు

విశాఖపట్టణం : వైసీపీని వలసలు వేధిస్తున్నాయి. మొన్నటి వరకు పార్టీకి బలంగా ఉన్న నేతలు కూడా చెట్టుకొకరు, పుట్టకొకరు ఐపోతున్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు ఇప్పుడు వర్గపోరు కూడా తోడైంది. ఇది చాలదన్నట్టు ఖాళీ అయిన నియోజకవర్గంలో ఇన్‌చార్జ్ పోస్ట్ కోసం ఆశావహులు కన్నేస్తున్నారు. మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ రాజీనామాతో ఖాళీ అయిన భీమిలిపై ఇప్పుడు ఇద్దరు నేతల కన్ను పడింది.వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు ఇంతవరకు పలానా నియోజకవర్గం ఫిక్స్ అంటూ ఏమీ లేదు. దీంతో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. నియోజకవర్గం వెతుక్కోవాల్సిన దుస్థితి వస్తోంది. 2014–అనకాపల్లి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2019లో అనకాపల్లి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. మొన్నటి ఎన్నికల్లో గాజువాక నుంచి పోటీ చేసి ఓడిపోయారు. దీంతో ఆయనకు ఇప్పుడు ఏ నియోజకర్గంలో యాక్టివ్‌గా ఉండాలో తోచడం లేదు. పొలిటికల్ చౌరస్తాలో నిలబడి దిక్కులు చేస్తున్నారు. ఇంతలో ఆయనకు ఊహించని లక్కీ చాన్స్ ఎదురైంది. మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ పార్టీ నుంచి వెళ్లిపోవడంతో భీమిలి వైసీపీ సీటు ఖాళీ అయ్యింది.. దీంతో అమర్‌నాథ్ కన్ను భీమిలీపై పడిందని వైసీపీ వర్గాల ఇన్నర్ టాక్. అంతేకాదు భీమిలి ప్రజలతో టచ్‌లోకి వెళ్లడం, జిల్లా రాజకీయాలను ఫుల్‌గా స్టడీ చేయడం కూడా మొదలుపెట్టారంట అమర్‌నాథ్..గుడివాడ అమర్‌నాథ్ కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకుడు. భీమిలీలో కాపుల ఓటు బ్యాంక్‌కు కొదవే లేదు. ఇది తనకు బాగా కలిసొస్తుందని అమర్‌నాథ్ లెక్కలు వేసుకుంటున్నారు. పార్టీలను పక్కన పెడితే.. భీమిలి నుంచి కొంతకాలంగా కాపు లీడర్లే గెలుస్తూ వస్తున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న గంటా శ్రీనివాసరావు కావచ్చు.. అంతకుముందు ఎమ్మెల్యేగా గెలిచిన అవంతి శ్రీనివాస్, అంతకుముందు కర్రి సీతారామ్.. ఇలా చెప్పుకుంటే పోతే.. కాపుల నాయకుల పేర్లే కనిపిస్తున్నాయి. యాదవ సామాజికవర్గం, క్షత్రియుల ప్రాబల్యం ఉన్నప్పటికీ కాపులనే ఫాలో అవుతారని పొలిటీషియన్స్ లెక్క. దీనిని పసిగట్టిన అమర్‌నాథ్.. భీమిలి సీటుపై కర్చీఫ్ వేసుకోవాలని చూస్తున్నారట.. అంతేగాక భీమిలి నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలు తన తాత అప్పన్న, తండ్రి గుర్నాథరావు ప్రాతినిధ్యం వహించిన సింహాచలం, మధురవాడ ప్రాంతాలు కూడా కలిసి ఉన్నాయి. ఇది కూడా తనకు ప్లస్ పాయింట్ అవుతుందనే ఈక్వేషన్స్‌తో అమర్‌నాథ్ భీమిలి వైపు వెళ్తున్నారని లోకల్ టాక్.. అంతేకాదు ఆ టికెట్ దక్కితే తన పొలిటికల్ ఫ్యూచర్‌కు ఢోకా ఉండదనే భావనలో ఆయన ఉన్నారనే తెలుస్తోంది.ఐతే భీమిలి భీముడిని తానే అంటూ ఊహాల్లో విహరిస్తున్న అమర్‌నాథ్‌కు పిడుగులాంటి వార్త చెవిన పడిందట. అదే భీమిలి స్థానంపై పొరుగు జిల్లా నేత కూడా కన్నేశారనేది.. ఆయన వస్తే తన సీటుకు ఎసరు వస్తుందని అమర్‌నాథ్ డైలామాలో పడిపోయారని విశాఖ లోకల్ పాలిటిక్స్‌లో వినిపిస్తున్న గాసిప్. విజయనగరం జిల్లాకు చెందిన మజ్జి శ్రీనివాసరావు అలియాస్ చిన్న శ్రీను భీమిలి సీటుపై గురిపెట్టారట. ఈయన మరెవరోకాదు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు స్వయాన మేనల్లుడు. బొత్సకు రాజకీయాల్లో చేదోడు వాదోడుగా ఉంటూనే, జిల్లా రాజకీయాల్ని శాసిస్తుంటారని పేరుంది. వైసీపీ అధినేత జగన్‌కు కూడా కాస్త సన్నిహితంగా కనిపిస్తారు. ఇక ఈ విషయం తెలిసినప్పటి నుంచి అమర్‌నాథ్‌కు కంటిమీద కునుకు ఉండడం లేదట.విజయనగరం జిల్లాకు చెందిన చిన్న శ్రీను, విశాఖకు ఎందుకు వస్తున్నారనే అనుమానాలు కూడా లేకపోలేదు. అసెంబ్లీ లేదా పార్లమెంట్ స్థానానికి ప్రాతినిధ్యం వహించాలని చిన్న శ్రీనుకు ఎప్పటి నుంచో కోరిక ఉంది.

టికెట్ వచ్చినట్టే వచ్చి చేజారిపోతుంది. వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో చాన్స్ మిస్ చేసుకోవద్దనే ఆలోచనలో ఉన్నారట చిన్న శ్రీను. విజయగనరం జిల్లాలో ఇప్పటికే బొత్స కుటుంబీకులు చాలా స్థానాల్ని గుప్పిట్లో పెట్టుకున్నారు. ఎక్కడా ఖాళీ లేక చిన్న శ్రీను చూపు భీమిలిపై పడిందని టాక్ నడుస్తోంది.క్యాస్ట్ ఈక్వేషన్స్‌పై గుడివాడ అమర్ ఆశలు పెట్టుకున్నట్లే.. చిన్న శ్రీను కూడా సేమ్ లెక్కలు వేసుకున్నారు. పైగా నియోజకవర్గంలోని మూడు మండలాల్లో చిన్న శ్రీను బంధుగణం ఉంది. దీంతో భీమిలి బెటర్ ఆప్షన్‌గా ఫీలవుతున్నారట చిన్న శ్రీను.మొత్తానికి అవంతి శ్రీనివాస్ వదిలి వెళ్లిన భీమిలి స్థానాన్ని ఎవరికి కేటాయించాలని వైసీపీ అధినేత జగన్ డైలామాలో ఉన్నారని పార్టీలో ఇన్నర్ టాక్. గుడివాడ అమర్, చిన్నశ్రీను ఇద్దరూ మాజీ సీఎం జగన్‌కు చాలా క్లోజ్‌గా ఉంటారు. మరి ఈ ఇద్దరిలో ఎవరిని వద్దన్నా.. అసంతృప్త స్వరాలు వినిపించేలా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో హైకమాండ్ నిర్ణయం ఎలా ఉంటుందోనన్నది ఉత్కంఠగా మారింది.

# బయటకొస్తున్న జగన్ జల్సాతనం

విజయవాడ : జగన్‌కు సంబంధించి కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆయన ఖర్చు చూస్తుంటే అధికారులు షాకవుతున్నారు. ప్రజా ధనాన్ని ఈ విధంగా చేయవచ్చా అంటూ నోరు వెళ్లబెడుతున్నారు. ఏపీని వైసీపీ 2019–24 వరకు పాలించింది. ప్రభుత్వం ఎలాంటి జీవోలు జారీ చేసినా సీక్రెట్‌గా ఉంచేది. బయటకు రాకుండా చూసేది అప్పటి యంత్రాంగం. కొందరు న్యాయస్థానాన్ని సైతం ఆశ్రయించారు. అయినా అధికారుల్లో మాత్రం చలనం రాలేదు.వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత జగన్ విలాసాలు ఒకొక్కటిగా బయటకు వస్తున్నాయి. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జీతంగా కేవలం ఒక్క రూపాయి మాత్రమే తీసుకునేవారు. జగన్ నిర్ణయాన్ని చాలామంది స్వాగతించారు. ఎన్టీఆర్ తర్వాత ఆ విధంగా తీసుకున్నవారిలో జగన్ మాత్రమేనని తెగ డప్పుకొట్టారు. టీడీపీ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది. అందులో కీలక విషయాలు బయటపెట్టింది. 20 లక్షలు ఖర్చుకాని హెలిప్యాడ్ నిర్మాణం కోసం ఏకంగా రూ.8.60 కోట్ల కేటాయించారట. ఏ రేంజ్‌లో జల్సాలు చేశారో అంటూ రాసుకొచ్చింది. ప్రపంచంలో ఏ నియంత ఇలాగ చేసి ఉండరేమో!నని రాసుకొచ్చింది.ప్రజా సేవ చేయాలని అధికారమిస్తే దాన్ని అడ్డు పెట్టుకుని ఎంతకు తెగించారో కళ్లకు కట్టినట్టు చూపించింది. ఇంటి చుట్టుపక్కలే కాదు.. హెలికాప్టర్ ఎక్కేచోటు జనం కనిపించకూడదని ప్రత్యేకంగా హెలిప్యాడ్ నిర్మించారని రాసుకొచ్చింది.ఇంకాస్త వెనక్కి వెళ్తే.. జగన్ ఐదేళ్ల పాలనలో చేసిన ఖర్చును ఒకొక్కటిగా బయటకు తీస్తోందికూటమి సర్కార్. కేవలంఎగ్ పఫ్స్ కోసందాదాపు 3.62 కోట్లపైగానే ఖర్చు చేసింది. ఈ విషయం తెలిసి ఏపీ ప్రజలు షాకయ్యారు. ఇక పేపర్, పెన్ను ఖర్చుల కోసం ఏకంగా 9.84 కోట్లు ప్రజాధనం వృధా చేశారని బయటపెట్టింది కూటమ సర్కార్. అందుకు సంబంధించి జీవోను బయటపెట్టింది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి.ఇక తాడేపట్టి ప్యాలెస్ కోసం ఇంటి చుట్టూ ఇనుప కంచె నిర్మాణం చేశారు. దానికి ఖర్చు అక్షరాలా 12.85 కోట్ల రూపాయలు.కంచెబరువు ఈశాన్య బరువు పెరిగిందని పండితులు చెప్పడంతో దాన్ని తొలగించే పనిలో పడ్డారట. ఇవన్నీ గమనిస్తున్న ప్రజలు ఒక్క రూపాయి జీతం ఎందుకు తీసుకున్నారో ఇప్పుడిప్పుడే అర్థమవుతుందని అంటున్నారు.

# కేంద్ర మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

## - జాయింట్ యాక్షన్ కమిటీ

ఆళ్లగడ్డ : కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలపై భగ్గుమన్న అఖిలపక్ష నేతలు.. ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాళ్ళ భాషా ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కులసంఘాల నాయకులునిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడిన మాటలు దేశవ్యాప్తంగా ఎంతోమంది మనోభావాలు దెబ్బతిన్నాయని వారు ఆరోపించారు.చట్టసభలలో చట్టాలను ఏర్పాటు చేయడానికి అవసరమైన రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ గురించి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు హర్షించదగినవి కావని వారు ఘాటుగా విమర్శించారు. తక్షణమే కేంద్ర హోం మంత్రి భారత దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి స్వచ్ఛందంగా తన పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష, రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం నాయకులు పెన్నం సుధాకర్, ఓబులేసు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బరగొడ్ల హుస్సేన్ భాష, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ సెక్రటరీ శంషుల్ హక్, డాక్టర్ వెస్లీ, గోల్డ్ స్మిత్ హసన్, హ్యూమన్ రైట్స్ సంస్థ ప్రతినిధి ప్రముఖ న్యాయవాది హాజీ గౌస్, బ్యాటరీ బాజాన్, మెకానిక్ గౌస్ పీర్, షేర్ షాష వలి, అబ్దుల్ ఖాదర్, హసన్, మసిఉల్లా వికలాంగు ల ఆదరణ సేవా సమితి సభ్యులు,పెద్దఎత్తున బీరువాళ్ళ భాషా అభిమానులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## : జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి : రానున్న జనవరి 2025 నెలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని, సంబంధిత శాఖల అధికారులు వారి విధులను, ఏర్పాట్లను పక్కాగా నిర్వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జనవరిలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ వేడుకల నిర్వహణపై జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మరియు జూ క్యూరేటర్ సెల్వం, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ డా.రమణ ప్రసాద్ లతో కలిసి సంబంధిత అధికారులతో వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పర్యాటక కమిటీ చైర్మన్ హోదాలో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ను గౌ. ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆదేశించారని ఘనంగా నిర్వహించడానికి అన్ని సన్నాహాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ ఉత్సవం గురించి సోషల్ మీడియా తదితర వేదికల ద్వారా రాష్ట్ర దేశ ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులకు చేరేలా విస్తృత ప్రచారం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ వర్గాల వారిని పలువురిని భాగ స్వామ్యం చేసి ఘనంగా పండుగ వాతావరణంలో ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ను నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ ముంబై, శ్రీ సిటీ వంటి తదితరులను కూడా భాగస్వామ్యం చేయడం జరుగుతున్నదనీ అన్నారు. ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 నిర్వహణ ఐదు ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామని నేలపట్టు పక్షుల అభయారణ్యం, అటకానితిప్ప షార్ సమీప రహదారిలో, బీవీ పాలెం పులికాట్ సరస్సు, ప్రభుత్వ జూనియర్ కళాశాల సూళ్లూరుపేట, శ్రీ సిటీ ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని, వివిధ కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సదరు ప్రాంతాలలో ఇంచార్జి అధికారులను ఏర్పాటు చేయడం జరుగుతుందని విస్తృతమైన ఏర్పాట్లపై అధికారులకు సిబ్బందికి విధుల కేటాయింపు ఉంటుందని తెలిపారు. ఇందు కొరకు సదరు ఉత్సవాలు నిర్వహించే ప్రాంతాలలో రహదారుల మరమ్మత్తులు, పరిశుభ్రత, వేదిక ఏర్పాటు, బందోబస్తు, త్రాగు నీరు, మీడియా, మెడికల్ క్యాంపు ఏర్పాట్లు, అగ్నిమాపక శాఖ వారు ఫైర్ సేఫ్టీ, ప్రోటోకాల్ తదితర ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు పక్కా ప్రణాళిక తయారుచేసి అధికారులకు విధులు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే మత్స్య శాఖ అధికారులు పులికాట్ సరస్సు నందు బోటు ప్రయాణానికి అవసరమైనన్ని బోట్లు, ట్రిప్పులు ఎన్ని నిర్వహిస్తారు అని ప్రణాళిక ఏర్పాటు, విధుల కేటాయింపు, లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లు, రోప్ తదితర సామాగ్రి అందుబాటుతో ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా బోటు ప్రయాణంలో అన్ని రకాల జాగ్రత్తలు చేపట్టి, పర్యవేక్షించాలని మత్స్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత అధికారులు వారి శాఖకు చెందిన ప్రతిపాదనలు ఏమైనా ఉంటే త్వరితగతిన సమర్పించి ఆమోదం పొంది పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి, డిఎఫ్ఓ, జిల్లా పర్యాటకశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, ఏపీటీడీసి ఈఈ సుబ్రమణ్యం, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సంతోష్ నగర్ లో అక్రమ దుకాణాల తొలగింపు

హైదరాబాద్: ఫుట్పాత్ల ఆక్రమణలపై సంతోష్ నగర్ పోలీసులు కొరడా ఝుళిపించారు.సైదాబాద్ చౌరస్తా నుంచి సైదాబాద్ కాలనీ వరకుఫుట్ పాత్ లపైఇష్టారాజ్యంగా ఆక్రమించుకున్న దుకాణాలను తొలగించారు. బల్దియా, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఫుట్పాత్లపై ఉన్న ఆక్రమణల. తో పాటు. జ్యూస్ బండ్లు, చాయ్ బండ్లు మిర్చి , టిఫిన్ బండ్లను తొలగించారు. పొట్టకూటి కోసం చిరు వ్యాపారాలు చేస్తున్న తమపై అధికారులు ప్రతాపం చూపిస్తున్నారని చిరు వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేశారు....

# ఇమామ్ లకు వేతనాల కొనసాగింపు హర్షణీయం

బద్వేలు : మశీదు ఇమామ్, మౌజన్ లకు అందచేస్తున్న వేతనాలను కొనసాగిస్తూ ప్రభుత్వం జీఓ జారీచేయడం హర్షణీయమని తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్ బాషా హర్షం వ్యక్తం చేశారు.బద్వేలు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనాలను కొనసాగిస్తూ జీఓ జారీచేయడం హర్షణీయమన్నారు. చంద్రబాబు నాయుడు ముస్లిం ల పక్షపాతి అని, ఇమామ్ , మౌజన్ లకు దేశంలో ఎక్కడా లేనివిధంగా అవశేష ఆంధ్రప్రదేశ్ లో మొట్ట మొదటి సారి వేతనాలను అందచేసిన ఘనత టిడిపి ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ముస్లిం లకు అన్యాయం జరిగిందన్నారు.దుల్హన్, తోఫా, మైనార్టీ కార్పొరేషన్ ఋణాలు తదితర పథకాలు అటకెక్కాయన్నారు. చంద్రన్న హయాంలో ముస్లిం లు తిరిగి అభివృద్ధి పదాన పయనిస్తారని ఆయన ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో సిరిగిరిపల్లె ముస్తఫా, మహబూబ్ బాషా, రఫి, మహ్మద్ రఫీ, సత్తార్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహారాన్ని వృధా చేయకండి

## - ఆహారం మిగిలి ఉంటే సమాచారం ఇవ్వండి

గుంటూరు : దయచేసి ఆహారాన్ని ఇలా చేయకుండానే ఫంక్షన్లలో ఆహారం మిగిలి ఉంటే తమకు సమాచారం ఇవ్వండని, కలియుగములో అన్నదానము మోక్షానికి మార్గమని జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు అన్నారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు కు చెందిన నాదెండ్ల తులశ మ్మ గృహంలో జరిగిన ఫంక్షనలో మిగిలిన ఆహారాన్ని 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుంటూరు ప్రభుత్వ వైద్యశాల వద్దకు వెళ్లి భోజనాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులు గుడిపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆహారాన్ని వృధా చేయవద్దని మిగిలిన ఆహారం గురించి సమాచారం ఇస్తే ఆ ఆహారాన్ని తెచ్చి పేదలకు పెడతారని వివరాలకు 888677 7767,9848977677 నంబర్లకు సమాచారం ఇవ్వొచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి ప్రతినిధులు బెజ్జం నాగేశ్వరరావు, గోగులపాటి దాసు, దాసరి విజయ్ బెన్ని బాబు, సయ్యద్ ఖాసిం భాష తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా 150 మందికి మిగిలిన ఆహారాన్ని పంపిణీ చేశారు.

# గులాబీ ముళ్లేనా..?

## నేతలను చుట్టుముడుతున్న కేసులు



హైదరాబాద్ : అధికారం కోల్పోయిన తర్వాత తొలి ఏడాది బీఆర్ఎస్ పార్టీకి ప్రశాంతంగా గడిచి పోయింది. కేవలం ఢిల్లీ లిక్కర్ కేసు తప్పితే పెద్దగా ఇబ్బందులు రాలేదు. కాకపోతే నేతలు వలస పోవడం కాస్త కుంగ దీసింది. ఇప్పటికే ఆ పార్టీని మేడిగడ్డ బ్యారేజ్ అంశం, విద్యుత్ కొనుగోళ్లు వంటి అంశాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.వీటికి సంబంధించి విచారణ జోరుగా సాగుతోంది. వచ్చే నెల చివరికి నివేదిక రానుంది. దీనికితోడు ఫార్ములా ఈ -రేస్, ఔటర్ రింగ్ రోడ్డు టోల్ కాంట్రాక్టు వంటి కొత్త సమస్యలు తరుముకుంటూ వచ్చేశాయి. దీంతో ఏం చెయ్యాలో తెలియ క తికమకపడుతున్నారు కీలక నేతలు.పదేళ్లు అధికారంలో ఉండడంతో బీఆర్ఎస్ నేతలకు అతి విశ్వాసం అమాంతంగా పెరిగిపోయింది. దాని ఫలితమే ఈ సమస్యలకు కారణం. ఈ లెక్కన కారు పార్టీ నేతలు కోరి తెచ్చుకున్న కష్టాలేనన్న మాట. ఆనాటి పాలకులు చాలా లాజిక్లు మిస్సయ్యారు.రాజకీయ నేతలు ఎక్కువ కాలం అధికారంలో ఉండరన్నది తొలి పాయింట్. రాజకీయాల్లో ఉంటారు.. కానీ అధికారం తక్కువ సమయంలో ఉంటారన్నది రెండోది. అధికారంలో ఉన్నప్పుడు అత్యంత బాధ్యతతో వ్యవహరించాల్సి ఉంటుంది. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే ఎలా ఉంటుందో ఇప్పుడే చూస్తున్నాం.తామే అధికారంలో ఉంటామనే అతి విశ్వాసం కూడా బీఆర్ఎస్ను కిందికి పడేలా చేసింది. ఒక్కోసారి తొందరపాటు చర్యలు నేతల మెడకు చుట్టు కుంటాయి. నిబంధనలు అతిక్రమించి చట్టాలను తమ చేతుల్లోకి తీసుకోవడం మరింత ఇబ్బందులకు గురి చేస్తుంది. అధికారం పోయిన తర్వాత పైసమస్యలు నష్టాన్ని చేకూరుస్తాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.కేటీఆర్ చేసిన పనే ఇందుకు ఓ ఎగ్జాంపుల్. గత ప్రభుత్వంలో కేటీఆర్ షాడో ముఖ్యమంత్రి అని చాలామంది నేతలు ఆఫ్ ద రికార్డులో చెబుతారు. నన్నెవరు ఏం చేస్తారు.. అధికారం మా శాశ్వతం అని అనుకున్నారు. అదే ఆయనకు ఇబ్బందులు తెచ్చిపెట్టింది.ఫార్ములా ఈ -రేస్ గురించి కేబినెట్ దృష్టికి తెస్తే సంతకాలు పెట్టకుండా ఆపే శక్తి ఎవరికైనా ఉందా? కేబినెట్ అప్రూవల్ అనేది ఐదు నిమిషాల పని. హెచ్ఎండీఏకు ఎలాగూ కేటీఆర్ డిపార్ట్మెంట్. దానికి ఛైర్మన్ ముఖ్యమంత్రి, ఉపాధ్యక్షుడు కేటీఆర్. ఇక ఫైనాన్స్ డిపార్టుమెంట్ క్లియరెన్స్ గురించి అప్పటి మంత్రి హరీష్రావు ఫోన్ చెప్పినా సరిపోయేది. ఆ తర్వాత ఆర్బీఐ నుంచి అనుమతి ఈజీగా అయ్యేది.వీటిని కేటీఆర్ ఎందుకు ఉపయోగించులేదన్నది అసలు విషయం. అంటే దీని వెనుక ఏదో జరిగిందన్న చర్చ తెలంగాణ వ్యాప్తంగా మొదలైపోయింది. ఫార్ములా ఈ-రేస్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అరెస్ట్ చేస్తే జైలుకి వెళ్లి పుస్తకాలు చదువుతానని ఓపెన్ గా చెప్పారు కేటీఆర్. పాదయాత్ర చేసి మళ్లీ అధికారంలోకి వస్తామని నోరు జారడం వంటివి ఒక్కోసారి వెంటాడుతాయి.ముఖ్యనేతలకు కేసులు వెంటాడడంతో ఏం చెయ్యాలో దిక్కుతోచని స్థితిలో పడ్డారు మిగతా నేతలు. జరుగుతున్న పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తున్నారు. కుదురుకుంటే ఓకే.. లేకుంటే అన్నీ సర్దుకుని కారు దిగే ఆలోచన కొందరున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.

# భూ భారతిలో కీలక సూచనలు

హైదరాబాద్ : తెలంగాణ భూ భారతి - 2024 బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. దీంతో రాష్ట్రంలో కొత్త రెవెన్యూ చట్టం అమల్లోకి రానుంది. ఇప్పటి వరకు ఉన్న ధరణి స్థానంలో ఇకపై భూ భారతి రానుంది. కొత్త చట్టంలో కీలక అంశాలు ఉన్నాయి.తెలంగాణ అసెంబ్లీ సమావేశాల వేళ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి బిల్లుకు సభ ఆమోదముద్ర వేసింది. అర్వోఆర్-2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ఇకపై రాష్ట్రంలో ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమల్లోకి రానుంది.


ప్రస్తుతం ఉన్న ధరణి రికార్డులను పూర్తిగా ప్రక్షాళన చేయనున్నారు. కొత్త చట్టం కింద రికార్డులను నమోదు చేస్తారు. గతంలో రద్దు చేసిన అనుభవదారుడి కాలమ్ ను మళ్లీ తీసుకురానున్నారు. అనుభవదారుడికి ఈ చట్టం రక్షణగా నిలువనుంది. దీంతో చాలా మంది రైతులకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉంటుందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.తప్పులను సవరణతో పాటు పాస్ పుసక్తాలు రాని వాళ్ల సమస్యలను సత్వరమే పరిష్కరించనున్నారు. ఇందుకోసం తహశీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్లకు అధికారం ఉండనుంది. రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత వెనువెంటనే మ్యుటేషన్ జరిగి పాస్ పుస్తకం వస్తుంది.కొత్త చట్టం ప్రకారం మ్యుటేషన్కు మ్యాప్ తప్పనిసరిగా ఉంటుంది. వారసత్వ భూముల విషయంలో తప్పులు జరగకుండా చర్యలు చేపట్టారు. క్షేత్రస్థాయి విచారణ తర్వాతే ప్రక్రియ ముందుకు సాగుతుంది. నిర్ణీత కాలంలో విచారణ చేసిన తర్వాతనే పాస్ పుస్తకాలు జారీ అవుతాయి.చాలా ఏళ్లుగా 38ఇ, ఓఆర్సీ, లావణి పట్టా వంటి భూముల సమస్యలు ఉన్నాయి. వీటికి పాస్ పుసక్తాలు కూడా లేవు. అయితే కొత్త చట్టం ప్రకారం పాస్ బుక్ లు జారీ అవుతాయి. ఆర్డీవో ద్వారా ఇచ్చే అవకాశం ఈ చట్టం కల్పిస్తుంది. అంతేకాకుండా గ్రామకంఠం, ఆబాదీలపై కూడా హక్కులు దక్కనున్నాయి. భూ సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో రెండెంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు కానుంది.భూ-భారతితో ఎవరైనా ఎక్కడి నుంచైనా భూముల వివరాలను చూసుకునేలా డిస్ప్లే చేస్తారు. గతంలో ఉన్న 33 మాడ్యూళ్లు కాకుండా.. ఆరు మాడ్యూళ్లు మాత్రమే అందుబాటులో ఉంటాయి. ప్రతి భూకమతానికి భూ ఆధార్ ఉండనుంది. హక్కుల బదలాయింపు జరగ్గానే గ్రామ పహాణీలో నమోదయ్యేలా చర్యలు తీసుకుంటారు. 2014 జూన్ 2 ముందుకు జరిగిన సాదా బైనామాలను కూడా క్రమబద్ధీకరించనున్నారు. భూ సమస్యలు ఉన్న రైతులకు ఉచితంగా న్యాయ సలహాలు ఇచ్చేలా కొత్త చట్టంలో రూపకల్పన చేశారు.ఈ బిల్లుపై మాట్లాడిన బీజేపీ, ఎంఐఎం, సీపీఐ.. పలు సవరణను సూచించింది. దీనిపై కూడా చర్చించి మార్పులపై ప్రకటన చేస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభలో చెప్పారు.

# కాసులు కురిపిస్తున్న ఫ్యాన్సీ నెంబర్లు

హైదరాబాద్ : తెలంగాణ రవాణా శాఖకు ఫ్యాన్సీ నంబర్లు వరంగా మారాయి. కోట్లాది రూపాయల ఆదాయాన్ని సమకూర్తుస్తున్నాయి. ముఖ్యంగా ఖైరతాబాద్ పరిధిలో వీటికి డిమాండ్ ఉంది. 3, 6, 9 నంబర్లకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు.తెలంగాణ రవాణా శాఖకు ఫ్యాన్సీ నంబర్లు కోట్లాదీ రూపాయల ఆదాయాన్ని తీసుకొస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఆదాయం రూ.100 కోట్లకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో మొత్తం 56 రవాణా శాఖ కార్యాలయాలుండగా.. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల పరిధిలోనే ఫ్యాన్సీ నంబర్లకు ఎక్కువ డిమాండ్ ఉంది.రవాణా శాఖ ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.90 కోట్ల వరకు ఆదాయం వచ్చింది. దాంట్లో కేవలం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 3 జిల్లాల రవాణా శాఖ కార్యాలయాల్లో సుమారు రూ.74 కోట్ల ఆదాయం వచ్చింది. డబ్బున్నవారు ఎక్కువగా ఉండే ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయ పరిధిలో ఫ్యాన్సీ నంబర్లకు విపరీతంగా డిమాండ్ ఉంది.ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయం సిరీస్ నంబరు 09 కావటంతో.. ఇక్కడి ఫ్యాన్సీ నంబర్లకు డిమాండ్ అధికంగా ఉంది. 1, 9, 99, 999, 9999 దక్కించుకునేందుకు వాహనదారులు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాది 9999 నంబరుకు వేలంలో ఓ వాహనదారుడు రూ.25.5 లక్షలు వెచ్చించారంటే.. ఫ్యాన్సీ నంబర్ల ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.రవాణా శాఖ ఫ్యాన్సీ నంబర్ల కోసం వేలం నిర్వహిస్తోంది. దీంట్లో పాల్గొనేందుకు వాహనదారుల నుంచి ఫీజు వసూలు చేస్తారు. అది రూ.5 నుంచి రూ.50 వేల వరకు ఉంటుంది. అయితే.. ఫీజు రూపంలో చెల్లించే డబ్బు కంటే.. వేలం ద్వారానే ఎక్కువ ఆదాయం వస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రేటర్లో ప్రత్యేక నంబర్ల కోసం 73 వేల 463 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఫీజు రూపంలో రూ.32.57 కోట్లు వస్తే.. వేలం ద్వారా రూ.40.99 కోట్ల ఆదాయం వచ్చింది.తెలంగాణలో 0333, 0666, 0999, 0234, 1234, 0001, 0009, 0003, 0786 నంబర్లకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అయితే.. ఎక్కువమంది 9 నంబర్కు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ కారణంగానే ఖైరతాబాద్ కార్యాలయానికి ఎక్కువ ఆదాయం వస్తోందని చెబుతున్నారు. చాలామంది ప్రముఖులు ఇక్కడే నంబర్లు తీసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు.

# మూడు పార్టీలు.. తగ్గేదెలే..

## 2024 రౌండప్...




హైదరాబాద్ : మరికొన్ని రోజుల్లో 2024 కాలగర్భంలో కలవబోతోంది. రాజకీయ సంచలనాలతోనే 2024లో అడుగు పెట్టాం. అప్పుడే 12 నెలలు గడిచాయి. ఎన్నికలు ముగిసినా.. ఏడాదంతా తెలంగాణ రాజకీయాలు మంచి కాకమీద కొనసాగాయి. కాంగ్రెస్లో జోష్ కనిపించగా, బీఆర్ఎస్కు కష్టాలు తప్పలేదు. ఇక బీజేపీ స్లో అండ్ స్టడీ అన్నట్లుగా రాజకీయాలు సాగుతున్నాయి. ప్రస్తుతం ఏ పార్టీ సంతృప్తిగా, సంతోషంగా లేదు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నెల రోజులకు కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టాం. ఏడాదంతా సాఫీగా సాగిపోతుందని అంతా అనుకన్నారు. రాజకీయాలు కొన్నాళ్లు సైలెంట్ అవుతాయని భావించాం. కానీ, తెలంగాణలోని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ ఎక్కడా తగ్గడం లేదు. అలసట లేకుండా ఎన్నికల తర్వాత కూడా అగ్రెసివ్ రాజకీయాలు నడుపుతున్నాయి. లోక్సభ ఎన్నికలు ఉండడంతో మూడు పార్టీలు దూకుడు కొనసాగించాయి. అలుపెరగని రాజకీయాలు చేశాయి. పార్లమెంటు ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్, బీజేపీకి అనుకూలంగా రాగా, బీఆర్ఎస్ను తీవ్రంగా నిరాశపర్చాయి. కనీసం ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. లోక్సభ ఎన్నికల తర్వాత కూడా పార్టీలు హైస్పీడ్ పాలిటిక్స్ కొనసాగిస్తున్నాయి. లోకసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ డక్ ఔట్ అయింది. 17 లోక్సభ స్థానాల్లో ఒక్కటి కూడా గెలుచుకోలేకపోయింది. కాలి తుంటి ఎముక విరిగినా లోక్సభ ఎన్నికల్లో గెలిచి సత్తాచాటాలని గులాబీ బాస్ కేసీఆర్ అనుకున్నారు. ఈమేరకు బస్సుయాత్ర చేశారు. అధికార కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై విమర్శనాస్త్రాలు సంధించారు. కానీ పసలేని విమర్శలతో బీఆర్ఎస్కు ఎలాంటి లాభం జరుగలేదు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వస్తుంది, చక్రం తిప్పుతామని ఇలా ఎన్నెన్నో చెప్పారు. కానీ, ఎన్నికల ఫలితాలు గులాబీ పార్టీకి షాక్ ఇచ్చాయి. ఒక్క సీటుకూడా గెలుచుకోలేదు. మరీ దారుణం ఏమిటంటే? సంగానికిపైగా సీట్లలో డిపాజిట్ కోల్పోయింది. ఈ పరిణామాన్ని బీఆర్ఎస్ అస్సలు ఊహించలేదు. ఇక ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ చెరో 8 స్థానాలు గెలుచుకున్నాయి. హైదరాబాద్లో పాగా వేయాలనుకున్న బీజేపీ ఆశలు నెరవేరలేదు. ఎంఐఎం తన ఒక్క స్థానం నిలబెట్టుకుంది. బీఆర్ఎస్ ఓటుబ్యాంకు దారుణంగా పడిపోయింది. ఆ ఓట్లుపూర్తిగా బీజేపీకి బదిలీ అయ్యాయి. అప్పటి నుంచి కేసీఈఆర్ ఫామ్హౌస్కే పరిమితమయ్యారు. ఒక్క రోజు అసెంబ్లీకి వచ్చారు. కేటీఆర్, హరీశ్ పార్టీని జోడెద్దుల్లా నడిపిస్తున్నారు. ఇటీవలే కవిత యాక్టివ్ అయ్యారు. లోక్సభ ఎన్నికలు ముందు కవితను ఈడీ అరెస్టు చేసింది. దాదాపు 5 నెలలు ఆమె తిహార్ జైల్లో ఉన్నారు. లోక్సభ ఎన్నికల సమయంలో ఆమె జైల్లోనే ఉన్నారు.తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్కు 2023 చివరి నుంచి గడ్డు పరిస్థితులు మొదలయ్యాయి. 2024లో అది కంటిన్యూ అయింది. ఒక్క లోక్సభ సీటు గెలవలేదు. కవిత లిక్కర్ కేసులో అరెస్ట్ అయింది. కవిత అరెస్టు తమకు కలిసి వస్తుందని గులాబీ నేతలు భావించారు. కానీ, కవితను అరెస్టు చేయడం మంచిదే అన్నట్లుగా తెలంగాణ ఓటర్లు బీఆర్ఎస్కు తీర్పునిచ్చారు. ఇక లోక్సభ ఎన్నికల సయంలో మొదలైన వలసలు లోక్సభ ఎన్నికల తర్వాత వరకు కొనసాగాయి. గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు 10 మంది కాంగ్రెస్లో చేరారు.

ఆరుగురు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేపై అనర్హత వేటు కోసం బీఆర్ఎస్ చేసిన ప్రయత్నాలు కూడా బెడిసి కొట్టాయి. పార్టీకి రిలీఫ్ ఏమిటంటే.. కేటీఆర్, హరీశ్రావు యాక్టివ్ గా పోరాడడమే.2023 నవంబర్లో జరిగిన ఎన్నికల్లోసంచలన విజయం సాధించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్కు 2024 పెద్దగా నష్టం చేకపోయినా.. చెప్పుకోదగిన లాభం కూడా చేయలేదు. పైగా అసంతృప్తి కొనసాగుతోంది. పార్లమెంటు ఎన్నికల్లో 13 గెలుస్తామని సీఎం రేవంత్రెడ్డి చెప్పారు. కానీ, కేవలం సింగిల్ డిజిట్ 8కే పరిమితమైంది. బీజేపీ, బీఆర్ఎస్కు చెందిన బలమైన నేతలను కాంగ్రెస్లో చేర్చుకున్నారు. కానీ 8 స్థానాలకే పరిమితమైంది. ఇక మంత్రివర్గ విస్తరణ జరగడం లేదు. 12 మందితో ప్రభుత్వం ఏర్పాటు చేయగా, ఇప్పటికీ అదే కొనసాగుతోంది. మంత్రి పదవుల కోసం వేచి చూస్తున్న వారిలో అసంతృప్తి పెరుగుతోంది. ఇక బీఆర్ఎస్ అధికార పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అన్నిరకాలుగా దాడిచేస్తోంది. ఇక ఇటీవలే తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించారు. దీంతో ఎవరికి లబ్ధికలుగుతుందో చూడాలి.తెలంగాణలో బీజేపీ స్లో అండ్ స్టడీ ఫార్ములాను అనుసరిస్తోంది. బండిసంజయ్ అధ్యక్షుడిగా పార్టీని పరుగులు పెట్టించారు. కానీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు అధిష్టానం సంజయ్ను తప్పించి కిషన్రెడ్డికి బాధ్యతలు అప్పగించింది. కిషన్రెడ్డి నాయకత్వంలో పార్టీకి పెద్దగా ప్రయోజనాలు చేకూరలేదు. అయినా లోక్సభ ఎన్నికల్లో ఓటర్లు బీజేపీకి భారీగా ఓట్లు వేశారు. బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి కలిసి వచ్చాయి. కేంద్ర మంత్రిగా, తెలంగాణ అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు నిర్వహించడం లేదు. సీనియర్లు, పాత, కొత్త నేతల మధ్య సమన్వయం కుదరడం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ 8 స్థానాలుగ ఎలిచింది. బీజేఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్రెడ్డి విఫలమయ్యాడు. అదికూడా బీజేపీకి మైనస్గా మారింది. 2025లో అయినా బీజేపీ జాతకం మారుతుందో లేదో చూడాలి.

# అర్ధరాత్రి పూజలు తగ్గేదేలే..

శ్రీకాళహస్తి : మళ్లీ మొదలైన రాహు కేతు "దీపాలు"... ఆగని వ్యాపారుల ఆగడాలు... నిలువునా మోసపోతున్న భక్తులు... శ్రీకాళహస్తిలో వ్యాపారుల ఆగడాలు మళ్లీ మొదలయ్యాయి. ఆరు బయట నిద్రపోతున్న భక్తులను అర్ధరాత్రి తర్వాత లేపి రాహుకేతు దీపాలు పెట్టిస్తున్నారు. పసుపు దారాలను బలవంతంగా అంటగడుతున్నారు. భక్తుల నుంచి రూ. 200 నుంచి రూ.500 వరకు వసూలు చేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి దూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులు నిలువునా మోసపోతున్నారు. నాలుగు నెలల క్రితం వ్యాపారులు శివయ్య గోపురం వద్ద షెడ్లలో నిద్రపోయే భక్తులను అర్ధరాత్రి తర్వాత రెండు గంటలకు లేపి స్నానం చేయకుండా దీపాలు పెడితే రాహు కేతు దోషాలు పోతాయని నమ్మబలికి దీపాలు, పసుపు దారాలను అంటగట్టేవారు. దీనిపై దేవస్థానం అధికారులకు సమాచారం రావడంతో సుమారు 20 రోజులకు పైగా రాత్రి పూట హోం గార్డులు, సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేశారు. దీంతో వ్యాపారులు గప్ చిప్ అయిపోయారు. గత వారం రోజులుగా వ్యాపారుల ఆగడాలు మళ్లీ మొదలయ్యాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చి ఆలయం చుట్టుపక్కల నిద్రపోయే భక్తులను లేపి కల్తీ నెయ్యి దీపాలు, పసుపు దారాలను బలవంతంగా చేతుల్లో పెట్టి 200 రూపాయలను వసూలు చేసి మోసగిస్తున్నారు. ఇక్కడ పూజా విధానాలు తెలియని భక్తులు వ్యాపారుల ఆగడాలతో మోసపోతున్నారు. ఆలయంలో జరిగే రాహు కేతు పూజల ద్వారా శాంతి జరుగుతుందని భావిస్తున్న భక్తులు వ్యాపారుల రూపంలో ఉన్న రాహు కేతులతో మోసపోతున్నారు. వ్యాపారులకు కొందరు అండగా ఉన్నారనే ప్రచారం కూడా ఉంది. దేవస్థానం అధికారులు స్పందించి ఆరు బయట నిద్రపోయే భక్తులకు భద్రత కల్పించడంతోపాటు వ్యాపారుల ఆగడాలను శాశ్వతంగా అరికట్టాలని భక్తులు కోరుతున్నారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయండి

## శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ డిమాండ్

హైదరాబాద్ : అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని, శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ డిమాండ్ చేసారు. ఈ మేరకు సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికుమార్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకపక్క జిహెచ్ఎంసి ని మరోపక్క తెలంగాణ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తూ అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్నారు.ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు ప్రతిరోజు పేపర్లలో టీవీలలో వీళ్ళ గురించి వస్తుంది కానీ చర్యలు మాత్రం తీసుకోవడం లేదు సర్కిల్ 16 సర్కిల్ 15 లో టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేసారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని టౌన్ ప్లానింగ్ అక్రమాలపై నివేదిక సమర్పించి వీళ్లను వీళ్ళపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సీఎం గారిని కోరడం పెరుగుతుంది తెలంగాణ ప్రభుత్వం జీతాలు తీసుకుంటూ అక్రమ నిర్మాణదారుల నుంచి డబ్బులు తీసుకోవడం దేనికి సంకేతం దీనిపై సమగ్ర విచారణ జరిపించి ఈ అధికారుల పై చర్య తీసుకోవాల్సిందిగా సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ శ్రీ రవి కుమార్ గారికి నివేదిక సమర్పించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా జిహెచ్ఎంసి కమిషనర్ గారితో మీటింగ్ అని చెప్పి సరైన సమయానికి డ్యూటీకి రావడం లేదని ఆరోపించారు.

# 2018 బ్యాచ్ పరిశోధక విద్యార్థుల సబ్మిషన్ గడువును సంవత్సర కాలం పొడిగించాలి

## ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్,ఓఎస్డి లకు వినతిపత్రం అందజేసిన విద్యార్థి సంఘాల నాయకులు,పరిశోధక విద్యార్థులు.



హైదరాబాద్,డిసెంబర్23, (ప్రజా కలం ప్రతినిధి)

2018 బ్యాచ్ పరిశోధక విద్యార్థుల సబ్మిషన్ గడువును సంవత్సర కాలం పొడిగించాలని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్,ఓఎస్డి లకు సోమవారం విద్యార్థి సంఘాల నాయకులు,పరిశోధక విద్యార్థులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు మరియు పీ.హెచ్డీ పరిశోధక విద్యార్థులు మాట్లాడుతూ 2018 సంవత్సరంలో జాయిన్ అయిన పీహెచ్.డి విద్యార్థులు కరోనా లాక్ డౌన్ వల్ల 2020 నుండి 2022 వరకు రెండు సంవత్సరాల కాలంపాటు పరిశోధన ఆగిపోయిందని,గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి మొదటి తరంగా పరిశోధన చేస్తున్న విద్యార్థులకు పెల్లోషిప్స్ లేక అనేక ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందన్నారు కదా. అనేక ఆర్థిక సమస్యలతో సతమవుతున్న సందర్భంలో యూనివర్సిటీ యంత్రాంగం డెడ్ లైన్ లు పెట్టడం వల్ల అనేక ఇబ్బందులకు గురై సబ్మిషన్ చేయలేకపోతున్నారు అని చెప్పారు.

పీ.హెచ్డీ పరిశోధనకు మాకు అదనంగా సంవత్సరకాలం పాటు గడువును పొడగించాలనీ, ప్రోగ్రెస్ సెమినార్-2కు మరియు రిసెర్చ్ డిజైన్ సెమినార్ కు కూడా అనుమతి ఇవ్వాలని అదేవిధంగా ఫ్రీ పీహెచ్డీ విద్యార్థులు మరోసారి పరిక్ష రాసేందుకు అనుమతి కల్పించాలని కోరడం జరిగింది. 2016-17 బ్యాచ్ పరిశోధకుల అడ్మిషన్ కు కూడా అనుమతి ఇవ్వాలని కోరడం జరిగింది. దీనికి రిజిస్ట్రార్,ఓ.ఎస్.డి లు సానుకూలంగా స్పందించారని. వీసీ దృష్టికి తీసుకెళ్తామ చెప్పారన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ,డిబిఎస్ఏ రాష్ట్ర కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్,టి ఎస్ పీ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు వలిగొండ నరసింహా,ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు అరుణ్,విద్యార్థి నాయకులు కాంతి ప్రణయ్ కుమార్,కాంపాటి వెంకన్న,సామ్రాట్ అజయ్,జన్నపాల మహేష్,సైదులు,వంశీ, ఆంజనేయులు,రాంమూర్తి,అరవింద్ వివిధ విభాగాల పరిశోధక విద్యార్థులు శ్రీనివాస్,వాణి, అలేఖ్య,నాగమ్మ, చందు, వెంకటేష్,రాకేష్, రాఘవేంద్ర ప్రసాద్,రవి,సంపత్ కుమార్, నాగేశ్వరరావు,ప్రవీణ్, కొమురయ్య, మృత్యుంజయ్,హేమ సుందర్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహా వేడుకల్లో అధికారులు

నాగిరెడ్డిపేట్ డిసెంబర్23ప్రజాకలం

నాగిరెడ్డిపేట్ మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న సాయి ప్రకాష్ వివాహా వేడుకల్లో పలువురు అధికారాలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ మాజీ జెడ్పిటీసీ మనోహర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్,ఎంపీవో ప్రకాష్.మాజీ ఎంపీవో శ్రీనివాస్ పంచాయతి కార్యదర్శులు కార్తీక్,సంతోష్,మల్లికార్జున్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరు కోసం కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

మల్కాజిగిరి,డిసెంబర్ 23, (ప్రజా కలం ప్రతినిధి)



మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఉత్తమ్ నగర్, మల్లికార్జున్ నగర్,గౌతమ్ నగర్ తదితర కాలనీలోని అభివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేయాలని సోమవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలాంబర్తిని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మర్యాదపూర్వక కలిసి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ లోని పలు కాలనీలు, బస్తీల అభివృద్ధి కొరకు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కమిషనర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని,దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## కొత్తపల్లి పాఠశాలలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు,

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి డిసెంబర్ 23.

జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా రాయపోల్ మండల పరిధిలోని యుపిఎస్



కొత్తపల్లి పాఠశాలలో కిసాన్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయపోల్ మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశానికి వెన్నుముక రైతు అని, రాను రాను రైతులకు ఎద్దులతో వ్యవసాయం ఎక్కడ చూసినా కనిపించడం లేదని యంత్ర పరికరాలు అందుబాటులోకి వచ్చినప్పటినుండి వ్యవసాయం చేసేవారు తక్కువగా చేస్తున్నారని ఆయన అన్నారు. ఇలాంటి సమయంలో దేశానికి వెన్నుముక అయినటువంటి రైతులను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు వంశీకృష్ణ, మల్లికార్జున్, స్రవంతి, మంజుల, శృతి, తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మోకు దెబ్బ గజ్వేల్ మండల అధ్యక్షుడిగా భరత్ గౌడ్ నియామకం

గజ్వేల్:23 డిసెంబర్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ గజ్వేల్ మండల అధ్యక్షుడిగా వేముల భరత్ గౌడ్ నియామకమయ్యారు. సోమవారం చేగుంట మండలం కర్నాల్ పల్లి రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్రస్థాయి




సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యం నర్సింలు గౌడ్ ఆధ్వర్యంలో వేముల భరత్ గౌడ్ కు గజ్వేల్ మండల అధ్యక్షుడిగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముత్యం నర్సింలు గౌడ్ మాట్లాడుతూ, గౌడ కులస్తులు సంఘటితం కావాలని మన హక్కులు కాపాడుకోవడం కోసం ఐకమత్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, నూతనంగా ఎన్నికైన భరత్ గౌడ్ కు అభినందనలు తెలిపి గౌడ సమాజం కోసం పనిచేయాలని సూచించారు, అనంతరం భరత్ గౌడ్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ గజ్వేల్ మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ జనరల్ సెక్రెటరీ సిద్ధిరాములు గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండాపురం బాలరాజ్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ మహిళా ప్రెసిడెంట్ బాలగోని రేఖ గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పచ్చిమట్ల స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు




## కరాటే పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థుల ఘనవిజయం

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి డిసెంబర్ 23.

జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థులు రెండు బంగారు రెండు వెండి పథకాలు సాధించారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు, అండ్ స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. డైనమిక్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆదివారం మేడ్చల్ లక్ష్మి ఫంక్షన్ హాల్లో జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొనగా సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణం లచ్చపేట మోడల్ స్కూల్ మేఘన గోల్డ్ మెడల్, శర్వాణి సిల్వర్ మెడల్, గాయత్రి వివేకానంద విద్యాలయం నిశాల్ సిల్వర్ మెడల్, మాస్టర్ మైండ్ స్కూల్ హర్షవర్ధన్ గోల్డ్ మెడల్ సాధించారు. బంగారు వెండి పతకాలు సాధించిన విద్యార్థులను అలానే కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ నీ డైనమిక్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వారు అభినందించారు. అలానే ఆర్ఎస్ఎస్ కాయ్ వ్యవస్థాపకులు మాస్టర్ నగేష్, సురేందర్ తదితులు అభినందించారు.

# వారంలోగా మ్యాప్‌లు సమర్పించాలి..

**హైదరాబాద్ నగరంలో చెరువుల ఆక్రమణ, ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటోంది హైడ్రా. ఈ నేపథ్యంలో ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువుతున్నాయి. వాటి ఆధారంగా ఎక్కడెక్కడ చెరువుల ఆక్రమణకు గురయ్యాయో పరిశీలిస్తోంది హైడ్రా బృందం. అందులో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డుకు (ఓఆర్ఆర్) ఆనుకుని ఉన్న పలు చెరువులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్. చెరువుల ఆక్రమణతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రత్యక్షంగా విచారించారు.**

## హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్..



హైదరాబాద్: ఓఆర్ఆర్ సమీపంలో పలు చెరువులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్. చెరువులలో మట్టిపోయడం, వరద కాలువల్న కనిపించకుండా నిర్మాణాలు చేపట్టడం, తౌతాని కుంట, భగీరథమ్మ చెరువుకు వెళ్లే కాలువ లింకు తెగటంతో ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బందులు పడుతున్నట్టు స్థానికులు ఫిర్యాదు చేయడంతో తనిఖీ చేపట్టారు. నానక్‌రామ్‌గూడకు సమీపంలోని తౌతానికుంట, భగీరథమ్మ చెరువు, నార్సింగిలోని నెక్నాంపూర్ చెరువులు ఆక్రమణకు గురవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా చెరువుల్లోకి వరద నీరు చేరకుండా కాలువలను మళ్లించడం, మూసివేయడంపై విచారణకు ఆదేశించారు.

చెరువులను పరిశీలించేందుకు వచ్చిన హైడ్రా కమిషనర్‌కు పలువులు స్థానికులు తమ సమస్యలు వినిపించారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ఖాళీస్థలం నుంచి వర్షపు నీరు వెళ్లే రహదారులు మూసుకుపోవడంతో సమీపంలో ఉన్న అపార్టుమెంట్‌లోకి వరద నీరు వచ్చి చేరుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు స్థానికులు. వరదనీరు తౌతాని కుంట ద్వారా భగీరథమ్మ చెరువుకు చేరేలా చేసి ఇబ్బంది తొలగించాలని విజ్ఞప్తి చేశారు. కొందరు చెరువులకు ఆనుకుని ఉన్న తమ స్థలాలను కాపాడాలని కోరగా.. పూర్తి వివరాలు హైడ్రాకు సమర్పిస్తే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్.

నానక్‌రామ్‌గూడకు సమీపంలోని వరదనీటి కాలువలపై ఉన్న అక్రమ నిర్మాణాలు, దుకాణాలు వెంటనే తొలగించాలని ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, నీటిపారుదల, జీహెచ్ఎంసీ(గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్), హెచ్ఎండీఏ (హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ) అధికారులను సంప్రదించి సమగ్ర నివేదిక సమర్పించాలని చెప్పారు. గ్రామీణ మ్యాప్‌లతో పాటు.. నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, సర్వే ఆఫ్ ఇండియా, తెలంగాణ విభాగాలకు చెందిన మ్యాప్‌లతో పూర్తి స్థాయి పరిశీలన జరిపించి వారం రోజుల్లోగా నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టై బెల్టులు అందజేత,

గజ్వేల్:23 డిసెంబర్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ మండలం బూరుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు టై బెల్టులు, ఇంగ్లీష్ ల్యాబ్ మెటీరియల్, స్పోకెన్ ఇంగ్లీష్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కిష్టారెడ్డి, పాఠశాల అధ్యాపకుడు, లయన్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ టీచర్ సత్యనారాయణ మాట్లాడుతూ, మానవ సేవే మాధవసేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం బుక్స్ మరియు బుక్స్ మెటీరియల్ అందజేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో బూరుగుపల్లి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, టై బెల్టులు మరియు బుక్ మెటీరియల్ అందజేయడం అభినందనీయమని లయన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్, లయన్ సంజయ్ గుప్తా, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ పరమేశ్వర చారి, లయన్ మల్లేశం గౌడ్, లయన్ దొంతుల సత్యనారాయణ, టీచర్లు శ్రీనివాస్, అర్జున్, శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ రఫీఖ్, కవిత, లక్ష్మీ ప్రసన్న, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




## కేంద్ర ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేసిన బండి సంజయ్

సికింద్రాబాద్, : హకీంపేట్ లోని నిసా కేంద్రంలో రోజ్ గార్ మేళాలో భాగంగా కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన వారికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నియామక పత్రాలు అందజేశారు. 340 మందికి నియామక పత్రాలు అందజేసిన బండి సంజయ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా నియమితులైన వారికి అభినందనలు తెలిపారు. ఇప్పటికే 8.50 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. 10 లక్షల మందికి ఉద్యోగ కల్పన ఇవ్వాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యం అని ఆయన వెల్లడించారు. సీఐఎస్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, ఐఐటీ లలో ఉద్యోగాలు రావడం సంతోషంగా ఉందన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందరికీ చేరలన్నదే బీజేపీ పార్టీ ఆకాంక్ష అని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో అన్ని శాఖలకు సంబంధించిన ఖాళీలను భర్తీ చేస్తున్నామన్నారు. ఆర్థిక




వ్యవస్థలో ప్రపంచంలో భారతదేశం 3వ ఆర్థిక శక్తిగా ఎదిగిందని బండి సంజయ్ పేర్కొన్నారు. దళారీలు, కోర్టు కేసులు, పేపర్ లీకేజీలు లేకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టింది కేవలం మోదీ ప్రభుత్వమే అన్నారు. స్టార్ట్ ఆప్ ఇండియాలతో ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన చేయడంతో కీలక పాత్ర పోషిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.

# వీధి వ్యాపారులకు న్యాయం చేయండి

## -టౌన్ వెన్డింద్ మెంమర్ అఖిల్

## - నార్త్ జోన్ కమిషనర్ కు వినతీ పత్రం అందించిన బాధితులు






హైదరాబాద్, డిసెంబర్ 23 (ప్రజాకలం ప్రతినిధి):

ట్రాఫిక్ కు అంతరాయం కలిగేలా వ్యాపారం చేస్తున్న వారి పై ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకుంన్న విషయం అందరికి తెలిసిందే కాగా ఇలా వ్యాపారం కోల్పోయిన వారి సంఖ్య ఎంతో తెలిస్తే గుండె పగిలిపోతుంది. గ్రేటర్ హైదరాబాద్ లో సమారు 1.65 లక్షల మంది రోడ్డు పక్కన వ్యాపారం చేస్తున్నారు. వీరందరికి స్థానిక గ్రేటర్ మున్సిపాల్టీ, పోలీసు విభాగంకు చెంది అధికారుల కమిటి సాయంతోనే గుర్తింపు కార్డులు అందజేశారు.అదే టౌన్ వెండింగ్ కమిటి ఆ కమిటీలో 40శాతం వ్యాపారం చేసే వారికి స్థానం లభించగా,60శాతం మంది అధికారులే ఉన్నారు. తాజాగా గ్రేటర్ హైదరాబాద్ లో ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నాయని పోలీసులు గుర్తించి ఆయా ప్రాంతాల నుంచి వారివారి వ్యాపార బండ్లను తొలగించారు. దీనితో వేలాది మంది వీధి వ్యాపారులు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. గ్రేటర్ లో1.65 లక్ష మంది వీధి వ్యాపారులు సికింద్రాబాద్ జోన్ లో బేగంపేట సర్కిల్ 30 పరిధిలో సుమారు వేలాదిమంది రోడ్డు పక్కనే వ్యాపారం చేస్తున్నారు.తాజాగా ట్రాఫిక్ పోలీసులు తీసుకున్న నిర్ణయంతో ఆయా ప్రాంతాల్లోని వ్యాపార కొట్లను నిర్మూలించాని దీనితో వేలాది మంది ఉపాధి కోల్పాయరని నేషనల్ అవకర్ ఫెడరేషన్,జీహెచ్ఎంసీ టౌన్ వెన్డింద్ కమిటి మెంబర్ ఎంఎస్ అఖిల్ స్పష్టం చేశారు.తమకు న్యాయం చేయాలని కోరుతూ నార్త్ జోన్ కమిషనర్ కు వినతీ పత్రం అందజేశారు. 2013 లో సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేయగా 2014 లో ఆనాటి ప్రభుత్వం జీఓ నెంబర్ 11ను విడుదల చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 2020 నుండి సుప్రీ కోర్టు ఆధేశాలు అమల్లోకి వచ్చాయని వివరించారు. ఒక వైపు సుప్రీంకోర్టుకు లోబడే తమకు ప్రభుత్వ అధికారులు గుర్తింపు కార్డులను అందించారని గుర్తు చేశారు.కానీ సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా పోలీసులు బేకాతారు చేసి వీధి వ్యాపారుల పై కొరడాజులిపించారని ఆవేధన వ్యక్తం చేశారు. మరోవైపు వీధి వ్యాపారుల పై ట్రాఫిక్ పోలీసుల తీరును ఎండగట్టేలా హైకోర్టును ఆశ్రయించగా ఈ నెల 24 వరకు పోలీసులు ఎటువంటి తొలగింపులు చేపట్టవద్దని ఆదేశాలు జారీ చేసింది. ఇక స్థానిక బేగంపేట ట్రాఫిక్ సీఐ వీధి వ్యాపారుల సామాన్లను కూడా ధ్వంసం చేశారని ఆవేధన వ్యక్తం చేశారు. హై కోర్టు ఇచ్చే తీర్పుతో తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ కు అంతరాయం కలిగేలా వీధి వ్యాపారం ఉన్నా నిబంధనల ప్రకారం 30 రోజుల ముందుగానే నోటీస్ జారీ చేయాల్సి ఉంది,కానీ ఎక్కడా ఆ నోటీస్ జారీ చేయడం లేదన్నారు. సిటీ మాస్టర్ ప్లానింగ్ లో కూడా వీధి వ్యాపారులను పరిగణలోకి తీసుకోవాల్సిన కోసం ఉందని వివరణ ఇచ్చారు.



## ప్రజా సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కార్పొరేటర్

మల్కాజిగిరి,డిసెంబర్ 23, (ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాంలో సోమవారం ప్రజా సమస్యలపై పలు ఫిర్యాదులను అందజేసినట్లు మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సఫిల్గుడా నుండి నేరేడ్మెట్ వరకు రోడ్డు మధ్యలో డివైడర్ ను ఏర్పాటుకు పరిశీల చేయాలని కోళ్లు నేరేడుమెట్లు అంబేద్కర్ భవన్లో రెండో అంతస్తులు నిర్మాణాలను చేపట్టాలని కోరడంతో పాటు వాటర్ డ్రైన్ ను ఓల్డ్ నేరేడ్మెట్ వరకు పొడిగించాలని ఫిర్యాదు చేయడంతో పాటు ఈఈ లక్ష్మణ్,డిఈ మహేష్, ఏఈ నవీన్ తదితర సంబంధితులతో కలిసి ప్రాంతాలలో సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. సాయినాథపురం నుండి ఏ ఎస్ రావు నగర్ వరకు పోయే దారిలో బీటీ రోడ్డు పునరుద్ధరించాలని త్వరలోనే ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని అధికారులు చెప్పినట్లు కార్పొరేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రవి,నందు యాదవ్,మురళి గౌడ్,సంతోష్,బల్లారి అశోక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్స్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు మల్టిపుల్ పుల్లూరి ప్రకాష్ నియామకం

సంగారెడ్డి డిసెంబర్ 23 ప్రజాకలం ప్రతినిది:



వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ వార్షిక సమావేశం తమిళనాడు లోని మధురై పట్టణంలో అంగరంగవైభవంగా జరిగింది. ఈ సమావేశంలో 2025 సంవత్సరపు అంతర్జాతీయ అధ్యక్షులు శ్రీ ఇరుకుళ్ల రామకృష్ణ సంగారెడ్డి పట్టనానికి చెందిన శ్రీ పుల్లూరి ప్రకాష్ కు అంతర్జాతీయ ఉపాధ్యక్షులు(మల్టిపుల్) గా నియమిస్తూ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా శ్రీ పుల్లూరి ప్రకాష్ మాట్లాడుతూ ఈ పదవీతో తన బాధ్యత మరింత పెరిగిందని, సమాజానికి ఇంకా ఎక్కువసేవ సేవచేసె భాగ్యం కలిగిందని.. తన నియమాకానికి సహకరించిన అంతర్జాతీయ నాయకులు గంప శ్రీనివాస్ చందా శ్రీధర్ కు దన్యవాదములు తెలియజేసారు వాసవి క్లబ్స్ 2025 జిల్లా గవర్నర్ శ్రీ ఇరుకుళ్ల ప్రదీప్ కుమార్ మరియు సంగారెడ్డి సభ్యులు శ్రీ పుల్లూరి ప్రకాష్ కి అభినందనలు తెలియజేసారు



## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు

కూకట్ పల్లి, డిసెంబర్ 23, ప్రజా కలం ప్రతినిధి:

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని హనుమాన్ నగర్, వివేకానంద నగర్ కాలనీలలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను, మరియు సీవరేజ్ లైన్స్ సరిగా లేవని మురుగునీరు ఇంటి లోపలికి వస్తుందని కార్పొరేటర్ దృష్టికి తీసుకువస్తే జిహెచ్ఎంసి ఏఈ నికిల్, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ ప్రియాంక గార్లతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సిసి రోడ్ నీ నాణ్యతతో వేసి క్యూరింగ్ చేసి వీలైనంత తొందరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అలాగే సివరేజ్ లైన్స్ మార్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, ఎర్రన్న, వెంకటయ్య, కాసిం, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం ఆలోచనలు చేయాలి

## -ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సంద్ర

## -ట్రపస, శ్రీ ఆద్య అకాడమీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ




కూకట్ పల్లి, డిసెంబర్ 23, ప్రజా కలం ప్రతినిధి:

విద్యార్థులు చెడు వ్యసనాల వైపు పరుగులు తీయకుండా ఉజ్వల భవిష్యత్తు కోసం ఆలోచనలను సాగించాలని ప్రముఖ సైకాలస్టు, మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సంద్ర విద్యార్థులను కోరారు. తెలంగాణ గుర్తింపు పొందిన అపర్డబుల్ స్కూల్స్ అసోసియేషన్ (ట్రపసా) గ్రేటర్ కుత్బుల్లాపూర్, చింతల్లోని శ్రీ ఆద్య అకాడమీలు సంయుక్తంగా పదవ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ శిక్షణను ఏర్పాటు చేశారు. సోమవారం గాజులరామారంలోని ఎస్జి కన్వెన్షన్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుధీర్ సంద్రతో పాటు సూరారం కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్రెడ్డి, జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్, మండల విద్యాధికారి జెమిని కుమారిలు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. 55 పాఠశాలలకు చెందిన సుమారు 2200 మంది పదవ తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ సంద్ర మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో తల్లిదండ్రులు, గురువులు, సైనికులు, రైతులను మాత్రమే నిజమైన హీరోలుగా గుర్తించి గౌరవించాలన్నారు. సినిమాలలో నటించే హీరోలను తమ జీవితాలకు ఆదర్శంగా తీసుకోవద్దని సూచించారు.

చెడువ్యసనాలకు లోనుకాకుండా ముందుకు వెళ్ళినప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటామని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియెట్ కలిపి మూడు సంవత్సరాలు కష్టపడి చదువుతూ భవిష్యత్తుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటే ఇక జీవితంలో మిమ్మల్ని ఎవరూ ఆపలేరన్నారు. జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ మత్తుపానీయాలు, డ్రగ్స్ మహమ్మారిలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కోరారు. తరగతిలో ఉత్తమ విద్యార్థి అంటే అందరికి కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకోవడవే కాదనీ, అన్ని కోణాల్లో విశ్లేషించు కునే శక్తిని పెంపొందించుకున్నవారే ఉత్తములని తెలిపారు. లక్ష్యాన్ని నిర్ధారించుకొని దానిని సాధించుకునేందుకు ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. మండల విద్యాధికారి జెమిని కుమారి మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించడం హర్షనీయమని నిర్వహకులను అభినందించారు. కుత్బుల్లాపూర్లో ఉత్తమ ఫలితాలను సాధించి మేడ్చల్ జిల్లాలోనే ఆదర్శవంతంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ మెడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్రెడ్డి, ఉపాధ్యాక్షులు బిర్రు ఆంజనేయులు, శ్రీ ఆధ్య అకాడమీ కరస్పాండెంట్ విశ్వనాథ్ చారి, ట్రపస చైర్మన్ కోల వెంకటేశ్, అధ్యక్షులు వినోద్ జాదవ్, ప్రధానకార్యదర్శి దయాకర్, కోశాధికారి శ్రీశైలం, కార్యనిర్వాహక కార్యదర్శి మధుకుమార్ లతో పాటు కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## డివిజన్ లో వివిధ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాజలక్ష్మి

మల్కాజిగిరి,డిసెంబర్23, (ప్రజా కలం ప్రతినిధి)

వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి సోమవారం డివిజన్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను జిహెచ్ఎంసి అధికారులు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.జే కే కాలనీలో బాక్స్ డ్రైనేజీ పనులను ఏ ఈ సత్యలక్ష్మి,వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ సాగర్ లతో కలిసి పరిశీలించిన సందర్భంలో మాట్లాడుతూ వీలైనంత త్వరలో పనులను పూర్తిచేసి కాలనీవాసులకు సమస్య లేకుండా చూడాలని కొత్త ప్రపోజల్ తీసుకురావాలని తెలిపారు.అలాగే వేస్ట్ దీన్ దయాల్ నగర్ నీటి సప్లై లో జరుగుతున్న అంతరాయం వాల్ రిపేరింగ్ పనులను వాటర్ వర్క్స్ మేనేజర్ కృష్ణ ప్రసాద్ తో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి నాయకులు సాయి సురేష్,శ్రీకాంత్,గోపాల్, జగదీశ్ చారి,శివ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం డివిజన్ పరిధిలోని పవర్ చర్చ్ క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీసస్ క్రీస్తు సందేశం ఇచ్చిన ప్రకారంగా మనమందరం శాంతియుతంగా మంచి జీవితాన్ని గడపాలని పిల్లలను బాగా చదివించి అభివృద్ధి ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నట్లు అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



# విద్యార్థులు కూలీల?



## -రాష్ట్ర గవర్నర్ పర్యటన విద్యార్థులకు భారం

## -చోద్యం చూస్తున్న జిల్లా, రాష్ట్ర అధికారులు

మెదక్ డిసెంబర్ 23, ప్రజా కలం ప్రతినిధి:

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆదివారం కొల్చారం మండల కేంద్రమైన కొల్చారంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు కానుంది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్రస్థాయి గురుకుల విద్యాసంస్థ అధికారులు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలోని విద్యార్థులచే చెట్లకు రంగులు వేయడం,గేట్లకు రంగులు వేయడం అంతేకాకుండా పాఠశాల ఆవరణలో చీపురుతో క్లీన్ చేయడం వంటి పనులను విద్యార్థులతో చేయించారు.గవర్నర్ పర్యటన విద్యార్థులకు భారంగా మారిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం గమనార్హం,గతంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు వెట్టి చాకిరి చేయించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా అధికారులకు, కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన నేటి వరకు చర్యలు తీసుకోకపోవడమే కాక శనివారం విద్యార్థులతో వెట్టి చాకిరి చేయించడం ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com